సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మంగళవారం | 16 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 56
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం బహుళ పక్షం ద్వాదశి రా.12.01, స్వాతి మ.3.11, వర్జ్యం రా.9.22 నుంచి 11.08 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.29 నుంచి 9.13 వరకు తిరిగి రా.10.30 నుంచి 11.22 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

● అమ్మకాల ఒత్తిడితో ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ ● ప్రపంచ మార్కెట్ల బలహీన సంకేతాలతో ఇన్వెస్టర్ల అప్రమత్తత ● ఆటో, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడి.. మీడియా, ఎఫ్‌ఎంసీజీ రంగాలకు లాభాలు ● విదేశీ నిధుల తరలింపు, రూపాయి బలహీనతతో మార్కెట్లపై ప్రభావం



5 లో

## బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

### స్వీకార కార్యక్రమానికి నడ్డా, అమిత్ షా హాజరు

బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం పట్నా నుంచి దిల్లీ చేరుకున్న నితిన్ నబీకి దిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు.



6 లో

## దేవుడికి విశ్రాంతినివ్వండి

● బాంకీ బిహారీజీ మహరాజ్ ఆలయంలో దర్శన సమయాల్లో మార్పు ● దేవుడికి విశ్రాంతి సమయంలో ప్రత్యేక పూజలు ఏమిటని సుప్రీంకోర్టు ఆగ్రహం ● దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయన్న సుప్రీంకోర్టు



6 లో

## అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం

● 6.8 ఎకరాల విస్తీర్ణంలో, 58 అడుగుల విగ్రహం
● తుమ్మలపల్లిలో జరిగిన కార్యక్రమం
● సీఎం చంద్రబాబు ప్రకటన



2 లో

## హిమాలయాల్లో న్యూక్లియర్ డివైజ్ మిస్సింగ్

నెహ్రూ, ఇందిర చేసిన తప్పువల్లే గంగా నదికి తీవ్ర ముప్పు

6 లో

## కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రితో మంత్రి లోకేష్ భేటీ

### విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటుకు విజ్ఞప్తి

కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరితో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్) ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జయంత్ చౌదరిని విజ్ఞప్తి చేశారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వైద్య రంగంలో పీపీపీ మోడల్ విప్లవం

● గతంలో 20 ఏళ్లలో పూర్తయ్యే మెడికల్ కాలేజీల నిర్మాణాలు కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతాయి ● మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయి
● పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు
● యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత, కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది ● జగన్ హయాంలో 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయ్యాయి
● వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్‌సీపీ ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.



2 లో

## బీసీల్లో పెరిగిన చైతన్యం



● 50 శాతం గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లు ● గ్రామ గ్రామానికి విస్తరించిన బీసీ ఉద్యమ ఫలితమే ఈ ఎన్నికల ఫలితాలు ● ఇదే స్ఫూర్తితో మూడవ దశ ఎన్నికల్లో సత్తా చాటాలని బీసీలకు పిలుపునిస్తున్నా ఆర్. కృష్ణయ్య

## అంతా ఇంతే!




సంపద అంటే మన ఒక్కరికే కాదు..., రాష్ట్రం మొత్తానికి !

## గ్రామీణ ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి మౌలిక వసతులు

● పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కూటమి ప్రాధాన్యత
● రావినూతల, చందలూరుల్లో జూనియర్ కళాశాలలు
● సోలార్‌తో తగ్గనున్న విద్యుత్ వినియోగ భారం
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2 లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లోనూ పట్టణాలకు ధీటుగా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో సోమవారం మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## టోకెన్లు లేకున్నా వైకుంఠ దర్శనం

● టీటీడీ ఏర్పాట్లు ● ఎస్పీ, కలెక్టర్ల ప్రత్యేక చర్యలు



2 లో

వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమలలో విశేష ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. డిసెంబరు 30 నుంచి జనవరి 8 వరకు భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షి తమైన దర్శనం అందించే విధంగా తిరుమలలో అన్ని వనరులను సమీకరించగా, ఈ సన్నాహక చర్యల వైపు తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మరియు కలెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్ స్వయంగా వీధులలో తనిఖీ జరిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాతఃస్మరణీయులు

విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన "అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణ దినం" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్



2 లో

## సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం

● సంగీతానికి, పాటకు ఎల్లలు లేవని నిరూపించిన స్వర మాంత్రికుడు ● 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు

భారతీయ సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భారతీయ 14 భాషల్లో... 40వేలకు పైగా పాటలు పాడి, పాటకు ఎల్లలులేవని నిరూపించిన స్వర మాంత్రికుడు అని కొనియాడారు. తరాలు మారినా, ఆయన పాట నిత్యనూతనంగా ప్రతీ తెలుగు హృదయాన్ని తట్టి లేపుతూనే ఉంటుందన్నారు.



2 లో




# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం



● 6.8 ఎకరాల విస్తీర్ణంలో, 58 అడుగుల విగ్రహం ● తుమ్మలపల్లిలో జరిగిన కార్యక్రమం
● సీఎం చంద్రబాబు ప్రకటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి వారి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. 58 రోజుల నిరాహార దీక్ష ద్వారా ప్రజల హక్కుల కోసం పోరాడి, రాష్ట్రాన్ని రగిలించిన ఆయన వ్యక్తిత్వం తెలుగు ప్రజలకు ఎప్పటిలాగే స్ఫూర్తిదాయకం అని అన్నారు. పొట్టి శ్రీరాములకు టీడీపీ గుర్తింపు తెచ్చిందన్నారు. దివంగత ఎన్టీఆర్ 1985లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ఆయన పేరు నామకరణం చేశారని చెప్పారు. 2003లో జన్మించిన నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చడం, చెన్నైలో మరణించిన భవనాన్ని కాపాడి స్మారకంగా మార్చే నిర్ణయం ఈ ఘనతలు ఆయనకు పూర్తి గుర్తింపు ఇచ్చాయని తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేయబోయే స్మృతివనం 6.8 ఎకరాల విస్తీర్ణంలో, 58 అడుగుల విగ్రహంతో, భవిష్యత్తు తరాలకు మహనీయ వ్యక్తిత్వాన్ని గుర్తుంచేలా రూపొందించబడనుందని తెలిపారు. ఈ స్మృతివనం తెలుగు ప్రజల గౌరవం, ఘనతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్రపాలగురు, ప్రధాన మంత్రుల సలహాదారులు, సాంస్కృతిక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, పరిధి మంత్రులు ముఖ్యంగా పాల్గొన్నారు.

జిల్లాలు, మునిసిపల్, గ్రామ స్థాయి ప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, పొట్టి శ్రీరాములు అభిమానులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా హాజరయ్యారు. వేదికపై ఉన్న అధికారులు, ప్రతినిధులు కలిసి వందనాలు అర్పించి, స్మృతివనం నిర్మాణ ప్రణాళికలను పరిశీలించారు. సభలో పాల్గొన్న ప్రతి వ్యక్తి పొట్టి శ్రీరాములకి అర్పించిన ఘన నివాళి, భవిష్యత్తు తరాలకు అందించిన స్ఫూర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వం అని తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగు జాతి సాంస్కృతిక, రాజకీయ మరియు సామాజిక గుర్తింపులో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

# కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రితో మంత్రి లోకేష్ భేటీ

### విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటుకు విజ్ఞప్తి

ఢిల్లీ: కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరితో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్) ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జయంత్ చౌదరిని విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా పెదగంట్యాడలోని 5 ఎకరాల స్థలాన్ని జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ స్థాపన కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా గుర్తించిన విషయాన్ని జయంత్ చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా అధ్యాపక అభివృద్ధి, పరిశ్రమ అనుసంధానిత నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ రూపాంతరం కోసం ప్రాంతీయ కేంద్రంగా సేవలందించడమే కాకుండా జాతీయ నైపుణ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న పరిమితిని మించి అర్హతలను పెద్ద ఎత్తున స్వీకరించేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ మానవేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు. భోగాపురంలో దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారంలి లిరేపు జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ను లాంచ్ చేయనున్న మంత్రి లోకేష దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో అభివృద్ధి చేయనున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్' ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా 200 విమానాశ్రయాల్లో ప్రయాణికుల రాకపోకలు 700 మిలియన్లకు చేరనున్నట్లు అంచనా. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపై 1,700కు చేరనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు పెరగనుంది. లివిమానయాన రంగంలో నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరతలి విమానయాన రంగంలో దేశం గణనీయమైన నైపుణ్య లోటును ఎదుర్కొంటోంది. అర్హత కలిగిన పైలట్లు(12-15), ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, విమాన భద్రతా నిపుణుల కొరత వేధిస్తోంది. ఏరోస్పేస్ డిజైన్, సస్టైనబుల్ ఏవియేషన్, ఏఐ/సైబర్ సెక్యూరిటీ, వ్యవస్థలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్నత కోర్సుల కొరత ఉంది. ఏటా కేవలం సుమారు 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే బయటకు వస్తున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5శాతం మాత్రమే. లిదేశంలోనే తొలి సమగ్ర విద్య, ఆవిష్కరణ కేంద్రంగా ఏఏడీ ఎడ్యుకేషన్ సిటీలి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ప్రతిపాదిత ఏవియేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీ దేశంలోనే ఏఏడీ రంగానికి అంకితమైన ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్ గా నిలవనుంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తరలివస్తాయి. అంతర్జాతీయంగా పేరుగాంచిన యూనివర్సిటీల ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్ లు ఏర్పాటుకానున్నాయి. అడ్వాన్డ్ రీసెర్చ్,



ఇన్నోవేషన్ సెంటర్లు అప్లైడ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తాయి. స్టార్టప్ లు, పరిశ్రమలతో సహకారం కోసం ఇంక్యుబేషన్, ప్రోటోటైపింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. చైతన్యం, స్వయం సమృద్ధి గల ఎకోసిస్టమ్ కోసం నివాస, సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ ఎడ్యుకేషన్ సిటీ నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ ఎన్ఈపీ-2020, మేకిన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఒక జాతీయ సామర్థ్య వేదికగా పనిచేస్తుంది. ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తో పాటు భారతదేశ ఏవియేషన్, ఏరోస్పేస్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ లలో గ్లోబర్ లీడర్ గా ఎదగడమే లక్ష్యం. 160 ఎకరాల్లో ఎడ్యుసిటీ క్యాంపస్ ను నిర్మించనున్నారు.

# సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం

● సంగీతానికి, పాటకు ఎల్లలు లేవని నిరూపించిన స్వర మాంత్రికుడు
● 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భారతీయ 14 భాషల్లో... 40వేలకు పైగా పాటలు పాడి, పాటకు ఎల్లలులేవని నిరూపించిన స్వర మాంత్రికుడు అని కొనియాడారు. తరాలు మారినా, ఆయన పాట నిత్యనూతనంగా ప్రతీ తెలుగు హృదయాన్ని తట్టి లేపుతూనే ఉంటుందన్నారు. రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్‌బాబు, భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంగీత ప్రపంచంలో రారాజుగా... పాటల పల్లకిలో నెలరాజుగా... అమర గాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మనందరి గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. కేవలం గాయకుడిగా మాత్రమే కాదు... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా మనల్ని అలరించారన్నారు. తెరపై కనిపించే నటులే పాడుతున్నారా అని అనిపించేలా పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమయ్యిందన్నారు. ఆయన గొంతులో పలికిన ప్రతి పాటలో ఒక భావం, ఒక జీవం ఉండేదన్నారు. నూతన కళాకారులను ప్రోత్సహించడంలో, కొత్త సంగీత పోకడలను స్వాగతించడంలో ఎప్పుడూ ముందుండేవారన్నారు. ఈ రోజు మనం ప్రారంభించుకున్నది కేవలం విగ్రహం మాత్రమే కాదని, అది సంగీతానికి, నిబద్ధతకు, వినయానికి ప్రతీక అన్నారు. అపారమైన సంగీత సంపదను, ఆయన పాటించిన ఉన్నతమైన విలువలను అది మనకు నిరంతరం గుర్తు చేస్తుందన్నారు. కళలను ప్రోత్సహించేందుకు, కళాకారులను గౌరవించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, బండారు దత్తాత్రేయ, శుభలేఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నాం: వెంకయ్యనాయుడు**

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్నేహశీలి, మృదుస్వభావి అని, ఇవాళ పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించారని చెప్పారు. " తెలుగు పాటకు ఘంటసాల, ఎస్పీ బాలు పట్టం కట్టారు. సినీ చరిత్రలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరు చిరస్థాయిగా ఉంటుంది. ఎస్పీ గళం.. సంగీత దర్శకుడు ఏది కోరుకుంటుందో అది ఇచ్చే అక్షయపాత్ర. గళంలో వైవిధ్యం చూపడం ఎస్పీ బాలు ప్రత్యేకత. ఆయన తెలుగు ఉచ్చారణ వింటుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ఆయన హాస్యం, సమయస్ఫూర్తి అందర్నీ అలరించేది. 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా వందలమంది గాయకులను పరిచయం చేశారు" అని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు.

**ఘంటసాల తర్వాత బాలు: బండారు దత్తాత్రేయ**

"బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటు మన తెలుగు ప్రజలందరికీ గౌరవం అని భావిస్తున్నా. ఎస్పీబీ గాయకుడే కాదు సంగీత దర్శకుడు, నటుడు. పలు భాషల్లో 40 వేలకుపైగా పాటలు పాడారు. ఘంటసాల తర్వాత అంతటి పేరు తెచ్చుకున్నారు. 'శంకరాభరణం'లో ఆయన పాటిన 'శంకరా' పాట నా మనసుకు హత్తుకుంది.



'పుణ్యభూమి నా దేశం' దేశభక్తిని చాటింది. 'అదిగో అల్లదిగో శ్రీహరివాసము' గీతం వింటే సాక్షాత్తూ వేంకటేశ్వరుడిని చూసినట్లే ఉంటుంది. టీవీ కార్యక్రమం 'పాడుతా తీయగా' ద్వారా ఎంతోమంది గాయనీగాయకులను పరిచయం చేశారు" అని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రశంసించారు.

# గ్రామీణ ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి మౌలిక వసతులు



● పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం కూటమి ప్రాధాన్యత ● రావినూతల, చందలూరుల్లో జూనియర్ కళాశాలలు ● సోలార్‌తో తగ్గనున్న విద్యుత్ వినియోగ భారం
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామాల్లోనూ పట్టణాలకు ధీటుగా పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలం, రావినూతల గ్రామంలో సోమవారం మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం రూ.1.30 కోట్లతో నిర్మించిన అంతర్గత రహదారులు, కల్వర్టులు, సైడు కాల్వలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఆ తరువాత రావినూతల గ్రామంలోనే రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా చెప్పారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు 30 హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఒక్కొక్కటీ రూ.36 లక్షలతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్లతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను సంబంధిత తహశీల్దార్లు వెంటనే గుర్తించాలని ఆదేశించారు. ప్రైవేటు దాతలు స్థలాలు ఇవ్వడానికి ముందుకు వస్తే హెల్త్ సెంటర్లకు వారి పేర్లను పెట్టాలని మంత్రి సూచించారు. నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం తన బాధ్యత అన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే రూ.21.50 కోట్లు నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐదు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. సోలార్ వినియోగంతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం గణనీయంగా తగ్గుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రం సోలార్ వినియోగంతో ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. సూర్యఘర్ సోలార్ పథకం ద్వారా ఒక్కో వినియోగదారునికి రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంక్ రుణం ద్వారా ఐదారేళ్లలో తీర్చే వెసులుబాటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోటి సోలార్ కనెక్షన్లను లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో 25 లక్షల కనెక్షన్లను ఆంధ్రప్రదేశ్ కు మంజూరు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గానికి 10 వేల సోలార్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ముందుగా 10, 20 మంది సోలార్ పెట్టుకుని దాని వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తేనే మిగిలిన వారు పెట్టుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో వచ్చే సోలార్ పథకాలను వినియోగించుకుంటే ప్రజలకే లాభమని మంత్రి తెలిపారు. లికష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు....లి విద్యార్థులు కష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. %ూ==% ప్రాజెక్ట్స్, అసిస్ట్ సంస్థ సహకారంతో రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని తెలిపారు. గతంలో ఒక్కో టీచర్ రెండు, మూడు సబ్జెక్ట్ లను బోధించేవారన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఒకేసారి 16,300 ఉపాధ్యాయులను డిఎస్సీ ద్వారా నియమించామని చెప్పారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణతా శాతం మరింత పెరిగే విధంగా బోధన సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సమయానికి యూనిఫార్మ్స్, బుక్స్, బ్యాగులను కూడా అందించామని మంత్రి గుర్తు చేశారు. అదే విధంగా రావినూతల, చందలూరు ప్రాంతాల్లో వచ్చే ఏడాదికి జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# టోకెన్లు లేకున్నా వైకుంఠ దర్శనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుమలలో విశేష ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. డిసెంబరు 30 నుంచి జనవరి 8 వరకు భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శనం అందించే విధంగా తిరుమలలో అన్ని వనరులను సమీకరించగా, ఈ సన్నాహక చర్యల వైపు తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మరియు కలెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్ స్వయంగా వీధులలో తనిఖీ జరిపారు. వీరు బుల్లెట్ మోటార్ సైకిల్‌పై తిరుమల వీధులలో తిరిగి ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సుమారు 700 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, స్థానిక అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది భక్తుల కోసం ఏర్పాట్లలో పాల్గొన్నారు. ప్రధానంగా, భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు దర్శన ప్రక్రియ సజావుగా కొనసాగించడం ప్రధాన లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలోని రోడ్డు ప్రమాదాల గణాంకాలు పరిశీలించిన ఈ సర్వేలో, 2025 జనవరి%–%అక్టోబర్ వరకు తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లో 400 మంది మరణించగా, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో సగటున 600 పైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 2012 నుంచి నవంబర్ 2025 వరకు సుమారు 19,000 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని, వీటిలో 8,000 మంది మరణించి, 20,000 పైగా క్షతగాత్రులు అయ్యారని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య అత్యధిక ప్రమాదాలు జరిగాయని గుర్తించారు. టోకెన్ల వ్యవస్థకు సంబంధించి, ఈసారి ఈ-డిప్ ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా ముందస్తుగా టోకెన్లు పొందిన భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు ఉన్నాయి. మొదటి మూడు రోజులు (డిసెంబరు 30, 31 మరియు జనవరి 1) ఈ విధంగా నిర్వహించబడతాయి. తరువాతి రోజులలో, జనవరి 2-8 మధ్య, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 2 ద్వారా భక్తులు టోకెన్లు లేకపోయినా సర్వదర్శన్ అనుభవించగలరు. స్థానిక భక్తులకు ప్రత్యేకంగా ప్రతిరోజు 5,000 టోకెన్ల కోటా మంజూరు చేయబడింది. అందులో, భక్తుల భద్రత, సౌకర్యం మరియు సమర్థవంతమైన కోసం, తిరుపతి- కలెక్టర్ మరియు టీటీడీ అధికారులు గట్టి ఏర్పాట్లు చేశారు. రోడ్డు ట్రాఫిక్, పోలీస్ పర్యవేక్షణ, భక్తుల ప్రవేశ, బయటకు వెళ్తున్న రవాణా, అత్యవసర వైద్య సేవలు వంటి అన్ని అంశాలను పూర్వనిర్దేశిత ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్నారు. టీటీడీ ఈ సందర్భంగా భక్తులను ఆహ్వానిస్తూ, భక్తి, భద్రత, సౌకర్యాల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొంది.

## పరికరాలపై అవగాహన పెంపొందించుకోవాలి




తిరుమల మేజర్ న్యూస్ డిసెంబర్ 15 : ప్రతిష్టాత్మక పరిశోధనలకు కేంద్రమైన ప్రయోగశాలల్లో పరికరాల నిర్వహణపై పరిశోధకులు తగిన అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కర్ రావు కోరారు. ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ల్యాబ్ మెటీరియల్ పై జరిగే స్కిలెవలప్మెంట్ ప్రోగ్రాంను సోమవారం వర్సిటీలోని సెనెట్ హాల్ లో ప్రారంభించారు. ఈ కార్యాక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ గొప్ప పరిశోధనా కేంద్రాలు, యూనివర్సిటీల్లో ఎంతో విలువైన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రయోగశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడం ద్వారా మంచి పరిశోధనా ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ప్రయోగశాలల్లోని పరికరాలను వాటి పనితీరును నిత్యం పరిశీలించుకోవాలని విలువైన పరికరాలు పనికి రాకుండా పోతే వాటిని మరమ్మత్తుకు ఇస్తే సకాలంలో తిరిగి ఇవ్వక పరిశోధనలు కుంటు పడే అవకాశం ఉంటుందన్నారు. తమకు తాము పరికరాలను మరమ్మత్తు చేసుకోవడం గురించి పరిశోధకులకు అవగాహన అవసరం అన్నారు. ముంబై వెస్ట్రన్ రీజినల్ ఇన్ స్ట్రుమెంటేషన్ సెంటర్ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పరికరంపై అవగాహన ఉన్నప్పుడే పరిశోధకులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎస్వీయూ రెక్టార్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు మాట్లాడుతూ.. ఫిజిక్స్ విభాగం బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో అద్వితీయమైన ప్రగతిని సాధిస్తుందని చెప్పారు. ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దేవప్రసాదరాజు నేతృత్వంలో నిత్యం వర్క్ షాపులు, సదస్సులు వంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు, కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు, ప్రొఫెసర్ హేమ, ప్రిన్సిపల్ పద్మావతి, అధ్యాపకులు, పరిశోదకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాతఃస్మరణీయులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విజయవాడ: దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరా ములు నాంది పలికారని, ఆయన త్యాగనిరతి వల్లే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన "అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణ దినం - భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావం " కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనగా ఆ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ సహచర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రాలు ప్రెసిడెన్సీలుగా ఉన్న సమయంలో, భాషకు సంబంధం లేకుండా తెలుగువారు రెండవ పౌరులుగా పరిగణించబడిన నేపథ్యంలో 58 రోజులపాటు నిరవధిక నిరాహార దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్నారని అన్నారు. అనంతరం ప్రత్యేక భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు ద్వారా దేశంలో వినూత్న మార్పుకు ఆయన మరణం నాంది పలికిందన్నారు. కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటులోనే కాదు, మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు భారత స్వాతంత్ర సమరంలో పాల్గొనడం జరిగిందని, ఊరు వాడ తిరిగి దళిత జనోద్ధరణకు కృషి చేశారని వివరించారు. ఈ క్రమంలో అనేక పర్యాయాలు నిరవధిక నిరాహార దీక్షలు చేయడంతో పాటు పలుమార్లు జైలుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని గుర్తించి, ఆయన స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు అమరావతిలో 58 అడుగుల అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. అంతే కాదు పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్న డిసెంబర్ 15 ను ఆత్మార్పణ దినంగా నిర్వహించాలని, తద్వారా దేశం, జాతి, రాష్ట్రం కోసం ఆయన కష్టపడిన తత్వాన్ని భావితరాలకు అందించాలని క్యాబినెట్లో నిర్ణయించారని తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాతః స్మరణీయులు అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని, జాతి పునర్నిర్మాణం కోసం పునరంకితం అవుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సమాజానికి పిలుపునిచ్చారు.

# మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్

### ఉప్పాడ మత్స్యకారుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న డిప్యూటీ సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఉప్పాడ మత్స్యకారులకు ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చేలా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాత్మక అడుగులు వేస్తున్నారు. తీర ప్రాంతంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్న మాటను నిలబెట్టుకుంటూ ఉప్పాడ%-%కొండపాక మధ్య సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభింపజేశారు. తీరక్షయం వల్ల ఏళ్లుగా భయాందోళనల్లో జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ఈ చర్య భరోసానిస్తోంది. చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న 7,193 మంది మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా మత్స్యకారుల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి వంద రోజుల యాక్షన్ ప్లాన్ను అమలు చేస్తున్నారు. ఈ ప్రణాళిక ద్వారా కేవలం తక్షణ సమస్యల పరిష్కారమే కాకుండా, భవిష్యత్తులో స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారు. మత్స్య సంపద అభివృద్ధికి ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో ఉప్పాడకు చెందిన 60 మంది మత్స్యకారులను రెండు బృందాలుగా తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు శిక్షణ కోసం పంపించారు. మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో కేజ్ కల్చర్, రీఫ్ కల్చర్, ఆధునిక మత్స్య సాగు పద్ధతులు, మార్కెటింగ్ వ్యవస్థలు, సప్లై చైన్ నిర్వహణ వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. తమిళనాడులో చెన్నై సమీపంలోని మండపం వద్ద సీఎస్ఎంసీఆర్ఐలో కృత్రిమ రీఫ్లు, కేజ్ కల్చర్పై శిక్షణ ఇచ్చారు. సముద్ర వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అవసరమైన శాస్త్రీయ విధానాలు, కోల్డ్ స్టోరేజ్, చేపల గ్రేడింగ్, వేలం విధానాలు, వ్యర్థాల నిర్వహణ వంటి ఆధునిక సదుపాయాలపై మత్స్యకారులకు స్పష్టత కలిగించారు. మరోవైపు కేరళలో చేపల వేటలో సాంకేతికత వినియోగం, లాభదాయక మోడళ్లపై శిక్షణ అందించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మత్స్యకారుల తలరాత మార్చాలనే సంకల్పంతో పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో నిజమైన మార్పుకు ఈ చర్యలు ఆరంభంగా నిలుస్తున్నాయని, ప్రభుత్వం వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తోంది.

# భోగాపురంలో దేశంలోనే మొదటి ఏవియేషన్

● ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం

● రేపు జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ను లాంచ్ చేయనున్న మంత్రి లోకేష్



(సూర్య స్టేట్ బ్యూరో కరెస్పాండెంట్) :దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ఎ డ్యుకేషన్ సిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో అభివృద్ధి చేయనున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్' ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా 200 విమానాశ్రయాల్లో ప్రయాణికుల రాకపోకలు 700 మిలియన్లకు చేరనున్నట్లు అంచనా. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపై 1,700కు చేరనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు పెరగనుంది. విమానయాన రంగంలో నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరతవిమానయాన రంగంలో దేశం గణనీయమైన నైపుణ్య లోటును ఎదుర్కొంటోంది. అర్హత కలిగిన పైలట్లు(12-15%), ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, విమాన భద్రతా నిపుణుల కొరత వేధిస్తోంది. ఏరోస్పేస్ డిజైన్, సస్టైనబుల్ ఏవియేషన్, ఏఐ/సైబర్ సెక్యూరిటీ, వ్యవస్థలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్నత కోర్సుల కొరత ఉంది. ఏటా కేవలం సుమారు 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే బయటకు వస్తున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5శాతం మాత్రమే.దేశంలోనే తొలి సమగ్ర విద్య, ఆవిష్కరణ కేంద్రంగా ఏఏడీ ఎడ్యుకేషన్ సిటీభోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ప్రతిపాదిత ఏవియేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎడ్యుకేషన్ సిటీ దేశంలోనే ఏఏడీ రంగానికి అంకితమైన ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్ గా నిలవనుంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తరలివస్తాయి. అంతర్జాతీయంగా పేరుగాంచిన యూనివర్సిటీల ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్ లు ఏర్పాటుకానున్నాయి. అడ్వాన్స్ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్లు అప్లైడ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తాయి. స్టార్టప్ లు, పరిశ్రమలతో సహకారం కోసం ఇంక్యుబేషన్, ప్రోటోటైపింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. చైతన్యం, స్వయం సమృద్ధి గల ఎకోసిస్టమ్ కోసం నివాస, సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ ఎడ్యుకేషన్ సిటీ నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ, ఎన్ఈపీ-2020, మేకిన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఒక జాతీయ సామర్థ్య వేదికగా పనిచేస్తుంది. ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తో పాటు భారతదేశ ఏవియేషన్, ఏరోస్పేస్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ లలో గ్లోబర్ లీడర్ గా ఎదగడమే లక్ష్యం. 160 క్యాంపస్ ను నిర్మించనున్నారు.

# రియల్ ఎస్టేట్ మందగమనం

● రూ. 10,169 కోట్ల ఆదాయానికి ఇప్పటికి రూ.7170 కోట్లు

● వేచి చూసే ధోరణిలో కొనుగోలుదారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయ వనరుల్లో రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ. 10,169 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్ణయించింది. రాజధాని పనులు వేగంగా జరుగుతన్న నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటుందన్న అంచనాలతో ప్రభుత్వం ఆధాయం అధికంగా వస్తుందని అంచనా వేసింది. ఈ మేరకు టార్గెట్ కూడా అధికంగానే నిర్ణయించింది. అయితే ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం చేరుకునే అవకాశాలు పెద్దగా కనపడటం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి వరకు, అంటే పది నెలల్లో రిజిస్ట్రేషన్ శాఖకు రు. రూ. 7,170 కోట్ల వరకు ఆదాయం లభించనట్టు తెలుస్తుంది. నెలకు సగటున దాదాపు రూ.717 కోట్లు మాత్రమే వసూలవుతున్నాయి. ఇదే గనుక కొనసాగితే ఏడాది చివరికి మొత్తం ఆదాయం సుమారు రూ. 8,600 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అంటే ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్తో పోలిస్తే దాదాపు రూ. 1,500 కోట్లకు పైగా లోటు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వసూళ్లు మరింత నిరాశ కలిగిస్తున్నాయి. 2023%-%24లో రిజిస్ట్రేషన్ శాఖ మొత్తం ఆదాయం సుమారు రూ. 9,547 కోట్లకు చేరింది. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు వచ్చిన వసూళ్లు ఆ స్థాయికి కూడా చేరడం లేదు. దీనిని పరిగణనలోకి తీసుకుంటే గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణం రియల్ ఎస్టేట్ మందగమనమే. భూములు కొనేవాళ్లు తగ్గారు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఊపందుకోలేదు. దీంతో స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే డబ్బు తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరుగుతాయో తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొన్నది. దీనితో పెట్టుబడిదారులు వేచిచూడే ధోరణిలో ఉండటం కూడా లావాదేవీలపై ప్రభావం చూపుతోంది. ఇదే సమయంలో ప్రభుత్వ నిర్ణయాలు కూడా వసూళ్లపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని వర్గాలకు, కొన్ని లావాదేవీలకు స్టాంప్ డ్యూటీలో రాయితీలు ఇవ్వడం వల్ల ఆదాయం తాత్కాలికంగా తగ్గుతోంది. ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలే అయినా, రిజిస్ట్రేషన్ శాఖకు వచ్చే డబ్బు మాత్రం ఆశించినంత రావడం లేదు.మరో వైపు టెక్నికల్ సమస్యలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి. ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్, వెబ్ల్యాండ్ వంటి సిస్టమ్లు అన్ని చోట్ల సాఫీగా పనిచేయడం లేదు. దీనికితోడు భూ వివాదాలు, రీసర్వే సమస్యల వల్ల చాలా లావాదేవీలు మధ్యలోనే ఆగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదాయం పెంచేందుకు కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టింది. నిలిచిపోయిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తయ్యేలా చూడటం, పెద్ద విలువైన డీల్స్ను ప్రోత్సహించడం, డిజిటల్ సిస్టమ్లను వేగవంతం చేయడం వంటి చర్యలపై ఆలోచన జరుగుతోంది. చివరి మూడు నెలల్లో భారీ రిజిస్ట్రేషన్లు జరిగితే కొంతవరకు లోటు తగ్గుతుందని అధికారులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉండగా భూముల విలువలు పెంచే ఆలోచన కూడా తెరపైకి వచ్చింది. రిజిస్ట్రేషన్ ఆదాయం ఆశించినంత రావడం లేదని, అందుకే భూముల విలువలు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పట్టణాలు, హైవేలకు దగ్గర ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న లేఅవుట్లలో ఈ పెంపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భూముల విలువలను 5 నుంచి 20 శాతం వరకు పెంచితే ప్రభుత్వానికి భారీగా అదనపు ఆదాయం వస్తుందన్నది అధికారుల లెక్క. ఉదాహరణకు ఇప్పుడొక కోటి రూపాయల విలువైన ఆస్తిపై సుమారు ఏడున్నర లక్షల వరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తున్నారు. అదే విలువను పెంచితే అదనంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఇది వందల కోట్ల ఆదాయంగా మారుతుందని అంచనా. కానీ ఈ నిర్ణయంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం కూడా ఉంది. ఇప్పటికే భూముల ధరలు పెరిగిపోయాయని, ఇప్పుడు ప్రభుత్వ విలువలు పెంచితే రిజిస్ట్రేషన్ ఖర్చు మరింత పెరుగుతుందని మధ్యతరగతి, సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న రైతులు కూడా భూములు అమ్ముకునేటప్పుడు ఎక్కువ పన్ను పడుతుందన్న భయం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి చూస్తే రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల విలువల పెంపు దిశగా అడుగులు వేస్తున్నా, ప్రజల అసంతృప్తిని ఎలా ఎదుర్కొంటుందన్నదే ఇప్పుడు కీలకంగా మారింది.

# వైద్య రంగంలో పీపీపీ మోడల్

● గతంలో 20 ఏళ్లలో పూర్తయ్యే మెడికల్ కాలేజీల నిర్మాణాలు కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతాయి ● మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700-2000కి పెరుగుతాయి ● పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయింపు ● యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత, కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది ● జగన్ హయాంలో 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయ్యాయి ● వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్) మోడల్ ద్వారా వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ విధానం పేద ప్రజలకు, మధ్యతరగతి విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా రూపుదిద్దబడిందని ఆయన అన్నారు. వైఎస్సార్సీపీ ధర్నా పేరుతో మాయాజాలం చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ పార్టీ గత ఐదు ఏళ్లలో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనుకకి తానీడిచి, ప్రజలను నిర్లక్ష్యానికి వదిలేసిందని, కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, అసెంబ్లీకి రాకుండా చరిత్రలో నిలిచిపోతున్నారని, ఇలాంటి పార్టీకి ప్రజా ఉద్యమాలు చేసే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పీపీపీ మోడల్ ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం కేవలం 2 సంవత్సరాల్లో పూర్తవుతుందని, గతంలో అదే పనికి 20 ఏళ్లు పడుతుందని వివరించారు. పీపీపీ విధానం ద్వారా మొత్తం మెడికల్ సీట్లు 500 నుంచి 1700%-%2000కి పెరుగుతాయని, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం 850 సీట్లు కేటాయింపుగా ఉంటాయని చెప్పారు. అదనంగా 220 సీట్లు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు పెరుగుతాయని, పీపీపీ ఆసుపత్రుల్లో అంతర్జాతీయ స్థాయి వసతులు, హై-క్వాలిటీ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**వైఎస్సార్సీపీ పాలనలో వైఫల్యాలు** :గత ఐదేళ్లలో వైఎస్సార్సీపీ పాలనలో మెడికల్ రంగంలో చేసిన విఫలతలను కూడా మంత్రి అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఈ సమయంలో ఖర్చు చేసిన రూ. 1550 కోట్లు కేవలం కేంద్ర నిధులే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, 18 శాతమే కాలేజీలు నిర్మాణంలో పూర్తయిందని తెలిపారు. జగన్ ప్రారంభించిన ఐదు కాలేజీలను నేషనల్ కౌన్సిల్ పాఠశాల స్థాయిలో నిర్మాణం అని గుర్తించి సీట్లు తగ్గించిందని, కోవిడ్ సమయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్రంలో లేరని, పేదవారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు కూడా పొందలేకపోయారని, ప్రజలకు కఠిన పరిస్థితులు ఎదురయ్యాయన్నారు. ప్రజలకు భవిష్యత్ లాభాలు మహిళలు, పిల్లలు, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, కూటమి ప్రభుత్వం పీపీపీ మోడల్ ద్వారా 2 సంవత్సరాల్లో మెడికల్ కాలేజీలు పూర్తిచేయగలుగుతుందని, మొత్తం సీట్లు 1700%-%2000కి పెరుగుతాయని, పేదవారికి ప్రత్యేకంగా 850 సీట్లు కేటాయించబడుతాయని, ఆసుపత్రుల్లో 1500 బెడ్స్ వరకు విస్తరణ జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీపీ చేసే 'నాటకాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. పీపీపీ మోడల్ ద్వారా పేదలకు, మధ్యతరగతికి, ప్రజలకు అందుబాటులో ఉన్న వనరులను తెలియజేయాలని కోరారు.

కోటి సంతకాల సేకరణ ఓ మాయాజాలం వైఎస్సార్సీపీ "కోటి సంతకాల సేకరణ" పేరుతో ప్రజలను మాయాజాలంలో మోసాదుతున్న విధానాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. ఇలాంటి నాటకాలు పేద, మధ్యతరగతి ప్రజలను వంచించడమే కాక, వారి కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు తిప్పే ప్రయత్నం మాత్రమే అని మంత్రి అన్నారు. కేవలం సంతకాల సేకరణతోనే గందరగోళం సృష్టించడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ మాయాజాలం, ప్రజల కోసం నేరుగా ఉపయోగపడని వ్యర్థ ప్రయత్నమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం నిజమైన పనితో, ప్రజల శ్రేయస్సుకు.

## విజ్ఞాన్ రీసెర్చ్ బోర్డుకి దక్కిన గౌరవం

●విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఎన్ ఆర్ బీ డీఆర్ డీవో పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరు ● ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక పరిశోధనలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గుంటూరు సమీపంలోని వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఢిల్లీలోని నావల్ రీసెర్చ్ బోర్డ్ (ఎన్ఆర్బీ) డీఆర్డీవో నుంచి ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్ట్ మంజూరైనట్లు యూనివర్సిటీ వైస్ చాన్సర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సర్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజినీరింగ్ పరిధిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పీ. అశోక్ కుమార్, విజ్ఞాన్స్ వర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండెపు సుబ్బయ్య, అలాగే భువనేశ్వర్లోని సీఎస్ఐఆర్ - ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీకి చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ హైడ్రో అండ్ ఎలక్ట్రోమెటలర్జీ విభాగాధిపతి, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కాలి సంజయ్లకు సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ మంజూరైనట్లు వెల్లడించారు. "పైలెట్ స్కేల్ టెస్టింగ్ ఆఫ్ ప్రాసెస్ ఫ్లో షీట్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎన్హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ ఫ్రమ్ సీ వాటర్ బిట్టెర్న్స్" అనే అంశంపై నిర్వహించనున్న ఈ పరిశోధనకు రూ. 74.35 లక్షల విలువైన గ్రాంట్ను మూడు సంవత్సరాల కాలానికి ఎన్ఆర్బీ%-%డీఆర్డీవో మంజూరు చేసిందని తెలిపారు. ఈ పరిశోధన ద్వారా సముద్ర జలాల్లో మిగిలే బిట్టెర్న్స్ నుంచి అధిక స్వచ్ఛత గల ఎన్హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ తయారీకి వినూత్నమైన సాంకేతిక విధానాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాలు రక్షణ రంగం, నావల్ అప్లికేషన్లు, మెటలర్జీ, ఎనర్జీ స్టోరేజ్, అధునాతన పదార్థాల తయారీ వంటి కీలక రంగాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని తెలిపారు.

## అన్నదాతల విశ్వాసంతో అగ్రస్థానంలో నోవా గ్రూప్స్

● రైతు ప్రయోజనాలే లక్ష్యంగా ఉత్పత్తుల ఆవిష్కరణ

● అన్నదాతలకు వెన్నుదన్నుగా నోవా గ్రూప్స్ ● రైతుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక ఉత్పత్తులు ● నోవా ధ్రువ, డిఫెండర్ ప్రోడక్ట్ల ఆవిష్కరణ

●ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏలూరి




చీరాలః అన్నదాతల విశ్వాసమే పెట్టుబడిగా, రైతన్నల ఆశలు ఆకాంక్షల , అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులతో ఉత్పత్తులను అందిస్తూ నోవా గ్రూప్స్ వ్యవసాయ రంగంలో అగ్రభాగాన నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చీరాలలో నోవా అగ్రి గ్రూప్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ వేడుకకు ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నోవా అగ్రి గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న నోవా గ్రూప్స్ సేవలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. గత 15 సంవత్సరాలుగా నోవా గ్రూప్స్ నిరంతరం రైతుల అవసరాలకు అనుగుణంగా మారుతున్న సాంకేతిక పద్ధతులతో ఉత్పత్తులను రూపొందిస్తూ రైతన్నలకు అండగా నిలుస్తూ అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. కోట్లాదిమంది రైతుల అభిమానాన్ని సొంతం చేసుకుని నోవా నిరంతరం అన్నదాతల పక్షాన నిలుస్తుందన్నారు.రైతు నిలబడితేనే దేశం మనుగడం, ప్రజలకు కడుపునిండా రెండు పూటలా తిండి, అధిక వ్యవస్థ బలోపేతం, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తుల కంపెనీలు ప్రగతి దిశగా అడుగులు వేస్తాయన్నారు. కంపెనీలు తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆర్థిక బలోపేతం కోసం రైతులకు నష్టం చేకూర్చే ఉత్పత్తులను రూపొందించకుండా రైతులకు మేలు జరిగే ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు అర్జించేలా అన్నదాతకు చేయూతనివ్వాలన్నారు. రైతులు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తేనే వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ... నోవా గ్రూప్స్ ఆధ్వర్యంలో రైతు ప్రయోజనాల లక్ష్యంగా రూపొందించిన నోవా ధృవ మరియు డిఫెండర్ అనే నూతన ఉత్పత్తులను ఘనంగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ అవసరాలకు తగ్గట్టుగా పరిశోధనాత్మకంగా రూపొందించిన ఈ ఉత్పత్తులు రైతులకు మరింత లాభదాయకంగా మారతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని, వారి పంట దిగుబడులు పెరిగేలా నూతన సాంకేతికతతో ఉత్పత్తులను రూపొందించడం నోవా గ్రూప్స్ ప్రత్యేకత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమమే లక్ష్యంగా నోవా గ్రూప్స్ మరిన్ని వినూత్న ఉత్పత్తులను అందించాలన్నారు. ప్రధానంగా నోవా ధృవ, డిఫెండర్ ప్రోడక్ట్ లు మొక్కజొన్న పంటకు రక్షణ కవచంలా నిలుస్తుందని పేర్కొన్నారు.రైతులు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తేనే వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు అర్జించేలా అన్నదాతకు చేయూతనివ్వాలన్నారు. నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ... మొక్కజొన్నలో చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులు సాధించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నోవా గ్రూప్స్ ప్రతినిధులు, వ్యవసాయ నిపుణులు, డీలర్లు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నైపుణ్య గణనకి సహకారం అందించండి

● కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్తో మంత్రి నారా లోకేష్

● వివిధ ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి



ఢిల్లీ: కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రం లో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీ తో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వివరించారు. మంగళగిరి లో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కున్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చాం అని వివరించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణన కు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో ఫ్రేమ్వర్క్ కింద యానిమేషన్, కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించండి. ఇండియా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు.

## గంగానమ్మ జాతరలో హోం మంత్రి అనిత



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న పడమరవీధి గంగానమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర కమిటీ చైర్మన్ చోడే బాలసుబ్రహ్మణ్యం, చోడే వెంకటరత్నం ఆలయ మర్యాదలతో హోం మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. జాతరలో భాగంగా మేడలపై కొలువుదీరిన శ్రీ గంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబులను దర్శించుకొని సారెను సమర్పించారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్తో కలిసి అమ్మవారికి చీరను కానుకగా సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ నెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, పూజారి నిరంజన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు మద్దతివ్వండి

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు మంత్రి లోకేష్ వినతి



ఢిల్లీ: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన పఠన, గణన నైపుణ్యాలు సాధించేందుకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్ రెస్పాన్స్ సిస్టమ్ ను ప్రవేశపెట్టాం. చిన్న వయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేసేందుకు రాజ్యాంగ దినోత్సవం నాడు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో విద్యార్థుల మాక్ అసెంబ్లీ నిర్వహించాం. బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చాం. దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలు స్వయంగా నిర్వహించే సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను కడపలో ప్రారంభించామని మంత్రి వివరించారు. విద్యా ప్రమాణాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. లిరాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపునకు మద్దతుగా నిలవండిలి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాల మంజూరుతో పాటు, రాష్ట్రానికి ఇటీవల కాలంలో కేంద్రం కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాలఏర్పాటు, కార్యాచరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపాలి. పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాతిపదికన రాష్ట్రంలో 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గుంటూరు జిల్లా చినకాకానిలో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్ ను ప్రారంభించాలని కేంద్ర ధర్మేంద్ర ప్రధాన్ ను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబర్ 15 :-రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్గా కల్యాణం శివ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళగిరిలోని ప్రైమ్ హిల్క్రెస్ట్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ ఎండీ రవిప్రకాష్ సారథ్యంలో పలు నిర్మాణ పనులు విజయవంతంగా చేపట్టామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.509 కోట్ల వ్యయంతో అనేక పోలీస్ భవనాలను నిర్మించినట్లు తెలిపారు. అదేవిధంగా రూ.412 కోట్లతో గ్రేహౌండ్స్కు సంబంధించిన నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.

సూర్య
మంగళవారం16 డిసెంబర్ 2025

## మరలా ధ్వజమెత్తిన 'జెన్-జెడ్'

బల్గేరియాలో ఇటీవల జరిగిన యువజన నేతృత్వంలోని నిరసనలు ఆ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. 'జెన్-జెడ్' అని పిలువబడే నేటి యువతరం అవినీతి, అధిక పన్నులు, మరియు ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున వీధుల్లోకి రావడంతో, ప్రధానమంత్రి రోసెన్ ఝెల్యాజ్కోవ్ నేతృత్వంలోని ప్రభుత్వం రాజీనామా చేయక తప్పలేదు. 2026 బడ్జెట్ ప్రతిపాదనపై అసంతృప్తితో నవంబర్ 2025లో మొదలైన ఈ నిరసనలు, కొద్ది రోజుల్లోనే అవినీతి వ్యతిరేకంగా, రాజకీయ విలువల పరిరక్షణ కోసం ఆగ్రహంగా మారాయి. రాజధాని సోఫియా తో పాటు అనేక నగరాల్లో వేలాది మంది యువకులు ప్రదర్శనల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 11, 2025 న ప్రభుత్వం రాజీనామా చేయడం, యూరప్లో జెన్-జెడ్ నిరసనల కారణంగా పడిపోయిన తొలి ప్రభుత్వంగా బల్గేరియా నిలిచింది. ఈ సంఘటన, వ్యవస్థీకృత అవినీతిపై, అస్తవ్యస్తమైన ఆర్థిక విధానాలపై యువతలో ఉన్న అసంతృప్తిని స్పష్టంగా తెలియజేసింది.అవినీతి వ్యతిరేక ఉద్యమాలు ఆసియా దేశాల్లో నేపాల్, బంగ్లాదేశ్లలో కూడా చారిత్రక పరిణామాలకు దారితీశాయి. నేపాల్లో 2025 సెప్టెంబర్లో భారీ స్థాయిలో నిరసనలు చెలరేగాయి. ఇది మొదట సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం విధించిన నిషేధానికి వ్యతిరేకంగా ప్రారంభమై, కొద్దికాలంలోనే రాజకీయ అవినీతి, అసమానతలకు వ్యతిరేకంగా 'జెన్-జెడ్' నేతృత్వంలోని ఉద్యమంగా మారింది. వేలాది మంది యువకులు, విద్యార్థులు రాజధాని కాఠ్మండులో పాటుదేశవ్యాప్తంగా ప్రదర్శనలు చేశారు. ఈ నిరసనల్లో పోలీసుల కాల్పుల కారణంగా దాదాపు 70మందికిపైగా మరణించారు, వేలాది మంది గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనల అనంతరం నాటి ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి ప్రభుత్వం రాజీనామా చేయక తప్పలేదు.బంగ్లా దేశ్లో 2024 జూలైలో జరిగిన తిరుగుబాటును ప్రపంచంలోనే మొట్టమొదటి విజయవంతమైన 'జెన్-జెడ్ విప్లవం'గా పేర్కొంటారు. ఇది మొదట్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా సంస్కరణ కోసం విద్యార్థులు ప్రారంభించిన శాంతియుత ఉద్యమంగా మొదలైంది. అయితే, ప్రభుత్వం నిరసనకారులపై విపరీతమైన అణచివేత చర్యలు చేపట్టడం, ముఖ్యంగా జూలైలో జరిగిన సామూహికహత్యల తర్వాత, ఈఉద్యమం పూర్తిస్థాయి ప్రజా తిరుగుబాటుగా మారింది. చివరికి ఆగస్టు 5, 2024న సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లవలసి వచ్చింది. ఈ ఉద్యమం కారణంగా, దేశంలోమధ్యంతర ప్రభుత్వం ఏర్పాటైంది. అవినీతి, అణచివేత రాజకీయాలపై విసిగిపోయిన యువత, సామాజిక మాధ్యమాల ద్వారా సంఘటితమై వ్యవస్థను సమూలంగా మార్చవచ్చని బంగ్లాదేశ్ నిరూపించింది. భారతదేశం ఒక పటిష్టమైన ప్రజాస్వామ్య దేశం కాబట్టి, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతంలో 'జెన్-జెడ్' యువతరం తమ సమస్యలపై బలమైన నిరసనలు చేపట్టేనా, అది వ్యవస్థ కూల్చే స్థాయి చేరలేదు. 2025 సెప్టెంబర్లో లడఖ్కు రాష్ట్ర హోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసనలు చెలరేగాయి. యువతరం స్థానిక సమస్యలపై తమహక్కులను, డిమాండ్లను శాంతియుతంగా వినిపించడానికి ప్రయత్నించింది. భారతదేశంలోని ప్రజాస్వామ్యవ్యవస్థలో, ఇటువంటి డిమాండ్లు చర్చలు, చట్టపరమైన ప్రక్రియల ద్వారా పరిష్కరించబడతాయి. అందువల్ల, ఇక్కడ ఆందోళనలు తీవ్రంగా ఉన్నప్పటికీ, బల్గేరియా లేదా బంగ్లాదేశ్ వంటి దేశాలలో జరిగినట్లుగా ప్రభుత్వం పడిపోయే పరిస్థితి తలెత్తలేదు, ఇది దేశంలోని పటిష్టమైన రాజ్యాంగ వ్యవస్థను సూచిస్తుంది.యువతరం స్థానిక అధికార భవనాలను, రాజకీయ పార్టీ కార్యాలయాల లక్ష్యంగా చేసుకొని ఆందోళన చేసింది. ఈ నిరసనల్లో నలుగురు నిరసనకారులు మరణించారు. ఉద్యోగాలు లేమి, ప్రజాస్వామ్య హక్కులు లేకపోవడంపై స్థానిక యువతలో పేరుకుపోయిన అసంతృప్తి ఈ నిరసనలకు ప్రధాన కారణంగా నిలిచింది. లడఖ్లో జరిగిన ఈ సంఘటన, ఆసియా అంతటా యువత తమ రాజకీయ హక్కుల కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం పోరాడుతున్న తీరును ప్రతిబింబిస్తుంది.ఈ నాలుగు దేశాల్లోని యువజన ఉద్యమాలు భౌగోళికంగా వేరైనప్పటికీ, వాటి అంతర్లీన కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. సాంకేతికతతో పెరిగిన నేటి యువతరం, అవినీతి, నిరుద్యోగం, పెరుగుతున్న జీవన వ్యయాలు, సాంప్రదాయ రాజకీయ నాయకులపై నమ్మకం లేకపోవడం వంటి సమస్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. తమ నిరసనలను సంఘటితం చేయడానికి, ప్రపంచానికి తెలియజేయడానికి వారు సామాజిక మాధ్యమాలను శక్తివంతమైన సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. తమపరిణామాలపై దృష్టి సారిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఈ 'జెన్-జెడ్' నేతృత్వంలోని ఉద్యమాలు కేవలం ప్రభుత్వాలను పడగొట్టడం లేదా చట్టాలను మార్చడం వరకే పరిమితం కాలేదు. అవి రాజకీయ, సాంస్కృతిక రంగాలలో లోతైన మార్పులకు నాందిపలికాయి. ఈ యువతరం యొక్క ముఖ్య లక్షణం ఏమిటంటే, వారు తమ నిరసనలను సాంప్రదాయ రాజకీయ పార్టీల ద్వారా కాకుండా, స్వతంత్రంగా, సామాజిక మాధ్యమాల ద్వారా నియంత్రించడం. 'ఫేస్బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇన్స్టాగ్రామ్, టిక్టాక్ వంటి వేదికలను ఉపయోగించి, వారు తక్కువ సమయంలో భారీ సంఖ్యలో ప్రజలను సమీకరించగలుగుతున్నారు. ఉదాహరణకు, బంగ్లాదేశ్లో కోటా సంస్కరణ ఉద్యమం యొక్క విజయానికి, యువత 'ఎక్స్' వేదిక ద్వారా తప్పుడు సమాచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడం, నిరసన స్థలాలను నిజ సమయంలో పంచుకోవడం ముఖ్య కారణమయ్యాయి. ఈ సాంకేతిక పరిజ్ఞానం పట్ల ఉన్న అవగాహన, తక్కువ సమయంలో, తక్కువ వనరులతో వ్యవస్థాపరమైన మార్పును తీసుకురావడానికి వారికి సహాయపడింది. ఈ యువజన ఉద్యమాలు రాజకీయ నాయకులలో కూడా కొత్త ధోరణిని సృష్టిస్తున్నాయి. ఈ నిరసనల తరువాత అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వాలు, యువతరం యొక్క డిమాండ్లను, ముఖ్యంగా ఉద్యోగాలు, పర్యావరణ పరిరక్షణ, మరియు పారదర్శక పాలన వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా మార్చుకోవలసి వచ్చింది. పోలాండ్, చిలీలలో నిరసనలకు దారితీసిన విద్య, స్త్రీ హక్కుల సమస్యలపై దృష్టి సారించడం ద్వారా ప్రభుత్వాలు యువత మద్దతును తిరిగి పొందడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి సంస్థలు కూడా, రాజకీయ అస్థిరతకు మూల కారణమైన నిరుద్యోగం, అవినీతి సమస్యలను పరిష్కరించడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఒత్తిడి పెంచుతున్నాయి. 'జెన్-జెడ్'నిరసనలు, ప్రపంచ నాయకులు కేవలం ఆర్థిక వృద్ధిపైనే కాకుండా, సామాజిక న్యాయం, సుస్థిర అభివృద్ధి పై కూడా దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి.

అయితే, ఈ ఉద్యమాలలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. యువతరం నాయకత్వంలో జరిగే ఉద్యమాలకు స్పష్టమైన, సుదీర్ఘకాలం ఉండే రాజకీయ నిర్మాణం లేకపోవడం ఒక ప్రధాన లోపం. బంగ్లాదేశ్లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, శాశ్వత రాజకీయ పరిష్కారం కోసం ఎదురుచూపులు ఉన్నాయి. బల్గేరియాలో ప్రభుత్వం రాజీనామా చేసినా, తదుపరి ఎన్నికలలో యువతరం తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోగలరా లేదా అనేది ఇంకా స్పష్టం కాలేదు. సాంప్రదాయ రాజకీయ పార్టీలు లేకపోవడం వలన, ఈ ఉద్యమాలు తర్వాత రాజకీయ శక్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ యువత, తమ దేశ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ నిరసనలు, రేపటి ప్రపంచాన్ని యువతే రూపొందించబోతుందని స్పష్టం చేస్తున్నాయి.

ఈ యువజన ఉద్యమాలన్నీ ప్రపంచ రాజకీయాలలో రాబోయే పెనుమార్పులను సృష్టమైన సంకేతంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా అధికారంలో ఉన్న స్థానాల్లో వృద్ధులు లేదా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న నాయకులే ఉంటున్నారు. ఈ నాయకులు తమ విధానాల్లో పాత ధోరణులను అనుసరిస్తూ, కొత్త తరం ఎదుర్కొంటున్న సమస్యలైన సాంకేతిక మార్పులు, పర్యావరణ సంక్షోభం, పెరుగుతున్న నిరుద్యోగం వంటివాటిని పరిష్కరించడంలో విఫలమవుతున్నారని యువత భావిస్తోంది. చాలా దేశాలలో, ప్రధానమంత్రులు లేదా అధ్యక్షులు సుదీర్ఘకాలంగా అధికారంలో ఉండడం వలన వ్యవస్థీకృత అవినీతి పేరుకుపోతోంది, ప్రజాస్వామ్య సంస్థలపై నమ్మకం తగ్గుతోంది. యువతరం తమ భవిష్యత్తును నిర్ణయించే కీలక నిర్ణయాలలో తమకు భాగస్వామ్యం లేదని తీవ్ర అసంతృప్తితో ఉంది.దీని ఫలితంగా, రాజకీయాలలో వయస్సు అంతరం మరింత పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న నాయకత్వం గత తరంలో పనిచేసిన పద్ధతులనే అనుసరిస్తుండగా, జెన్-జెడ్ఆలోచనల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారాన్ని త్వరగా గ్రహిస్తూ, సమస్యలపై కొత్త కోణంలో ఆలోచిస్తోంది. తమ సమస్యలకు పరిష్కారం చూపని పాత నాయకత్వాన్ని వీరు నిలదీస్తున్నారు. బంగ్లాదేశ్, బల్గేరియా వంటి దేశాలలో జరిగిన విప్లవాలు, అధికారం కేవలం వృద్ధుల చేతుల్లోనే ఉండటాని భావనను సవాలు చేశాయి. యువత తమ నిరసన ద్వారా 'రాజకీయ వృద్ధాప్యం' ఇక చెల్లదని, తాము కూడా ప్రభుత్వాలను ప్రభావితం చేయగలమని, మార్చగలమని నిరూపించారు. ఈ తరానికి సరైన రాజకీయ నాయకత్వం లేకపోతే, భవిష్యత్తులో కూడా ఇటువంటి తిరుగుబాట్లు మరింత ఉధృతం అయ్యే అవకాశం ఉంది.

కాబట్టి, ప్రపంచ రాజకీయాలలో ఈ ధోరణి కొనసాగితే, యువతరం డిమాండ్లకు అనుగుణంగా మార్పు అనివార్యమవుతుంది. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా తమ నాయకత్వ స్థానాల్లో యువకులకు ఎక్కువ అవకాశాలు కల్పించాలి, వారి ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి. యువతరం ఆలోచనలను, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ విధానాలను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పాత తరం నాయకత్వం యువతను కేవలం ఓటర్లుగా కాకుండా, సమానత్వం, పర్యావరణ అనుకూల విధానాలను స్వీకరించకపోతే, రాజకీయ అధికారం నుంచి తప్పుకోవాల్సి వస్తుందని బల్గేరియా, బంగ్లాదేశ్ సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా రాజకీయ నాయకత్వంలో యువతరం పాత్ర పెరుగుతున్నట్లు, మరియు సంప్రదాయ రాజకీయ శక్తుల పట్ల సడలుతున్నట్లు సూచించే ఒక ముఖ్యమైన పరిణామం.

# మూడవ ప్రపంచ యుద్ధం వస్తుందా?



● ప్రపంచాన్ని భయభ్రాంతులకి గురిచేస్తున్న ట్రంప్ వ్యాఖ్యలు ● -నాటో బలహీనపరిచేలా రష్యా సైనిక సన్నద్ధత ● నాటో దేశాలపై రష్యా దాడి చేస్తే, అమెరికా నాటోకు అండగా నిలచే అవకాశం ● ఇప్పటికే రష్యా వ్యవహారంలో చిర్రుబుర్రులాడుతున్న ట్రంప్ ప్రపంచంలో తిరుగులేని ఏకైక శక్తిగా అవతరించాలన్న కాంక్షలో అమెరికా ●

తేజస్విని
హైదరాబాద్

"మూడవ ప్రపంచ యుద్ధం" అన్న పదాలే ప్రపంచాన్ని భయభ్రాంతులకి గురి చేస్తుంది. డిసెంబర్ 2025లో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుండి వచ్చిన పదునైన బహిరంగ ప్రకటనలు మరియు నాటో నాయకుల నుండి వచ్చిన బలమైన హెచ్చరికలు, ప్రధాన వార్తలలో ఈ భయంకరమైన పదబంధాన్ని మళ్లీ తెరపైకి తెచ్చాయి.ప్రపంచ భద్రత ప్రస్తుతం అత్యంత అనిశ్చితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు నాటో కూటమి చీఫ్ మార్క్ రుట్టే బహిరంగంగా, రాబోయే ఐదేళ్లలో రష్యా ఒక నాటో సభ్య దేశంపై దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రక్షణ వ్యయాలు సరిగా కేటాయించని నాటో దేశాలపై రష్యా దాడి చేస్తే, అమెరికా వారికి అండగా నిలబడబోనని, పైగా రష్యాను "వారు కోరుకున్నది చేయమని ప్రోత్సహిస్తానని" ప్రకటనలు చేశారు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నియంత్రణ లేకుండా కొనసాగితే అది "మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు" అని అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలను %-% ఒక భాగం హెచ్చరికగా, మరో భాగం రాజకీయంగా చూడొచ్చు ఈ రెండు ప్రకటనలు పరస్పరం సంబంధం కలిగి ఉన్నాయి: రుట్టే హెచ్చరిక రష్యా యొక్క సైనిక సన్నద్ధతను సూచిస్తే, ట్రంప్ వైఖరి నాటో ఐక్యతను, భవిష్యత్తులో అమెరికా మద్దతుపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటికే వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, శాంతి చర్చలు విఫలం కావడం వంటి పరిస్థితులలో, ఈ నాటో-ట్రంప్ సంఘర్షణ ఐరోపా భద్రతపై అనిశ్చితి నెలకొంది.

**ట్రంప్ నాయకత్వంలో అంతర్జాతీయ అనిశ్చితి:**
సోవియట్ యూనియన్ పతనం తరువాత, అమెరికా ప్రపంచంలో తిరుగులేని ఏకైక శక్తిగా ఉద్భవించింది. అయితే, డొనాల్డ్ ట్రంప్ రాకతో, అంతర్జాతీయ వ్యవహారాల నుండి అమెరికా వైదొలగే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ట్రంప్ నాటో వంటి రక్షణ కూటములకు ఆర్థికంగా సహాయం చేయడాన్ని ప్రశ్నించడం, మరియు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల నుండి వైదొలగడం వంటి చర్యలు అమెరికా నాయకత్వంపై ప్రపంచ దేశాల విశ్వాసాన్ని తగ్గించాయి. అమెరికా నాయకత్వంపై విశ్వాసం తగ్గడంతో, చాలా దేశాలు భవిష్యత్తులో తమ రక్షణ మరియు ఆర్థిక ప్రయోజనాల కోసం ఇతర శక్తి కేంద్రాల వైపు చూడక తప్పడం లేదు. చైనా ఆర్థికంగా, సైనికంగా ఎదుగుతున్నప్పటికీ, అది అమెరికా స్థానాన్ని పూర్తిగా భర్తీ చేయలేదు. ఈ పరిస్థితి ఏకైక నాయకత్వం లేని, బహుళ ధ్రువ ప్రపంచ ఏర్పాటుకు దారితీస్తోంది, ఇక్కడ అనేక శక్తి కేంద్రాలు (పవర్ సెంటర్స్) ఏర్పడతాయి.ట్రంప్ అనుసరిస్తున్న ఈ విధానం, ఐరోపా దేశాలు దశాబ్దాలుగా నమ్మిన అమెరికా రక్షణ హామీని ప్రశ్నించింది. దీనివల్ల, ఐరోపా సమాఖ్య రక్షణ రంగంలో తమ సొంత సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత పెరిగింది. ఇది అమెరికా ఆధిపత్యానికి ముగింపు పలకడానికి, మరియు రష్యా వంటి ప్రత్యర్థులకు తమ కార్యకలాపాలను పెంచడానికి ఒక అవకాశాన్ని సృష్టించింది.

ట్రంప్ తన మొదటి పదవీకాలంలో ప్రదర్శించిన అనూహ్య వైఖరి, ప్రపంచ నాయకులలో అమెరికా విధానాలపై అనిశ్చితిని సృష్టించింది. ట్రంప్ రెండుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు కనుక , ఇంకొన్నేళ్ళు అధికారంలో ఉంటారు. ఈ అనూహ్యత, భవిష్యత్తులో తమకు అమెరికా మద్దతు ఉంటుందా లేదా అనే విషయంలో నాటో మిత్రదేశాలలో ఆందోళన పెంచింది.చైనా, రష్యా వంటి దేశాల నాయకులు దీర్ఘకాలిక విధానాలతో మరింత ఊహించదగిన ధోరణిని అనుసరిస్తున్నప్పటికీ, ట్రంప్ రాజకీయాలు అత్యంత అనూహ్యంగా ఉంటాయి. ట్రంప్ తన రెండవ పదవీకాలం తరువాత కూడా మూడవసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు, ఈ అనిశ్చితిని మరింత పెంచుతున్నాయి.ఈ అనిశ్చితి, ఐరోపా దేశాలు రష్యా ముప్పును ఎదుర్కొనే విషయంలో సొంత నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితికి నెట్టింది. అంతర్జాతీయ ఒప్పందాలు, కూటముల పట్ల అమెరికా అస్థిరమైన వైఖరి, ప్రపంచ భద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారుతోంది.

**రష్యా సైనిక సన్నద్ధత -నాటో బలహీనపడటం:**
నాటో చీఫ్ మార్క్ రుట్టే చేసిన హెచ్చరికలకు ప్రధాన ఆధారం, రష్యా యొక్క విస్తృతమైన సైనిక ఉత్పత్తి. రష్యా యొక్క ఆర్థిక వ్యవస్థ గత మూడేళ్లుగా పూర్తిగా యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తోంది, మరియు దాని కర్మాగారాలు ట్యాంకులు, క్షిపణు లు, డ్రోన్లను భారీగా ఉత్పత్తి చేస్తున్నాయి.కీల్ ఇన్స్టిట్యూట్ వంటి అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం, రష్యా ఉత్పత్తి చేస్తున్న ఆయుధాల సంఖ్య అసాధారణంగా ఉంది. ఈ సైనిక సన్నద్ధత ఐదేళ్లలో నాటో దేశంపై దాడి చేసేందుకు సిద్ధమ వుతుందనే రుట్టే హెచ్చరికలకు బలమైన ఆధారాన్ని ఇస్తోంది. రష్యా ఈ సైనిక సన్నద్ధతను నాటో దేశాలకు దగ్గరగా మోహరిస్తే, అది యుద్ధానికి దారితీసే పరిస్థితులను సృష్టిస్తుంది.దీనికి విరుద్ధంగా, పశ్చిమ ఐరోపా కర్మాగారాలు రష్యా యొక్క భారీ ఉత్పత్తికి చేరుకోవడానికి సంవత్సరాలు పడుతుంది. ఈ అసమానత, రష్యా దాడి చేస్తే, పశ్చిమ దేశాలు తమ సైన్యాన్ని త్వరగా సమీకరించడంలో తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటాయని సూచిస్తుంది.

**గ్రే జోన్ వార్ - నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు**
రష్యా సైనిక దాడులతోపాటు, 'గ్రే-జోన్' యుద్ధాన్ని పెంచుతోంది. సైబర్ దాడులు, తప్పుడు సమాచార వ్యాప్తి నాటో దేశాలలోని విమానాశ్రయాలు మరియు సైనిక స్థావరాల దగ్గర డ్రోన్లను పంపడం వంటి తిరస్కరించడానికి వీలున్న కార్యకలాపాలు ఈ ఏడాది ఎక్కువయ్యాయి.ఈ కార్యకలాపాలు ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, రష్యా సైనిక దాడికి పాల్పడి, భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, ప్రజలు చనిపోతే కలిగే సంక్షోభంతో పోలిస్తే అవి చాలా స్వల్పమని నిపుణులు అంటున్నారు. ఈ హైబ్రిడ్ దాడులు యుద్ధ వాతావరణాన్ని సృష్టించి, నాటో రక్షణ వ్యవస్థలను పరీక్షిస్తున్నాయి.ట్రంప్ వైఖరి కారణంగా నాటో ఐక్యత దెబ్బతింటే, రష్యా ఇటువంటి హైబ్రిడ్ దాడులను పెంచడానికి మరింత అవకాశం ఉంది. ఇది రష్యాను మరింత దూకుడుగా వ్యవహరించడానికి ప్రోత్సహించి, సరిహద్దు ఘర్షణలను పెంచుతుంది.

**మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశాలు:**
**చర్చల వైఫల్యం :** ఉక్రెయిన్ యుద్ధంలో ఇరు పక్షాలకు (రష్యా-ఉక్రెయిన్) భారీగా ప్రాణనష్టం జరుగుతున్నా, శాంతి చర్చలు విఫలమవడం మూడవ ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని పెంచుతోంది. రష్యాకు అనుకూలంగా ఉండే శాంతి ప్రణాళికను ఐరోపా మిత్రదేశాలు అడ్డుకోవడం కూడా చర్చల వైఫల్యానికి ఒక కారణంగా మారింది. ట్రంప్ ప్రకటనల కారణంగా నాటో ఐక్యత దెబ్బతింటే, రష్యా ఒక బలహీన నాటో దేశంపై సైనిక దాడిని ప్రయత్నించవచ్చు. ఈ దాడి 'ఆర్టికల్ 5'ను అమలు చేయాలనే డిమాండ్కు దారితీస్తుంది. అమెరికా ఆ సమయంలో జోక్యం చేసుకోకపోతే, ఐరోపా దేశాలు రష్యాతో ఒంటరిగా పోరాడవలసి వస్తుంది, ఇది ఘర్షణను ప్రపంచ యుద్ధంగా మార్చే తొలి అడుగు కావచ్చు.

ఐరోపా దేశాలు తమ రక్షణ కోసం సొంతంగా సైనిక సన్నద్ధతను పెంచుకోవడంపై దృష్టి సారించాయి, కానీ ఈ ప్రక్రియ పూర్తి కావడానికి సమయం పడుతుంది. ఈ లోపు, ట్రంప్ రాజకీయ అనిశ్చితి మరియు రష్యా సైనిక శక్తి కలిసి పనిచేస్తే, సరిహద్దుల్లో చిన్నపాటి ఘర్షణ కూడా పెద్ద యుద్ధంగా మారే ప్రమాదం ఉంది.

బహుళ ధ్రువ ప్రపంచంలో ఐక్యత లోపించడం:ట్రంప్ వైఖరి కారణంగా ఏర్పడుతున్న బహుళ ధ్రువ ప్రపంచం, అమెరికా ఆధిపత్యం లేనిదిగా ఉన్నప్పటికీ, చైనా, రష్యా మరియు ఐరోపా సమాఖ్య వంటి ప్రధాన శక్తి కేంద్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడతాయి. ఈ కూటముల మధ్య సరిహద్దులు, సైనిక మరియు ఆర్థిక పోటీ పెరిగితే, అంతర్జాతీయ సహకారం దెబ్బతింటుంది.

ఏకధ్రువ ప్రపంచంలో అమెరికా తీసుకునే నిర్ణయాలు స్థిరత్వాన్ని ఇచ్చేవిగా ఉండేవి. కానీ బహుళ ధ్రువ ప్రపంచంలో, సంఘర్షణలు జరిగినప్పుడు ఏ దేశం కూడా స్పష్టమైన నాయకత్వం వహించకపోతే, పరిస్థితి నియంత్రణ కోల్పోయి, అది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. ట్రంప్ వైఖరి, ఈ అంతర్జాతీయ ఐక్యతను దెబ్బతీయడం ద్వారా, ఆ ప్రమాదాన్ని మరింత పెంచుతోంది.

**దీర్ఘకాలిక పరిణామాలు - భవిష్యత్తు దిశ**
**ఐరోపా స్వయంప్రతిపత్తి అమెరికా ఒత్తిడి:** ట్రంప్హెచ్చరికలుమరియు రష్యా ముప్పు నేపథ్యంలో, ఐరోపా దేశాలు ఇకపై అమెరికాపై పూర్తిగా ఆధారపడకుండా, తమ విదేశాంగ మరియు రక్షణ విధానాలలో స్వయంప్రతిపత్తిని సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాయి. 'ఐరోపా సైన్యం' ఏర్పాటు, రక్షణ రంగంలో ఐరోపా దేశాల మధ్య సహకారాన్ని పెంచడం వంటి చర్చలు వేగవంతమయ్యాయి.ఈ స్వయంప్రతిపత్తి ఐరోపాను ప్రపంచంలో ఒక కొత్త శక్తి కేంద్రంగా మారుస్తుంది. ఈ మార్పు, దీర్ఘకాలంలో రష్యా యొక్క దూకుడును సమర్థవంతంగా నిలువరించడానికి ఐరోపా దేశాలకు ఒక బలమైన అవకాశం కల్పిస్తుంది. కానీ, నాటో చీఫ్ హెచ్చరించిన ఐదేళ్ల కాలంలో ఈ మార్పు పూర్తి కావడం కష్టమైన పని.ఈ నేపథ్యంలో, ఐరోపా దేశాలు తమ రక్షణ వ్యయాన్ని వేగంగా పెంచడానికి ట్రంప్ ప్రకటనలు ఒక ఒత్తిడి సాధనంగా పనిచేశాయి. ఈ ఒత్తిడి, ఐరోపా రక్షణ సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది.

**అంతర్జాతీయ సహకారంపై ప్రభావం :** ట్రంప్ ' అమెరికా ఫస్ట్ ' విధానం, అంతర్జాతీయ సంస్థలు ,ఒప్పందాలపై విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థల సహకారం అవసరం.రష్యాతో ఏదైనా ఘర్షణ జరిగినప్పుడు, దానిని దౌత్య మార్గాల ద్వారా నియంత్రించడానికి ప్రపంచ దేశాల ఐక్యత అత్యవసరం. కానీ, అమెరికా వైదొలగడం, ప్రపంచ దేశాలు ఐక్యంగా రష్యాను నిలువరించే ప్రయత్నాలను కష్టతరం చేస్తుంది. శాంతి చర్చలు విఫలమవుతున్న తరుణంలో, ఈ అంతర్జాతీయ సహకార లోపం మూడవ ప్రపంచ యుద్ధం యొక్క ప్రమాదాన్ని మరింత పెంచుతుంది.ట్రంప్ నాయకత్వంలో అమెరికా యొక్క భవిష్యత్తు విధానాలు అనిశ్చితిగా మారడం వలన, ప్రపంచ దేశాలు ఎవరిపై విశ్వాసం ఉంచాలో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈ గందరగోళం, సైనిక ఘర్షణలు సంభవించినప్పుడు పరిష్కార మార్గాలను కనుగొనకుండా అడ్డుకుంటుంది.

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధం:**
రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కేవలం ప్రాంతీయ ఘర్షణగా మిగిలిపోలేదు. ఇది ప్రపంచ భద్రత మరియు ఆర్థిక వ్యవస్థపై పెను ప్రభావం చూపుతోంది. ఈ యుద్ధం, ప్రత్యక్షంగా నాటో కూటమిని లక్ష్యంగా చేసుకోకపోయినా, పశ్చిమ దేశాలు ఉక్రెయిన్కు అందిస్తున్న సైనిక, ఆర్థిక సహాయం కారణంగా, రష్యా మరియు నాటో మధ్య ఒక పరోక్ష యుద్ధంగా మారింది. ఈ పరోక్ష యుద్ధం యొక్క తీవ్రత, ప్రపంచ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు మరియు సైనిక సన్నద్ధత, ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం అంచుకు నెడుతున్నాయి. ఈ ఘర్షణ యొక్క పరిణామాలు కేవలం ఐరోపాకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రత మరియు ఆహార సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఉక్రెయిన్ సరిహద్దులను దాటి ఎప్పుడైనా విస్తరించే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, రష్యా భూభాగం నుండి వచ్చే క్షిపణులు పొరపాటున లేదా ఉద్దేశపూర్వకంగా పోలాండ్ లేదా రొమేనియా వంటి నాటో సభ్య దేశంలో పడితే, అది నాటో యొక్క 'ఆర్టికల్ 5' ను ప్రేరేపించవచ్చు. నాటో నిబంధనల ప్రకారం, ఒక సభ్య దేశంపై దాడి జరిగినప్పుడు, అది కూటమిలోని అందరిపై జరిగినట్లు పరిగణించబడుతుంది.'ఆర్టికల్ 5' అమలులోకి వస్తే, అమెరికా మరియు ఇతర నాటో దేశాలు రష్యాతో ప్రత్యక్ష యుద్ధంలోకి దిగవలసి వస్తుంది. నాటో చీఫ్ మార్క్ రుట్టే హెచ్చరించినట్లుగా, రష్యా యొక్క పెరిగిన సైనిక సన్నద్ధత మరియు ఆయుధాల ఉత్పత్తి నేపథ్యంలో, ఇటువంటి ప్రత్యక్ష ఘర్షణ ప్రపంచాన్ని వేగంగా అదుపు తప్పేలా చేస్తుంది. ఈ పరిస్థితి, అణుశక్తి కలిగిన దేశాల మధ్య ఘర్షణకు దారితీసి, మూడవ ప్రపంచ యుద్ధాన్ని సృష్టిస్తుంది.అంతేకాకుండా, రష్యా యొక్క 'హైబ్రిడ్ యుద్ధం' కార్యకలాపాలు, అంటే సైబర్ దాడులు, తప్పుడు సమాచారం మరియు నాటో సరిహద్దుల్లో డ్రోన్ల కార్యకలాపాలు పెరగడం వలన, చిన్న పొరపాటు లేదా అపార్థం కూడా తీవ్ర సైనిక చర్యకు దారితీయవచ్చు. ఈ సరిహద్దు ఉద్రిక్తతలు, సైనిక బలగాలు భారీగా మోహరించిన ప్రాంతాలలో, యుద్ధం యొక్క స్థాయిని పెంచే ప్రమాదాన్ని పెంచుతున్నాయి.

**3. అణు యుద్ధ ప్రమాదం:** రష్యా, ప్రపంచంలోనే అతిపెద్ద అణుశక్తి నిల్వలు కలిగిన దేశం. ఉక్రెయిన్ యుద్ధంలో పరాజయం అంచున ఉన్నట్లు భావించినా లేదా నాటో ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నట్లు భావించినా, రష్యా వ్యూహాత్మక అణు ఆయుధాలను ఉపయోగించే ప్రమాదం ఉంది.రష్యా అణు ఆయుధాలను ఉపయోగిస్తే, దానికి ప్రతిగా నాటో కూడా అణు ప్రతిఘటనను చేయక తప్పదు. ఈ పరమాణు ప్రతిఘటన, క్షణాల్లోనే ప్రపంచాన్ని అణు యుద్ధంలోకి నెట్టివేసి, మానవ నాగరికతకు అత్యంత వినాశకరమైన మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంది. అందువల్ల, ఈ యుద్ధం యొక్క తీవ్రతను మరియు విస్తరణను నియంత్రించడంలో ప్రపంచ నాయకులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. చిన్న సైనిక పొరపాట్లు లేదా అణు దాడులు సంభవించినప్పుడు, దాని పర్యవసానాలను నియంత్రించడం ఎవరికీ సాధ్యం కాదు.

**భారత్ ఎటువైపు?**
ప్రపంచం మూడవ ప్రపంచ యుద్ధం అంచున ఉన్న ఈ సమయంలో, భారతదేశం యొక్క పాత్ర అత్యంత కీలకంగా మారింది. ఒకవైపు దాని దీర్ఘకాల మిత్రదేశమైన రష్యా, మరోవైపు వ్యూహాత్మక భాగస్వాములుగా మారిన అమెరికా మరియు పశ్చిమ దేశాలు. ఈ భౌగోళిక రాజకీయ అస్థిరతలో, భారత్ తన 'వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి' విధానంతో ముందుకు సాగుతోంది. ఈ విధానం కారణంగానే, ప్రపంచంలోని అతిపెద్ద అగ్రరాజ్యాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ ఒక ముఖ్యమైన దౌత్య వారధిగా నిలిచింది.ప్రస్తుతం ప్రపంచ శక్తి సమతుల్యత ఏకధ్రువం నుండి బహుళ ధ్రువం వైపు మారుతోంది. ఈ మార్పు, ప్రపంచంలో పెద్ద శక్తి కేంద్రాలు పెరగడానికి కారణమవుతుంది. ఈ నేపథ్యంలో, ఏ ఒక్క కూటమికీ కట్టుబడి ఉండకుండా, తన జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు భారత్ అనుసరిస్తున్న తటస్థ విధానం, అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంటోంది.భారత్ యొక్క ఈ విదేశాంగ విధానం, పెరుగుతున్న సైనిక ఘర్షణ ప్రమాదం మధ్య ప్రపంచానికి స్థిరత్వాన్ని ఇవ్వగలదు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా, మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల నాయకురాలిగా, యుద్ధానికి మద్దతు ఇవ్వకుండా, చర్చలు మరియు దౌత్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిరంతరం పిలుపునిస్తోంది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరియు ట్రంప్, నాటో నాయకుల నుండి వచ్చిన సంచలనాత్మక ప్రకటనలు ప్రపంచాన్ని అనియంత్రిత ఘర్షణ యొక్క ప్రమాదకర అంచుకు నెట్టాయి. ఒకవైపు రష్యా యొక్క పెరిగిన సైనిక సన్నద్ధత, మరోవైపు అమెరికా వైఖరిపై నాటో కూటమిలో నెలకొన్న అనిశ్చితి %-% ఈ రెండు అంశాలు కలిపి మూడవ ప్రపంచ యుద్ధం యొక్క సంభావ్యతను పెంచాయి. ప్రపంచం ఏకధ్రువ వ్యవస్థ నుండి బహుళ ధ్రువ వ్యవస్థ వైపు మారుతున్న ఈ కీలక సంధి కాలంలో, ఆర్థిక సంక్షోభాలు మరియు పెరుగుతున్న అణు ప్రమాదం అదనపు సవాళ్లుగా నిలుస్తున్నాయి. ఈ విపత్తును నివారించడానికి, ప్రపంచ నాయకులు ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలను బలోపేతం చేయాలి, దౌత్య మార్గాలను కొనసాగించాలి మరియు అగ్రరాజ్యాల మధ్య పరస్పర తప్పు అంచనాలకు తావు ఇవ్వకుండా, కూటమి ఐక్యతను కాపాడుకోవాలి. కేవలం నిరోధంపై దృష్టి పెట్టకుండా, నిర్మాణాత్మక దౌత్యం ద్వారా మాత్రమే, ప్రపంచం ఈ ప్రమాదకర అస్థిరతను దాటి, భవిష్యత్తులో స్థిరత్వాన్ని సాధించగలదు.

# స్వశక్తితో బహుజన ఉద్యమాన్ని నిర్మిద్దాం

పుల్లెంల గణేష్
9553041549

స్వాతంత్ర భారతదేశంలో పరిపాలన సౌలభ్యం కోసం అధికార వికేంద్రీకరణలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో ప్రతి సామాన్యుడికి ప్రభుత్వ ఫలాలు అందడం కోసం 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా 1976బి78 దశకంలో మూడం చల పాలన వ్యవస్థ తీసుకురావడం జరిగింది.అందులో భాగంగానే జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, మండల స్థాయిలో మండల పరిషత్, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీరాజ్ వ్యవస్థని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల మాదిరిగానే గ్రామాల్లో కూడా బలమైన పరిపాలన వ్యవస్థ ఉండటం కోసం ఐదు సంవత్సరాలకు ఒకసారి గ్రామ పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎన్నికలు జరుగు తాయి. అందులో భాగంగానే నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక రెండవసారి పంచాయతీరాజ్ వ్యవస్థకి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు దశలు అయిపోయి మూడో దశ ఎన్నికలు 17.12.2025 న జరగనున్నాయి. నాడు భారతదేశ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో ప్రజలకి ప్రభు త్వాల ద్వారా మేలు జరగడానికి గ్రామ స్వరాజ్యమే మేలు అని, పల్లెలే పట్టుకొమ్మలని గాంధీ నినాదిస్తే, అసలు గ్రామీణ వ్యవ స్థలోనే బలమైన సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక దోపిడీ జరుగుతున్నదని అంబేద్కర్ నినాదించాడు.ఎందుకంటే గ్రామాల్లో ఉన్న అగ్రకుల రెడ్డి,రావు,కమ్మ భూస్వామ్య దొరల, పెట్టుబడదారులైన బ్రాహ్మణ, వైశ్య వ్యాపారస్తులు రాజ్యాంగం రావడానికి ముందు రెండు వేల సంవత్సరాలుగా గ్రామీణ వ్యవస్థని పునాదిగా చేసుకొని అగ్రకులాలు అణగారిన వర్గాలని అన్ని రకాలుగా అణచివేస్తూ, మానవ విలువలని పాతరేశారని అంబేద్కర్ భావన. నేటికి కూడా స్వాతంత్రం, గణతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న అగ్రకులాల దోపిడి రూపాన్ని మార్చుకున్నదే తప్ప, గుణాన్ని మార్చుకోలేదని నిరూపణ కబడుతున్నది. అది ఎలా అంటే భారతదేశానికి ప్రత్యేక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో భాగంగా బడుగు బలహీన వర్గాలకు విద్య లేకపోవడం, భూమి లేకపోవడం, శిస్తుకట్టే శక్తి లేకపోవడం అనే అంశాలని అడ్డుపెట్టి అగ్రకులాలకు మాత్రమే అనగా విద్యావంతులైన, భూమి ఉన్న, ప్రభుత్వానికి పన్ను కట్టే అగ్ర కులాలే ఓటు హక్కు పొందేలా నాటి అగ్రకుల నాయకులు కోరుకుంటే, ఒక్క అంబేద్కర్ మాత్రమే ప్రతి మనిషికి కులం మతం ప్రాంతం లింగం వర్ణం తారతమ్యాలు చూడకుండా ప్రతి తలకి ఓటు హక్కు ఉండాలని, ఒక వ్యక్తికి ఒక ఓటు ఒకే విలువ ఉండాలంటూ, అగ్రవర్ణాలైనా ధనికులైన పాలకవర్గాలని తన జ్ఞానంతో ఓడించి మెప్పించడం మూలంగా అగ్రవర్ణాలతో పాటు సమానంగా అణగారిన వర్గాలకి కూడా ఓటు హక్కు వచ్చింది. తద్వారా తరతరాలుగా అగ్రవర్ణాల చేత పీడితులైన ఎస్సీ ఎస్టీలు తమ ఓట్లు తమ వేసుకొని గ్రామస్థాయి నుండి పార్లమెంటు వరకు పరిపాలకులుగా ఉంటారని అంబేద్కర్ భావించాడు. కానీ ఆనాడు అంబేద్కర్ పార్లమెంటు నుండి బయటకు వస్తున్న క్రమంలో అగ్రవర్ణ నాయకుడైన సోషలిస్ట్ పార్టీ నేత ఐన ఆచార్య కృపాలని అంబేద్కర్ ఇలా అంటాడు,నీవు ఎంతో కృషి చేసి అణగారిన వర్గాలకి ఓటు హక్కును సాధించి పెట్టావు కానీ దానిని మేము మందు, మాంసం, డబ్బులతో కొనిపడేసి నీ పిడిత సమాజాన్ని ప్రలోభలకి గురిచేసి మళ్లీ మేము పాలకులమవుతామని చెప్పారు. కానీ అప్పుడు అంబేద్కర్ ఇలా జవాబు ఇస్తారు, మీరు కుల బలంతో,ఆర్థిక బలంతో పిడిత సమాజాన్ని కొన్ని సంవత్సరాలు పాటు మందు, మాంసం, డబ్బులతో మభ్య పెట్టి ఓట్లు కొని అగ్ర కులాలు పాలకులు అవుతారేమో, కానీ ఏదో ఒక రోజు అగ్ర కులాల చేత పీడితులైన బీసీ ఎస్సీ ఎస్టీలు ఓటు విలువని తెలుసుకుంటారు, అప్పుడు అగ్రకుల నాయకులు ఓట్లు అడుక్కునే బిక్షగాళ్ళుగా మాంతరని చెప్పాడు.ఏలాంటి మందు మాంసం డబ్బు ప్రలోభలకి గురి కాకుండా, అగ్రకుల నాయకులకు దీటుగా తమ ఓట్లు తాము వేసుకొని గ్రామస్థాయి నుండి పార్లమెంట్ వరకు అణగారిన వర్గాలు పాలకులుగా ఎదుగుతారని అంబేద్కర్ బలంగా విశ్వసించారు. అందుచేతనే అగ్రవర్ణాలతో పాటు సమానంగా అణగారిన వర్గాలు విద్యను అభ్యసించి తరతరాలుగా సబ్బండ కులాలని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా దోపిడీ చేసిన వారు ఎవరో తాము నేర్చుకున్న విద్య ద్వారా శత్రువులు ఎవరో మిత్రులు ఎవరో పసిగట్టి తమ జాతులని అగ్రవర్ణాల కబంధ హస్తాల నుండి అగ్రవర్ణాలు అణగారిన వర్గాలకు వేసిన మానసిక బానిస సంకెళ్ల నుండి విముక్తులను చేసి పీడిత కులాల మేలు కోసం పాటుపడాలని అణగారిన వర్గాల విద్యావంతులకి వారసత్వ లక్ష్యాన్ని అంబేద్కర్ ముందు ఉంచారు. కానీ నేడు అదే అంబేద్కర్ కృషి, త్యాగం మూలం గా విద్యావంతులైన అణగారిన వర్గాలు వ్యక్తులు నిరక్షరా సులైన బీసీ ఎస్సీ ఎస్టీల కంటే అక్షరాసులైన విద్యావంతులే ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారికి తమ సామాజిక వర్గ ఓట్లను తాకట్టుపెట్టేలా దళారీలుగా, చెంచాలుగా వ్యవహరిస్తున్నారు. మరోపక్క నిరక్షరాస్యులైన సబ్బండ కులాల తల్లిదండ్రులకి అగ్రవర్ణాలు వేసిన మానసిక బానిస సంకెళ్ల నుండి విముక్తులను చేయకుండా, తమ పూర్వికులు ఆయా అగ్రకుల పార్టీలకి తరతరాలుగా ఓట్లు వేస్తున్న అలాంటి నీచపు వారసత్వ రాజకీయ బానిసత్వాన్ని ఉన్నత విద్యను అభ్యసించిన బీసీ,ఎస్సి,ఎస్టీ విద్యావంతులు కూడా అగ్ర కులాలు ఇచ్చే మందు,మాంసం,డబ్బు ప్రలోభాలకు గురి అవుతున్నారు. అంటే ఇక తాము చదువుకున్న విద్యకి అర్థం ఏముంది..? అగ్రకుల నాయకుల మందు మాంసం డబ్బులకు ప్రలోభాలకు గురై ఓట్లు అమ్ముకోవడం అంటే తమ వ్యక్తిత్వాన్ని అమ్ముకోవడమే కదా, అంటే తమకు తాముగా గుణం లేదని క్రమశిక్షణ, చైతన్యం లేదని రుజువు చేసుకున్నట్లే కదా.! ఒక అగ్రకుల నాయకుడి ప్రలోభాలకు గురి అయ్యి ఓట్లు అమ్ముకోవడం అంటే అణగారిన వర్గాల మెదళ్ళని ఆక్రమించుకుంటున్నారంటే శరీరం మాత్రమే తమది, అణగారిన వర్గాల మెదళ్ళు అగ్రకుల నాయకుల ఆధీనంలో ఉన్నాయని నిరూపణ అవుతున్నది కదా.! ఒక్కసారి సబ్బండ కులాల విద్యావంతులు, ఉద్యోగస్తులు స్వశక్తిగా స్వధర్మంతో తమ స్వరాజ్యం కోసం ఆలోచించాలి.! అగ్రకుల నాయకులు తమ రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం అణగారిన వర్గాలకి చేసిన చిన్న చిన్న మేలుని గుర్తు పెట్టుకొని నేటికి అదే అగ్రకుల నాయకులకి సబ్బండ కులాల తల్లిదండ్రులు, విద్యావంతులైన వారి బిడ్డలు కృతజ్ఞులై ఉంటూ ఇంకా అగ్రకుల నాయకుల్ని గ్రామస్థాయి సర్పంచ్ పీఠం నుండి పార్లమెంట్ వరకు ప్రోత్సహిస్తున్నారంటే మరి అదే అంబేద్కర్ కృషి,త్యాగం లేకుంటే అసలు అగ్రవర్ణాలతో పాటు సమానంగా అణగారిన వర్గాలకి ఓటు హక్కు వచ్చి ఉండేది కాదు కదా..! మరి ఓటు హక్కు లేకుంటే బీసీ,ఎస్సి, ఎస్టీల గడప దగ్గరికి ఏ అగ్రకుల నాయకుడు వచ్చి ఓటు కోసం బేరసాలలు చేయరు కదా..! ఈ యొక్క చారిత్రక సత్యాన్ని విద్యావంతులైన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు విచక్షణ జ్ఞానంతో ఆలోచించాలి..? చిన్న చిన్న సహాయం చేసిన అగ్రకుల నాయకులకి తమ జీవితాంతం ఓట్లు అదే పాలకవర్గాలకి వేస్తూ పాళితులుగా ఉంటే,మరి మనిషిగా గుర్తింపు లేని బీసీ,ఎస్సీ,ఎస్టీలకు మనిషిగా గుర్తింపుని, సామాజిక గౌరవాన్ని, సర్వహక్కులిచ్చిన అంబేద్కర్ ఉద్యమానికి రుణపడి ఉండి అంబేద్కర్ ఉద్యమం ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన సైనికులుగా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతులైన యువకులు



ముందు ఉండాలి కదా, అలా కాకుండా అణగారిన వర్గాలకు హక్కులు సాధించే క్రమంలో అడుగు అడుగున అడ్డుపడిన అగ్రకుల నాయకులకి, అగ్రకుల పార్టీలకి చెంచాలుగా, దళారీ లుగా, బ్రోకర్లుగా ఉండడమంటే తండ్రిని చంపిన వారి వెనకే మద్దతుగా ఉండడం అంటే వారసత్వ శత్రువుని కనిపెట్టడంలో బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతులైన యువకులు విఫలమవుతున్నట్టే కదా..! కాబట్టి ఇక్కడ బీసీ ఎస్సీ ఎస్టీలకి సైద్ధాంతిక భావజాల తండ్రి సమానులు అంబేద్కర్ ఐతే, సైద్ధాంతిక వారసత్వ రాజకీయ శత్రువులు అణగారిన వర్గాలకి అగ్రకులాలైన భూస్వామ్య రెడ్డి,వెలమ,కమ్మ మరియు వ్యాపారులైన బ్రాహ్మణ,వైశ్య సామాజిక వర్గమే కదా.! అగ్రకులాలు నాయకులు గ్రామస్థాయి సర్పంచ్ ఎన్నికలు మొదలుకొని పార్లమెంటు స్థాయి వరకు లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రాజకీయ ఆధిపత్యాన్ని బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలపై చూయిస్తున్నారంటే అసలు ఈ అగ్రకుల నాయ కుల లక్ష్యం నిజమైన ప్రజాసేవ అయినప్పుడు ఒక్క ఎన్నికల సమయంలో మాత్రమే బలమైన ఓటు బ్యాంకు కలిగిన బహుజన కులాల విద్యావంతులని సామాన్యులని మందు,మాంసం, డబ్బులతో మభ్యపెట్టి ఓట్లు కొనే బదులు రాజకీయంగా ఓడిన, గెలిచిన మిగతా సమయంలో కూడా ఎందుకు తమ ఆస్తులని మొత్తం అమ్మి ప్రజాసేవ కోసం ఖర్చు చేయారు..? అగ్రకుల నాయకులు ఇచ్చే మందు,మాంసం,డబ్బులు తీసుకొని ఓట్లు వేయకుంటే పాపంగా అణగారిన వర్గాలు భావిస్తే అసలు రాజ్యాంగానికి ముందు రెండు వేల సంవత్సరాలు,రాజ్యాంగం అమలు అనంతరం కూడా అదే అగ్రకుల నాయకులు 90% బీసీ ఎస్సి ఎస్టీ లపై సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక ఆధిపత్యాన్ని చేలాయించడం పాపం కదా..? తెలంగాణలోని వేల గ్రామాల్లో అగ్రకుల నాయకులే తమ రాజకీయ ఉనికి కోసం పవర్ లో ఉండే పార్టీలు మారుతూ మరొక పీడిత కులాల వ్యక్తులకి ఆయా గ్రామాల్లో నాయకత్వం ఇవ్వకుండా, తమ కబంద హస్తాల్లో గ్రామీణ వ్యవస్థను పెట్టుకోవడం అంటే భారత రాజ్యాంగ విరుద్ధం కదా, ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం కదా, మానవతా నైతిక విలువలకి వ్యతిరేకం కదా..!

# బిజినెస్

## రఘు వంశీ కొత్త రక్షణ సాంకేతికతలతో దేశ బలపాటు సాధన




హైదరాబాద్ సమీపంలోని హార్డ్‌వేర్ పార్కులో రఘు వంశీ ఏరోస్పేస్ సమూహం అత్యాధునిక కొత్త ప్రాంగణాన్ని ప్రారంభించి, పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన ఆరు రక్షణ వ్యవస్థలను ఆవిష్కరించడం ద్వారా భారత రక్షణ తయారీ రంగానికి గణనీయమైన బలాన్ని అందించింది. సుమారు ఇరవై ఐదు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కేంద్రంలో రూపకల్పన నుంచి తయారీ, సమీకరణ, పరీక్షల వరకు అన్ని దశలు ఒకేచోట నిర్వహించబడతాయి. వంద కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టు మానవరహిత వైమానిక వాహనాలు, స్వయంచాలక యుద్ధ వ్యవస్థలు, సూక్ష్మ జెట్ ఇంజిన్లు, గగనతల క్షిపణి ప్రయోగ వేదికలు, నిఘా మరియు లోతైన దాడి సామర్థ్యాలను కలిగిన పరిష్కారాలను అందిస్తుంది. మూడువందల కిలోమీటర్లకు మించిన పరిధి, గంటకు ఆరు వందల యాభై కిలోమీటర్ల వేగంతో పనిచేసే ఈ వ్యవస్థలు దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగలవిగా రూపుదిద్దుకున్నాయి. రక్షణ దళాలు, పరిశోధనా సంస్థలు, విద్యా రంగ ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం భారతదేశం స్వావలంబన దిశగా, భవిష్యత్తు యుద్ధ అవసరాలకు సిద్ధమైన సాంకేతిక శక్తిగా ఎదుగుతోందనే దానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది.

## జెన్ ఎస్ లైఫ్ వృద్ధుల ఆరోగ్యానికి సంపూర్ణ మద్దతు అందిస్తోంది

భారతదేశంలో యాభై ఐదేళ్లు పైబడిన వారికోసం ప్రత్యేకంగా రూపొందించిన జెన్ ఎస్ లైఫ్ జీవనశైలి అనువర్తనం వృద్ధాప్యాన్ని సులభంగా, ఆరోగ్యంగా గడపడానికి సమగ్ర ఆరోగ్య మరియు శ్రేయస్సు మద్దతును అందిస్తోంది. నేటి వృద్ధాప్యం మందగమనంగా కాకుండా చురుకుదనం, సామాజిక అనుబంధం, శారీరక మానసిక సమతుల్యతగా నిర్వచించబడుతున్న నేపథ్యంలో, ఈ వేదిక ద్వారా వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, దీర్ఘకాలిక వ్యాధుల సంరక్షణ, వ్యాయామం, ఆహార మార్గదర్శకత, భావోద్వేగ సహాయం వంటి అన్ని అవసరాలు ఒకేచోట విశ్వసనీయంగా లభిస్తున్నాయి. వృద్ధుల వివిధ సేవల కోసం వివిధచోట వెతకాల్సిన అవసరం లేకుండా, వారి అవసరాలను అర్థం చేసుకునే భాగస్వామిగా సహాయంతో ఆత్మవిశ్వాసంగా, స్వతంత్రంగా జీవించేలా ఈ వ్యవస్థ తోడ్పడుతోంది. స్థాపకులు మీనాక్షి మీనన్ పేర్కొన్నట్లుగా, ప్రతి వృద్ధుడి శ్రేయస్సు ముఖ్యమని, వృద్ధాప్య ప్రయాణంలోని ప్రతి దశలో తమతో కలిసి నడవడమే జెన్ ఎస్ లైఫ్ లక్ష్యమని ఈ ప్రయత్నం స్పష్టంగా తెలియజేస్తోంది.

## హైదరాబాద్‌లో నెక్స్ట్ రెండో దుకాణం ఘన ప్రారంభం



బ్రిటిష్‌కు చెందిన ప్రసిద్ధ ఫ్యాషన్ బ్రాండ్ నెక్స్ట్ భారతదేశంలో తన రెండో ప్రత్యేక దుకాణాన్ని హైదరాబాద్‌లోని శరత్ సిటీ మాల్‌లో ప్రారంభించింది. పుణెలో తొలి దుకాణం ప్రారంభమైన వెంటనే ఈ విస్తరణ జరగడం ద్వారా భారత మార్కెట్‌పై నెక్స్ట్ దీర్ఘకాలిక నమ్మకాన్ని చాటుతోంది. దాదాపు పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ దుకాణం పురుషులు, మహిళలు, పిల్లల కోసం అంతర్జాతీయ స్థాయి దుస్తుల సమాహారాన్ని ఒకేచోట అందిస్తూ బ్రిటిష్ శైలి, నాణ్యత, ఆధునికతను ప్రతిబింబిస్తోంది. భారతదేశంలో బ్రాండ్ విస్తరణకు సహకరిస్తున్న భాగస్వామ్య సంస్థ మద్దతుతో ఈ దుకాణం ఆన్‌లైన్‌తో పాటు ప్రత్యక్ష కొనుగోలు అనుభవాన్ని మరింత బలపరుస్తోంది. ఫ్యాషన్‌కు ప్రాధాన్యత ఇచ్చే హైదరాబాద్ వినియోగదారులకు ప్రపంచ స్థాయి కొనుగోలు అనుభూతిని అందించడమే లక్ష్యంగా నెక్స్ట్ ఈ అడుగు వేసింది. భవిష్యత్తులో ఢిల్లీ, ముంబయి, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోనూ కొత్త దుకాణాలు ప్రారంభించి భారతదేశంలో తన ఉనికిని మరింత విస్తరించాలనే సంకల్పాన్ని ఈ ప్రారంభం స్పష్టంగా చూపిస్తోంది.

## ఇన్‌స్టాగ్రామ్‌లో దేశాన్ని కట్టిపడేసిన రెండువేల ఇరవై ఐదు క్షణాలు




రెండువేల ఇరవై ఐదు సంవత్సరం భారతీయ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించిన ఏడాదిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. క్రికెట్ దేశ భావోద్వేగాలకు కేంద్రబిందువుగా నిలిచి, ఛాంపియన్స్ ట్రోఫీ విజయం, అభిమానుల ఉత్సాహం, ప్రముఖ ఆటగాళ్ల భావోద్వేగ క్షణాలు ప్రజలను ఒక్కతాటిపై తెచ్చాయి. అదే సమయంలో భారతీయ కళా సంస్కృతి అంతర్జాతీయ వేదికలపై వెలుగులోకి రావడం, ఫ్యాషన్ సంగీత రంగాల్లో దేశీ ముద్ర కనిపించడం గర్వకారణంగా మారింది. గత జ్ఞాపకాలను తలపించే చిత్రాలు, పాటలు, పాత్రలు యువతను ఆకర్షిస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక ధోరణిగా నిలిచాయి. సాధారణ వ్యక్తుల అనుకోని క్షణాలు, సరదా మాటలు, వినూత్న ప్రతిభ దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రోజువారీ జీవితంలోని చిన్న సంఘటనలు, సరదా ధోరణులు, వినోదాత్మక దృశ్యాలు కోట్లాది మందిని నిరంతరం స్క్రోలింగ్ చేయిస్తూ ఈ ఏడాది డిజిటల్ సంస్కృతిని నిర్వచించాయి. మొత్తంగా, ఈ సంవత్సరం ఇన్‌స్టాగ్రామ్ భారతీయుల భావాలు, అభిరుచులు, ఆశయాలను ప్రతిబింబించే అద్దంలా మారింది.

## మిర్చి రైతులకు శాస్త్రీయ సాగు మార్గదర్శకత అందించిన ఐపిఎల్



ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మిర్చి సాగు చేసే రైతులు పెరుగుతున్న ఖర్చులు, దిగుబడి సమస్యలు, మార్కెట్ అనిశ్చితులతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పురుగుమందుల ఇండియా లిమిటెడ్ సంస్థ శాస్త్రీయ సాగు పరిష్కారాలపై అవగాహన కల్పించేందుకు సమగ్ర పంట సంరక్షణ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో రైతుల సాధారణ సాగు పొలాల పక్కనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన పొలాల్లో శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సాగు చేసి, రెండు విధానాల మధ్య తేడాను రైతులకు ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. దీనివల్ల పంట ఆరోగ్యం మెరుగుపడటం, పూలు మరియు కాయల ఏర్పాటులో వృద్ధి, పురుగుల నియంత్రణలో స్పష్టమైన ఫలితాలు రైతులు స్వయంగా గమనిస్తున్నారు. ఈ శాస్త్రీయ విధానాన్ని అనుసరించడంతో రైతుల సాగు ఖర్చులు పది నుంచి పదిహేను శాతం వరకు తగ్గి, ఉత్పాదకత సుమారు పది శాతం పెరుగుతుందని ప్రాథమిక ఫలితాలు వెల్లడించాయి. సరైన దశలో, సరైన మోతాదులో, సరైన విధానంలో పంట సంరక్షణ చేయడం వల్లే ఈ మార్పు సాధ్యమవుతుందని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. రైతులతో క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తూ వారి జీవనోపాధిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు సంస్థ ముందుకు సాగుతోంది.

# స్టాక్ సూచీలు నష్టాలతో ప్రారంభం, ఫ్లాట్ ముగింపు



దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రతికూల అంతర్జాతీయ సంకేతాలతో నష్టాల తో ప్రారంభమయ్యాయి. ఉదయం సూచీలు ఆరంభ నష్టంలో ఉండగా, తర్వాత కొంత కోలుకున్నాయి. ఆటోమొబైల్ మరియు ఫైనాన్షియల్ రంగ స్టాక్స్‌లో అమ్మకాలు అధికంగా ఉండగా, ఐటీ మరియు ఎఫ్ఎంసీజీ రంగ స్టాక్స్ సూచీలను నిలబెట్టాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర తగ్గుముఖం పట్టడం కూడా దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపింది.

సెన్సెక్స్ సూచీ ఉదయం 84,891.75 పాయింట్ల వద్ద ప్రారంభమై కనిష్ఠంగా 84,840.32 పాయింట్లకు చేరింది. రోజును 85,213.36 పాయింట్ల వద్ద 54.30 పాయింట్ల నష్టంతో ఫ్లాట్‌గా ముగించింది. నిఫ్టీ సూచీ కూడా 19.65 పాయింట్ల నష్టంతో 26,027.30 వద్ద స్థిరపడింది. రూపాయి విలువ డాలర్‌కి 90.74 వద్ద ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టాలను నమోదు చేశాయి. ఇతర వైపు, హిందుస్తాన్ యూనిలీవర్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. ఈ రకమైన భిన్న ప్రవర్తన సూచీలు సుమారుగా ఫ్లాట్ ముగింపుకు కారణమైంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బారెల్‌కు 61 డాలర్ల వద్ద ఉంది. బంగారం ధర 4344 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఈ వాణిజ్య పరిస్థితులు, అంతర్జాతీయ సూచీలు, మరియు స్థానిక ఫైనాన్షియల్ షేర్ల ప్రవర్తనల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్‌ను నష్టాలతో ప్రారంభం చేసి, కొంత కోలికొని ఫ్లాట్‌గా ముగింపుకు దారితీసింది.

# భారత వినియోగదారులు అత్యంత ఆశావహంగా ఉన్నారు




భారత వినియోగదారులు 2026 ప్రారంభంలో అద్భుతమైన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. గ్లోబల్ కన్స్యూమర్ రాడార్ రిపోర్ట్ ప్రకారం, భారత మార్కెట్‌లో నికర ఆశావహత ం27%, కేవలం చైనాకు మాత్రమే తర్వాత. 60 శాతం మంది వినియోగదారులు ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉంటాయని ఆశిస్తున్నారు, కేవలం 1/3వరు మాత్రమే నిరుద్యోగం పెరగడం లేదా ఆర్థిక మాంద్యం భయపడుతున్నారు.

ఇంటర్‌క్యాటగరీస్‌లో ఖర్చులు పెరుగుతాయని 60 శాతం మంది భావిస్తున్నారు, ముఖ్యంగా ఆటోమొబైల్స్ మరియు మొబైల్ పరికరాలలో. ఈ ఖర్చు పెరుగుదలలో ప్రధాన కారణం ద్రవ్యోల్బణం, 69 శాతం మంది ఎక్కువ ఖర్చు చేయాలని అనుకుంటున్నవారిలో ఇది అవసరాలు మరియు లగ్జరీ ఉత్పత్తుల ధర పెరుగుదల వల్ల అని తెలిపారు.

భారత వినియోగదారులు జెనరేటివ్ ఏఐ (జెన్ ఏఐ) సాధనాలను షాపింగ్ కోసం ప్రపంచంలోనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 64 శాతం మంది వినియోగదారులు ఉత్పత్తులు మరియు బ్రాండ్ల నిర్ణయాల్లో జెన్ ఏఐ ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు, ఇది పని కోసం ఉపయోగించే రేటు కంటే ఎక్కువ. ఈ టెక్నాలజీ వినియోగం, వినియోగదారుల డిజిటల్ మార్గదర్శకత, మరియు వ్యక్తిగత ప్రాధాన్యతలను అనుసరించి, మార్కెట్లలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోంది.

సుస్థిరతపై భారత వినియోగదారులు అధిక దృష్టి పెట్టారు, కానీ ప్రాక్టికల్‌లో తక్కువ ఖర్చు చేస్తున్నారు. 57 శాతం మంది కొత్త బ్రాండ్లను ప్రయత్నించడానికి సిద్ధంగా ఉన్నా, 84 శాతం వారు సాధారణంగా పాత బ్రాండ్లను కొనుగోలు చేస్తారు. ఇది బ్రాండ్లకు వినియోగదారుల ఎంపికలను ప్రభావితం చేయడానికి, కొనుగోలు నమూనాలను మార్చడానికి పెద్ద అవకాశం ఇస్తుంది. భారత వినియోగదారుల ఈ ఆశావహత మరియు ఖర్చు ఉత్సాహం దేశాన్ని భవిష్యత్తులో శక్తివంతమైన వినియోగ మార్కెట్‌గా నిలుపుతుంది.

# గెలాక్సీ ట్విన్ 360 యువతకు విప్లవాత్మక వైద్య బీమా




గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ భారత్‌లో 18%–%45 ఏళ్ల యువత కోసం 'గెలాక్సీ ట్విన్ 360' అనే తొలి ఐపిడింఓపిడి వైద్య బీమా ప్రణాళికను ప్రారంభించింది. ఈ ప్రణాళిక మూడు ప్లాన్స్ కోర్, మ్యాక్స్ మరియు అల్ట్రాతో అందుబాటులో ఉంటాయి, వీటిలో ఆసుపత్రి భద్రత (ఐపిడి), అత్యధిక విలువ గల అవుట్‌పేషెంట్ (ఓపిడి) లాభాలు మరియు వెల్‌నెస్ సర్వీసులు కలిగాయి. యువతలు మొదటి ఏడాదిలోనే పాలసీలను రద్దు చేయడం సాధారణం, ఎందుకంటే ఆసుపత్రిలో చేరే సందర్భాలు అరుదు, కానీ ఓపిడి లాభాల ద్వారా వారికీ ప్రతి ఏడాది ప్రత్యక్ష ప్రయోజనం లభిస్తుంది.

ఈ ప్రణాళికలో ఓపిడి లాభాలు ప్రీమియం సమానంగా లభిస్తాయి, ఇది వైద్య ఖర్చులు, టెలికన్సల్టేషన్, డాక్టర్ కన్సల్టేషన్లు, ఔషధాలు, దంత, కంటి పరీక్షలు, వ్యాక్సినేషన్లు, ఫిజియోథెరపీ, మానసిక ఆరోగ్యం, ఆహారం మరియు వార్షిక హెల్త్ చెక్-అప్‌లను కవర్ చేస్తుంది. దీని ద్వారా పాలసీ హోల్డర్లు ప్రతీ రోజు బీమా ద్వారా లాభం పొందగలరు.

ఐపిడి కవర్‌లో 7.5 నుండి 35 లక్షల రూపాయల వరకూ బీమా, ఏ రూమ్‌లోనైనా భద్రత, ఆయుష్, బారియాట్రిక్ సర్జరీ, అవయవ మార్పిడి, డెలివరీ బెనిఫిట్, న్యూ బోర్న్ కవర్, ఆటోమేటిక్ రీస్టోరేషన్, 71 ఖర్చులను కలిగి ఉంటుంది. ప్రీమియం చెల్లింపు నెలవారీ, త్రైమాసిక, ఆరు నెలల లేదా వార్షికంగా చేయవచ్చుబీ 15% వరకు దీర్ఘకాలిక డిస్కౌంట్, 5% ఆన్‌లైన్ డిస్కౌంట్, మరియు 20% రీన్యువల్ డిస్కౌంట్ పొందవచ్చు.

గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ మొదటి సంవత్సరం లోనే 15,000 ఏజెంట్ల నెట్‌వర్క్ ద్వారా 3.47 లక్షల జీవులను కవర్ చేసింది. గెలాక్సీ ప్రామిస్ మరియు గెలాక్సీ మార్వెల్ వంటి ఇతర ప్రణాళికలతో కంపెనీ దేశవ్యాప్తంగా సులభమైన, సాంకేతిక ఆధారిత, సౌకర్యవంతమైన వైద్య బీమా అందించే లక్ష్యంతో '2047 నాటికి అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్' అనే జాతీయ దృక్పథాన్ని మద్దతు ఇస్తోంది.

# ఆరోబే హైబ్రిడ్ తయారీని హెచ్‌సిఎల్‌టెక్ తో మెరుగుపరుస్తుంది




ఆరోబే టెక్నాలజీస్ మరియు హెచ్‌సిఎల్‌టెక్ తమ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ భాగస్వామ్యాన్ని విస్తరించారు, ఇది ఆరోబే యొక్క గ్లోబల్ వృద్ధి వ్యూహానికి మద్దతుగా పనిచేస్తుంది. విస్తరించిన భాగస్వామ్యం ద్వారా హెచ్‌సిఎల్‌టెక్ స్వీడన్ మరియు చైనాలో ఎస్‌ఏపీ, సిమెన్స్ టీమ్‌సెంటర్ పిఎల్‌ఎం సాఫ్ట్‌వేర్, మరియు ఇంటిగ్రేషన్ సర్వీసుల నిర్వహణలో ఆరోబేకు నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తుంది. ఈ విధంగా తయారీ మరియు ఇంజనీరింగ్ ఫంక్షన్లలో ఖర్చు సామర్థ్యం, ఆపరేషనల్ ప్రతిరోధకత మరియు డిజిటల్ ఇన్నోవేషన్ పెరుగుతుంది, ముఖ్యంగా హెచ్‌సిఎల్‌టెక్ యొక్క ఏఐ ఫోర్స్ ప్లాట్‌ఫారమ్ ద్వారా.

ఈ భాగస్వామ్యం ఎస్‌ఏపీ ఆపరేషన్లు, ఇంజనీరింగ్ సిస్టమ్స్, ఇంటిగ్రేషన్ సర్వీసులు, మైన్‌ఫ్రేమ్ వాతావరణాలు వంటి ప్రధాన వ్యాపార ఫంక్షన్లను కవర్ చేస్తుంది. ఇది గ్లోబల్ స్థాయిలో సక్రమమైన, సమర్థవంతమైన, అంతర్మిళిత కార్యకలాపాలను సాధించడంలో ఆరోబే లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది.

ఆరోబే డిజిటల్ స్వీడన్ హెడ్ హెన్‌రిక్ ఏగర్ట్ ప్రకారం, "హెచ్‌సిఎల్‌టెక్ తో విస్తరించిన భాగస్వామ్యం, వినియోగదారులకు విలువ కల్పించడం, ఆపరేషనల్ సమర్థత, ఇన్నోవేషన్ విషయంలో మన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది."

హెచ్‌సిఎల్‌టెక్ గ్లోబల్ హెడ్ మోబిలిటీ పంకజ్ టాగ్రా మాట్లాడుతూ, "ఈ భాగస్వామ్యం మేము ఆటోమోటివ్ డొమైన్‌లో కలిగిన సామర్థ్యాలను చూపిస్తుంది, డిజిటల్-ఫస్ట్ పరిష్కారాలను అందించడం ద్వారా క్లయింట్లను పరిశ్రమలో ముందంజలో ఉంచుతుంది."

ఈ భాగస్వామ్యం యూరోపియన్ ఆటోమోటివ్ మార్కెట్లో హెచ్‌సిఎల్‌టెక్ ప్రస్తుతస్థానాన్ని పెంచుతుంది, ముఖ్యంగా ఎస్‌ఏపీ ఆధారిత కార్యక్రమాల్లో. ఏఐ ఫోర్స్ ప్లాట్‌ఫారమ్ ద్వారా డిజిటల్ ఎకోసిస్టమ్స్ పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించి, తయారీ, ఇంజనీరింగ్ మరియు ఇన్నోవేషన్ రంగంలో ఆరోబేను ముందుకు నడిపిస్తుంది.

# విక్యూబ్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లో బిగ్ బాస్ టేస్టీ తేజ




విక్యూబ్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 100కి పైగా విద్యార్థులను ప్రశంసిస్తూ ఘనమైన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, వారి కృషిని విక్యూబ్ యాజమాన్యం ప్రశంసించింది. ఈ కార్యక్రమానికి వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు, విద్యావేత్తలు, శిక్షణ నిపుణులు అయిన ఆకెళ్ల రాఘవేంద్ర, మోటివేషనల్ స్పీకర్స్ కృష్ణ చైతన్య, లోకేష్ అరకల, వంశీ, కుసుమ్ గంజి, బోరబండ చిన్న, బిగ్ బాస్ ఫేమ్ టేస్టీ తేజ, యూట్యూబర్ వన్య రాజ్, సునీల్ సుబ్రహ్మణ్యం వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ ఎక్సెలెన్స్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో విక్యూబ్ శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థల్లో ఉద్యోగాలు సాధించి విశేష విజయాలు సాధించారు. ఇందులో కొందరు విద్యార్థులు వార్షికంగా రూ.20 లక్షలు, రూ.18 లక్షలు, రూ.12.5 లక్షలు వంటి అత్యున్నత ప్యాకేజీలతో ఉద్యోగాలు పొందగా, మరికొందరు రూ.9 లక్షలు, రూ.8 లక్షలు, రూ.6.5 లక్షలు, రూ.6 లక్షలు వార్షిక వేతన ప్యాకేజీలతో తమ కెరీర్‌ను ప్రారంభించారు. ఈ విజయాలు విద్యార్థుల నిరంతర కృషి, నైపుణ్యాల అభివృద్ధి మరియు వీస్యూబ్ అందించిన పరిశ్రమకు అనుగుణమైన శిక్షణకు నిదర్శనంగా నిలిచాయి.

# జియో క్రెడిట్ కొత్త ఏఐ ఆధారిత ప్రచారం ప్రారంభించింది




జియో క్రెడిట్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ ప్రచారం చహర్ బడే సప్న్ కే పీచే ప్రారంభించింది, ఇది ప్రతి భారతీయుడి గొప్ప కలల వెనుక ఉన్న అంబిషన్‌ను గౌరవిస్తుంది. ఈ ప్రచారం ప్రత్యేకంగా ఏఐ ఆధారిత బ్రాండ్ ఫిల్మ్ ద్వారా ప్రతిభావంతమైన విజువల్ స్టోరీటెల్లింగ్ ద్వారా కలల సాధనపై ప్రత్యేక దృష్టిని చూపిస్తుంది. ఫిల్మ్‌లో మొదటి ఇల్లు కొనుగోలు చేయడం, స్వంత బేకరీ ప్రారంభించడం, అబ్బాయికి అంతర్జాతీయ విద్య సాధించడం వంటి కథల ద్వారా వ్యక్తిగత అభివృద్ధి మరియు ప్రగతి ప్రతిఫలిస్తుంది.

ప్రచారం డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, సోషల్ మీడియా, ప్రింట్, రేడియో మరియు అవుట్‌డోర్ మీడియాలో విస్తృతంగా నిర్వహించబడుతుంది. జియో క్రెడిట్ వినియోగదారుల అవసరాలను కేంద్రంగా పెట్టి, హోం లోన్స్, లోన్ అగెయిన్స్ ప్రాపర్టీ, లోన్ అగెయిన్స్ సెక్యూరిటీ, కార్పొరేట్ లెండింగ్ వంటి వివిధ రుణ పరిష్కారాలను సులభంగా అందిస్తుంది. ఈ సేవలు జియోఫైనాన్స్ యాప్, వెబ్‌సైట్ మరియు భాగస్వామి చానెల్‌ల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి.

ఏఐ సాంకేతికత ద్వారా ఈ ప్రచారం విజువల్ కథనం రూపొందించడం జియో క్రెడిట్ యొక్క డిజిటల్ సామర్థ్యాలను మరింత బలపరుస్తుంది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా వినియోగదారులు పూర్తిగా ఆన్‌లైన్ అనుభవాన్ని పొందగలరు, లోన్ ఆన్‌బోర్డింగ్ నుండి సేవల వరకు, రియల్-టైమ్ వెరిఫికేషన్, డేటా ఆధారిత ఆమోదాలు మరియు త్వరిత పంపిణీ వంటివి అందుబాటులో ఉంటాయి. ఏఐ ఆధారిత కస్టమర్ సపోర్ట్ బాట్ వినియోగదారులకు వేగవంతమైన మరియు పూర్తిగా డిజిటల్ సేవలను అందిస్తుంది, దీని ద్వారా సహజ భాషా ప్రాసెసింగ్ మరియు జనరేటివ్ ఏఐ ఉపయోగం ద్వారా సహాయం చేయబడుతుంది.

కుసల్ రాయ్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ, జియో క్రెడిట్ లిమిటెడ్, ఈ ప్రచారం ద్వారా వినియోగదారులకు సౌకర్యవంతమైన, సులభమైన మరియు ప్రజాస్వామ్య రుణ అనుభవాన్ని అందించడంలో ఏఐ ఆధారిత నూతన పరిష్కారాల పట్ల సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రకటించారు. తెలివైన ఆటోమేషన్ మరియు వినియోగదారుల లోతైన అర్థాన్ని కలపడం ద్వారా, జియో క్రెడిట్ రుణ రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తోంది, ఇది వేగవంతమైన, సమర్థవంతమైన మరియు వినియోగదారులను సుస్థిరంగా శక్తివంతం చేసే విధానంగా ఉంటుంది.

# శ్రావణి హాస్పిటల్స్ 'గిఫ్ట్ ఆఫ్ హెల్త్ -సర్జికల్ మిషన్ 2025'




పేద వారి కోసం ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం "గిఫ్ట్ ఆఫ్ హెల్త్ – సర్జికల్ మిషన్ 2025"ను ప్రకటించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేని రోగులకు సైతం నాణ్యమైన శస్త్ర చికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించామని సంస్థ ఫౌండర్ , సీఈఓ శ్రావణి చెట్టుపల్లి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ అనేది ఎప్పుడూ కష్టతరమైన ఎంపికల భారం కాకూడదని అన్నారు. "శ్రావణి హాస్పిటల్స్‌లో, ఆర్థిక పరిమితుల కారణంగా ఏ ఒక్క రోగి కూడా తమ జీవితాన్ని మార్చే శస్త్ర చికిత్సను వాయిదా వేసుకోకూడదని తెలిపారు. రాబోయే వారాల్లో కూడా "గిఫ్ట్ ఆఫ్ హెల్త్ – సర్జికల్ మిషన్ ను కొనసాగిస్తామన్నారు. రోగులకు సరైన సమయంలో, సముచితమైన శస్త్ర చికిత్స అందించేలా, వారిని జాగ్రత్తగా చూసుకుంటామన్నారు. దీని ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలే కాకుండా, వారికి గౌరవం, సంరక్షణ, తిరిగి కొత్త ఆశను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యూరో, స్పైన్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.వి. రాజు, ఆసుపత్రి వైద్యులు, వివిధ వర్గాల వారు పాల్గొన్నారు.

## మ్యాక్సివిజన్ సోమాజిగూడలో అధునాతన రెటినా చిత్రీకరణ సాంకేతికత




హైదరాబాద్‌లోని మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రుల సోమాజిగూడ కేంద్రం అత్యాధునిక వైడ్‌ఫీల్డ్ రెటినా చిత్రీకరణ వ్యవస్థను ప్రవేశపెట్టి కంటి వైద్య నిర్ధారణలో తన సాంకేతిక ఆధిక్యతను మరింత బలోపేతం చేసింది. సాధారణ రెటినా కెమెరాలతో పోలిస్తే విస్తృతమైన రెటినా దృశ్యాన్ని అందించే ఈ వ్యవస్థ ప్రారంభ దశలోనే గాయాలు, క్షీణతలు, రక్తనాళాల మార్పులను గుర్తించడంలో వైద్యులకు కీలకంగా సహాయపడుతోంది. మధుమేహ సంబంధిత రెటినా సమస్యలు, గ్లాకోమా, రెటినా చీలికలు వంటి వ్యాధులు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాంకేతికత వేగవంతమైన, ఖచ్చితమైన పరీక్షలకు మార్గం సుగమం చేస్తోంది. కంటి బొట్లు వేయకుండానే పరీక్షలు చేయగలగడం వల్ల సమయం కొరత ఉన్న రోగులకు సులభతరం కాగా, స్పష్టమైన చిత్రాలు అనుసరణ చికిత్సకు ఉపయోగపడుతున్నాయి. నవీన సాంకేతికతతో ఖచ్చితమైన, వ్యక్తిగతీకృత కంటి సంరక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రం దేశంలోనే అగ్రశ్రేణి రెటినా నిర్ధారణ కేంద్రంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది.

## మహీంద్రా ఎక్స్‌యూవీ సెవెన్ ఎక్స్ ఓ ప్రీ బుకింగ్స్ ప్రారంభం




భారతదేశంలో ప్రముఖ ఎస్‌యూవీ తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా తన ప్రీమియం, ఆధునిక సాంకేతికతలతో కూడిన కొత్త ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ సెవెన్ ఎక్స్ ఓకు ప్రీ బుకింగ్స్‌ను డిసెంబర్ పదిహేనున మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వినియోగదారులు ఇరవై ఒక్క వేల రూపాయల ముందస్తు చెల్లింపుతో ఈ వాహనాన్ని బుక్ చేసుకుని ప్రారంభ డెలివరీ క్రమంలో తమ స్థానం పొందవచ్చు. ప్రీ బుకింగ్ సమయంలో ఇష్టమైన డీలర్‌షిప్, ఇంధన రకం మరియు గేర్ వ్యవస్థను ఎంపిక చేసుకునే సౌకర్యం కల్పించబడింది. పెట్రోల్ మరియు డీజిల్ ఎంపికలతో పాటు మాన్యువల్, ఆటోమేటిక్ గేర్ వ్యవస్థల్లో ఈ వాహనం అందుబాటులోకి రానుంది. దేశవ్యాప్తంగా ఉన్న మహీంద్రా డీలర్‌షిప్‌లు మరియు సంస్థ ఆన్‌లైన్ వేదికల ద్వారా ఈ ప్రీ బుకింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

## విజయవాడ ఆర్‌టీఓలో డ్రైవర్ అవగాహన కేంద్రం ప్రారంభం



రోడ్డు భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో డియాజియో ఇండియా, భారత్కేర్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖ సంయుక్తంగా విజయవాడ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో డ్రైవర్ సెన్సిటైజేషన్ ట్యాబ్ ల్యాబ్‌ను ప్రారంభించాయి. 'తప్పు దారి' కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో కొత్త డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తుదారులకు తప్పనిసరిగా నలభై ఐదు నిమిషాల శిక్షణ అందించబడుతుంది. డిజిటల్ సాంకేతికత ఆధారంగా రూపొందించిన ఈ శిక్షణలో వాస్తవ జీవిత పరిస్థితులను అనుకరించే దృశ్యాల ద్వారా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలను స్పష్టంగా తెలియజేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లలో ప్రవర్తనా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని నాలుగు రవాణా కార్యాలయాల్లో ఈ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. రెండువేల ముప్పై నాటికి పది లక్షల మందిలో మద్యం సేవించి వాహనం నడపరాదనే అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో డియాజియో ఇండియా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ప్రభుత్వ మద్దతుతో, సాంకేతిక శిక్షణ ద్వారా రహదారులను మరింత సురక్షితంగా మార్చడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించనుంది.

## హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్‌లో 11 స్క్రీన్ సూపర్‌ప్లెక్స్



హైదరాబాద్‌లోని సైబరాబాద్ ఇనార్బిట్ మాల్‌లో పివిఆర్ ఐనాక్స్ తన సూపర్‌ప్లెక్స్‌ను విస్తరించి 11 స్క్రీన్‌లతో 1368 సీట్లను అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా ఐదు స్క్రీన్‌లు చేరడంతో సీటింగ్, సౌకర్యం, స్పష్టత కలిగిన మూడు ప్రీమియం ఫార్మాట్స్ ం లక్స్, పిఎక్స్‌ఎల్, 4డిఎక్స్ లభ్యమవుతున్నాయి. పిఎక్స్‌ఎల్ స్క్రీన్ 55 అడుగుల వెడల్పుతో డాల్బీ అట్మోస్ సౌండ్, ఆర్‌జిబి లేజర్ ప్రొజెక్షన్ మరియు రీక్లైనర్ సీట్లను కలిగివుంటుంది. లక్స్ స్క్రీన్లు సౌకర్యవంతమైన సీట్లు, హోం-కిచెన్ మెనూ, 4డిఎక్స్ స్క్రీన్‌లో మోషన్ సీట్స్, విండ్, ఫాగ్, వాటర్, స్నో ఇఎఫెక్ట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫాయర్‌లో యూత్ ఫ్రెండ్లీ డిజైన్, లౌంజ్‌లో కూరేటెడ్ ఫర్నిచర్ మరియు విశ్రాంతి స్థలాలు కల్పించబడ్డాయి. ఈ విస్తరణతో పివిఆర్ ఐనాక్స్ హైదరాబాద్‌లో తన ప్రీమియం సినిమా అనుభవాన్ని మరింత బలోపేతం చేసింది.

## పసుపు విలువ గొలుసు బలోపేతానికి హైదరాబాద్‌లో సీఐఐ సదస్సు




భారత పరిశ్రమల సమాఖ్య తెలంగాణ విభాగం జాతీయ పసుపు మండలితో కలిసి హైదరాబాద్‌లో పసుపు విలువ గొలుసు సదస్సును నిర్వహించనుంది. వికసిత్ భారత్ రెండువేల నలభై ఏడు లక్ష్యంగా పసుపులో ఆవిష్కరణలు, అవకాశాలపై చర్చించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం. పసుపు సాగు నుంచి ప్రాసెసింగ్, విలువ జోడింపు, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతులు, నవీన సాంకేతికతలు వరకు అన్ని అంశాలపై విధాన నిర్ణేతలు, పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, వ్యాపారవేత్తలు కలిసి లోతైన చర్చలు జరుపనున్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించనున్న ఈ సమావేశంలో జాతీయ పసుపు మండలి, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పరిశోధనా సంస్థలు, ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని భవిష్యత్ దిశను నిర్దేశించనున్నారు. పసుపు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, గ్లోబల్ మార్కెట్లో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపడం, రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ సదస్సు కీలక వేదికగా నిలవనుంది.

## చెన్నై నేవీ హాఫ్ మథాన్ 2025 విజయవంతం




చెన్నైలో ప్రథమ సారిగా జరిగిన చెన్నై నేవీ హాఫ్ మథాన్ 2025లో 8,000కు పైగా పరుగుతీర్చినవారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రధాన స్పాన్సర్‌గా నిర్వహించబడింది. 21.1 కిమీ హాఫ్ మథాన్, 10 కిమీ రన్, 5 కిమీ ఫన్ రన్ వంటి విభాగాలతో పాటు ఆరోగ్యం, ఫిట్‌నెస్, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, మాదక ద్రవ్య రహిత భారత్ వంటి సామాజిక కారణాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు కూడా ది600 మంది చురుకుగా పాల్గొని ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ మథాన్ ద్వారా చెన్నై నగరం రన్నింగ్, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలపై తన ప్రేమను మళ్ళీ చూపింది.

## గెలాక్సీ జడ్ ట్రైఫోల్డ్ ఫోన్లలో విప్లవాత్మకం




సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్త గెలాక్సీ జడ్ ట్రైఫోల్డ్ ఫోను ప్రకటించింది, ఇది మల్టీ-ఫోల్డింగ్ డిజైన్‌తో ఫోన్లలో అత్యాధునిక సాంకేతికతను ప్రతిఫలింపజేస్తుంది. 10 అంగుళాల పెద్ద తెర, స్లిమ్ ప్రొఫైల్, అధిక సామర్థ్యం కలిగిన 200 మెగాపిక్సెల్ కెమెరా, 5,600 ఏమ్ఏహెచ్ బ్యాటరీ, 45 వా ఫాస్ట్ ఛార్జింగ్, రెండు వేర్వేరు హింగ్లతో బలమైన ఫోల్డింగ్ వ్యవస్థ, కొత్త మల్టీ-విండో మల్టీటాస్కింగ్ ఫీచర్లు, సామ్‌సంగ్ డెక్స్ మరియు ఏఐ ఆధారిత సౌకర్యాలతో ఫోన్ పనితీరు, సృజనాత్మకత, మరియు వినోదంలో విప్లవాత్మక అనుభవాన్ని అందిస్తుంది. చిన్నతనం మరియు సౌలభ్యాన్ని కలిగి, ఈ ఫోన్ వినియోగదారుల కోసం పరిపూర్ణ మల్టీటాస్కింగ్, చిత్రలేఖన, డాక్యుమెంట్ సమీక్ష, వీడియో వీక్షణ, మరియు వర్చువల్ వర్క్‌స్టేషన్ సౌకర్యాలను అందిస్తుంది, అందుచేత ఇది ఆధునిక ఫోన్లలో అగ్రగామి మల్టీఫంక్షనల్ పరిష్కారం అవుతోంది.

# హిమాలయాల్లో న్యూక్లియర్ డివైజ్ మిస్సింగ్?

- నెహ్రూ, ఇందిర చేసిన తప్పువల్లే గంగా నదికి తీవ్ర ముప్పు
- చైనా అణుకార్యక్రమంపై నిఘా కోసం అమెరికా యత్నం

న్యూఢిల్లీ : హిమాలయాల్లోని నందాదేవి పర్వత శిఖరంపై దాదాపు 60 ఏళ్ల క్రితం అమెరికా వదిలి వెళ్లిన అణుధార్మిక పరికరం(న్యూక్లియర్? డివైజ్)పై నేడు భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఒక వేళ ఈ అణుపరికరం దెబ్బతింటే గంగానదికి, దాని పరీవాహక ప్రాంతానికి తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల బీజేపీ ఎంపీ నిషికాంత్? దూబే చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుతో ఇదంతా వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఆ న్యూక్లియర్? డివైజ్ ఏంటి? దాని వల్ల నిజంగా పెను ముప్పు వాటిల్లే అవకాశం ఉందా? ఈ డివైజ్? విషయంలో జవహర్?లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ చేసిన తప్పేంటి? దీని వెనుకున్న ఆ నిగూఢ రహస్యం ఏమిటి?

1960ల్లో ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో చైనా పెద్ద ఎత్తున అణుకార్యక్రమాలు చేపట్టింది. దీనితో భారత్?, ఆమెరికాలు అప్రమత్తమయ్యాయి. చైనాపై నిఘా పెట్టేందుకు అమెరికాకు చెందిన సీఐఏ, భారత్?కు చెందిన ఇంటెలిజెన్స్? బ్యూరోలు కలిసికట్టుగా ఓ కోవర్ట్? ఆపరేషన్ చేపట్టాయి. అందులో భాగంగా భారత్?లోని రెండో అత్యంత ఎత్తైన నందాదేవి పర్వత శిఖరంపై ఒక న్యూక్లియర్ డివైజ్?ను ఏర్పాటు చేశాయి. ఈ అణు పరికరం రేడియో ఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్? (ఆర్?టీజీ) ఆధారంగా పనిచేస్తుంది. దీనికి పెద్ద మొత్తంలో ప్లూటోనియం అవసరం అవుతుంది. ఎందుకంటే చైనా క్షిపణి, అణు పరీక్షలపై నిఘా ఉంటే సెన్సార్లకు ఇదే శక్తిని ఇస్తుంది.

అయితే కొంత కాలానికి అమెరికా ఈ కోవర్ట్ ఆపరేషన్? నుంచి తప్పుకుంది. కానీ ఆ న్యూక్లియర్? డివైజ్?ను నందాదేవి పర్వత శిఖరంపైనే వదిలేసి వెళ్లిపోయింది. అయితే ఇది చాలా ప్రమాదకరమైన పరికరం అని, దీని వల్ల గంగానదికి తీవ్ర ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఎక్స్? వేదికగా ఓ పోస్టు పెట్టారు. అక్కడితో ఆగకుండా మాజీ ప్రధానులు జవహర్? లాల్? నెహ్రూ, ఇందిరా గాంధీలను దీనికి బాధ్యులను చేస్తూ, తీవ్ర విమర్శలు చేశారు. నెహ్రూ, ఇందిర గాంధీతోపాటు రాహుల్ గాంధీ విదేశీ శక్తులకు లొంగిపోయి, దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని ఆరోపించారు.

వాస్తవానికి అమెరికా ఈ కోవర్ట్ ఆపరేషన్? నుంచి తప్పుకున్న తరువాత, ఆ అణు పరికరాన్ని అలానే వదిలేసింది. కొంతకాలం? తర్వాత అక్కడకు వెళ్లిన అధికారులకు ఎంత వెతికినా ఆ పరికరం కనిపించలేదట! దీనితో హిమపాతం వల్ల మంచులో కూరుకుపోవడమో, లేదా జారిపోవడమో జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి.

అమెరికా ఏర్పాటు చేసిన ఆ పరికరం 'రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్? జనరేటర్?'. ఇది రేడియోధార్మిక పదార్థం నుంచి వెలువడే వేడిని విద్యుత్? శక్తిగా మార్చుతుంది. సాధారణంగా దీన్ని అంతరిక్ష ప్రయోగాలకు ఉపయోగిస్తారు. అలాగే సోలార్ పవర్ పనిచేయడానిక మారుమూల ప్రాంతాల్లో విద్యుత్? ఉత్పత్తికి వాడుతుంటారు. ఇది ఎంత శక్తివంతమైనదంటే, కొన్ని దశాబ్దాలపాటు ఇది విద్యుత్?ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం దీనికి ఉంటుంది. కానీ ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇది అణుబాంబు లాగా విస్ఫోటనం చెందదు. కానీ ఈ పరికరం కనుక దెబ్బతింటే, దాని నుంచి రేడియేషన్ వెలువడుతుందని, ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది ఇలా ఉండగా, ఇటీవలి కాలంలో ఉత్తరాఖండ్? నుంచి బంగాల్ వరకు గంగానది ఒడ్డున నివసిస్తున్న ప్రజల్లో ఎక్కువగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు హిమానీనదాలు ఎక్కువగా కరుగుతున్నాయి. క్లౌడ్?బరస్టులు జరుగుతున్నాయి. ఇళ్లలో పగులు ఏర్పడుతున్నాయి. ఇప్పుడు వీటన్నింటికీ కారణం ఆ మిస్ అయిన అణుపరికరమే కారణం అంటూ బీజేపీ ఎంపీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**ఆ కమిషన్ నివేదిక ఏం చెప్పింది?** హిమాలయాల్లో కనిపించకుండా పోయిన ఈ న్యూక్లియర్ డివైజ్ గురించి, తరువాత కాలంలో అమెరికా, భారత్? బృందాలు అన్వేషించాయి. కానీ అది దొరకలేదు. మరోవైపు, ఎవరైనా ఈ పరికరం హార్డ్?వేర్?ను స్వాధీనం చేసుకుని ఉండొచ్చనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం. అయితే 1978లో ఇండియన్ అటామిక్? ఎనర్జీ కమిషన్? దీనికి సంబంధించిన ఓ నివేదికను రూపొందించింది. అందులో స్థానిక నదీ జలాల్లో ఆ అణు పరికరంలోని ప్లూటోనియం కలిసిన ఆనవాళ్లు లేవని స్పష్టం చేసింది. అయితే పరికరం ఎక్కడ ఉందనే విషయాన్ని మాత్రం ప్రస్తావించకపోవడం గమనార్హం.

**గంగానదికి ప్రమాదం పొంచి ఉందా?** గంగానది పుట్టినిల్లు నందాదేవి పర్వతం. వాస్తవానికి ఈ నందాదేవి పర్వత హిమానీనదాల నుంచే రిషి గంగా, ధౌలి గంగ నదులు జన్మించాయి. ఈ రెండూ అలకనంద, భాగీరథి వద్ద కలిసిన తరువాత, దానిని మనం పవిత్ర గంగానదిగా వ్యవహరిస్తాం. ఈ గంగానది జలాలు మనదేశంలో కోట్లాది మందికి జీవనాధారంగా ఉంది. నిపుణుల ప్రకారం, అమెరికా అమర్చిన ఆర్?టీజీ పరికరం కనుక మంచులో కూరుకుపోయి ఉంటే, దాని వల్ల తక్షణం ఎలాంటి ముప్పు ఉండదు. ఒక వేళ ఆ పరికరం దెబ్బతిని, అందులోని రేడియోధార్మిక పదార్థాలు వాతావరణంలో కలిస్తే, అది తీవ్ర ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా గంగానదీ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉంటుంది.



**నెహ్రూ, ఇందిరా గాంధీలు చేసిన తప్పేంటి?**

1960ల నాటికి ఇండియా వద్ద చైనా అణుకార్యక్రమాలపై నిఘా పెట్టేంత టెక్నాలజీ లేదన్న మాట వాస్తవం. అందుకే నాటి ప్రధాని నెహ్రూ అమెరికా సాయం తీసుకున్నారు. అమెరికా కూడా తన ఆధిపత్యానికి గండిపడకుండా చూసుకోవడం కోసం ముందుకు వచ్చింది. తరువాత కాలంలో ఇందిరా గాంధీ కూడా ఇదే పని చేశారు. పొరుగునున్న చైనా లాంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కొనేందుకు వారు ఇలా చేయకతప్పని పరిస్థితి. అయితే వాళ్లు ఉన్నప్పుడు ఆ మిస్? అయిన పరికరాన్ని కనిపెట్టలేకపోయారు. సరేకానీ, మోదీ ప్రభుత్వం వచ్చి సుమారుగా 12 ఏళ్లు అవుతోంది. మరి ఇన్నాళ్ల తరువాత ఎందుకు ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారు? అనేదే ప్రశ్న. బీజేపీ ఎంపీ దూబే మాత్రం ఉత్తర భారతదేశంలో ఇటీవల జరిగిన ప్రకృతి వైపరీత్యాలకు నెహ్రూ, ఇందిరా గాంధీలు ఆనాడు చేసిన పనే కారణమని తప్పుబడుతున్నారు. వారు విదేశీ శక్తులకు లొంగిపోయారని, దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని విమర్శిస్తున్నారు. వారి చర్యలు పర్యావరణానికి, రైతులకు, భావి తరాలకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆరోపిస్తున్నారు.

# కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా రాజ్‌కుమార్ గోయల్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము



న్యూఢిల్లీ : కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా మాజీ ఐఏఎస్ అధికారి రాజ్‌కుమార్ గోయల్ ప్రమాణస్వీకారం స్వీకారం చేశారు. ఆయనతో ప్రమాణం చేయించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. రాష్ట్రపతి భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సహా పలువురు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కమిటీ రాజ్‌కుమార్ గోయల్ పేరును ప్రతిపాదించింది.

రాజ్‌కుమార్ గోయల్ 1990 బ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్–గోవా–మిజోరం–కేంద్రపాలిత ప్రాంతాల (ఏజీఎంయూటీ) క్యాడర్‌కు చెందిన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారి. ఆయన ఆగస్టు 31న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయ విభాగ కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు. హెూం శాఖలో కార్యదర్శి (సరిహద్దు నిర్వహణ)గా కూడా పనిచేశారు. కేంద్రంతో పాటు జమ్మూ కశ్మీర్లోనూ కీలక పదవులను నిర్వహించారు.

**సీఐసీ సభ్యులు వీరే**

కేంద్ర సమాచార కమిషన్‌కు ఒక సీఐసీ నేతృత్వం వహిస్తారు. గరిష్టంగా 10 మంది సమాచార కమిషనర్లు ఉంటారు. ప్రస్తుతం ఆనంది రామలింగం, వినోద్ కుమార్ తివారీ సమాచార కమిషనర్లుగా ఉన్నారు. దీంతో మిగిలిన ఖాళీలకు మాజీ రైల్వే బోర్డు చీఫ్ జయ వర్మ సిన్హా, ఇంటెలిజెన్స్ బ్యూరో, హెూం మంత్రిత్వ శాఖ, కేబినెట్ సెక్రటేరియట్‌లో కీలక పదవులు నిర్వహించిన మాజీ ఐపీఎస్ అధికారి స్వాగత్ దాస్, మాజీ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ (సీఎస్ఎస్) అధికారి సంజీవ్ కుమార్ జిందాల్, మాజీ ఐఏఎస్ అధికారి సురేంద్ర సింగ్ మీనా, మాజీ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి ఖుష్వంత్ సింగ్ సేథీను సమాచార కమిషనర్లుగా నియమించాలని కమిటీ సిఫార్సు చేసింది. సీనియర్ జర్నలిస్టులు పీఆర్ రమేష్, అశుతోష్ చతుర్వేదితో పాటు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) సభ్యురాలు (చట్టపరమైన) సుధా రాణి రేలంగిను కూడా సమాచార కమిషనర్లుగా నియమించేందుకు కమిటీ ప్రతిపాదించింది.

**సీఐసీలో ప్రస్తుతం 30,838 పెండింగ్ కేసులు**

సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీకాలం ముగిసిన తర్వాత సీఐసీ పదవి ఖాళీగా ఉంది. సీఐసీలో ప్రస్తుతం 30,838 పెండింగ్ కేసులు ఉన్నాయి. 2014 నుంచి సీఐసీ పదవి చాలాసార్లు ఖాళీగా ఉంటోంది. ఈ పదవి కోసం మే నెలలో ప్రకటన జారీచేయగా 83 దరఖాస్తులు రాగా, కమిషనర్ల పోస్టులకు 161 మంది దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ), కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) సారథుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి లోక్సభ విపక్షనేత రాహుల్‌గాంధీ తన అసమ్మతి లేఖను ప్రభుత్వానికి అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎంపిక సంఘం బుధవారం పీఎంవోలో సమావేశమైంది. ఇందులో సభ్యులుగా ఉన్న కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అయితే, ప్రధాన సమాచార కమిషనర్‌ను, 8 మంది కమిషనర్లను నియమించడంపై కమిటీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కానీ, వీరి ఎంపికకు అనుసరించిన విధానంపై రాహుల్ అసంతృప్తి వ్యక్తంచేసి, పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్లు స్పష్టంచేశారు.

# బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు

- -స్వీకార కార్యక్రమానికి నడ్డా, అమిత్ షా హాజరు

న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం పట్నా నుంచి ఢిల్లీ చేరుకున్న నితిన్ నబీకి ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్దయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. తర్వాత నితిన్ నబీని కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా స్వయంగా తొడ్కొని వెళ్లి కుర్చీలో కూర్చొబెట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పాలు అందించిన కృతజ్ఞతలు తెలిపారు.

అంతకుముందు ఆదివారమే బిహార్కు చెందిన 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హాను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్సింగ్ ప్రకటించారు. రాష్ట్రాల్లో కాకుండా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి. గతంలో నడ్డా కూడా ఇలాంటి పదవిలోకి మొదట వచ్చారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఇప్పటికే ముగియగా పొడిగింపులో ఉన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిహార్ సరిహద్దుల్లోని బంగాల్ ప్రాంతంలో ప్రభావం చూపే ఉద్దేశంతో ఇప్పుడు సిన్హాను అనూహ్యంగా తెరమీదికి తెచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే జనవరి 14 తర్వాత సిన్హాను లాంఛనంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకొనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిన్నవయసులోనే పార్టీ పగ్గాలు చేపట్టినవారిలో ఒకరిగా, బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా ఆయన రికార్డ్ సృష్టించనున్నారు. కాగా, ఏప్రిల్లో జరగబోయే పార్టీ జాతీయ మండలి సమావేశం ఆయన ఎన్నికను ధ్రువీకరించనుంది.

**ఓటమి తెలియని నాయకుడు** బిహార్లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఇటీవలి ఎన్నికల్లో బిహార్లోని బాంకీపుర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శత్రుఘ్నసిన్హా కుమారుడు లవ్సిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్గఢ్ వ్యవహారాల ఇన్చార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన తండ్రి నబీన్కిశోర్ ప్రసాద్ సిన్హా బిహార్ బీజేపీలో పెద్దనేతగా గుర్తింపు పొందారు. 2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ప్రవేశపెట్టారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత, ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. 1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్సిన్హా విద్యాభ్యాసం ఢిల్లీలో పూర్తయింది.

**బిహార్ బీజేపీ చీఫ్గా సంజయ్** మరోవైపు బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్ సరోగయ్ను నియమించింది అధిష్ఠానం. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఈ మేరకు జేపీ నడ్డా నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్సింగ్ వెల్లడించారు. గతంలో బిహార్ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించిన ఆయన, ధర్భంగా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.



# వెట్టింగ్ వేళ మరో పిడుగు..

**భారీగా హెచ్-1బి, హెచ్-4 వీసాలు 'రద్దు**





న్యూఢిల్లీ : హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులపై 'వెట్టింగ్'ను ప్రారంభించిన అమెరికా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారీఎత్తున హెచ్-1బీ, హెచ్-4 వీసాలను 'ప్రుడెన్షియల్ రద్దు' చేసింది. ఈ మేరకు వర్కింగ్ వీసాలు రద్దయినట్లు ప్రభావిత వీసాదారులకు కాన్సులేట్ నుంచి ఈమెయిల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్-1బీ , హెచ్4 వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

అయితే ఈ ప్రుడెన్షియల్ రద్దు తాత్కాలికమేనని తెలుస్తోంది. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కిందకు రాదని ఇమిగ్రేషన్ అటార్నీ ఎమిలీ నాయ్మెన్ వెల్లడించారు. "ఈ తాత్కాలిక వీసా రద్దు వీసాదారుల చట్టబద్ధ నివాస హక్కును ప్రభావితం చేయదు. కానీ, తదుపరి వీసా అపాయింట్మెంట్ సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుని వారి దరఖాస్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది" అని ఎమిలీ సోషల్ మీడియాలోరాసు కొచ్చారు.

**ఏంటీ ప్రుడెన్షియల్ రద్దు..**

వీసాదారుల చట్టబద్ధ నివాస అర్హతలో ఏదైనా సమస్య ఉందని ప్రభుత్వం అనుమానించిన సమయంలో విదేశాంగ శాఖ వివేకవంతంగా వీసా రద్దుపై నిర్ణయం తీసుకుంటుంది. దీన్నే ప్రుడెన్షియల్ వీసా రివోకేషన్గా పిలుస్తారు. అయితే, ఇలా తాత్కాలికంగా రద్దు చేసినప్పటికీ.. వీసాదారులు తమ గడువు పూర్తయ్యేవరకు అమెరికాలో నివాసం కొనసాగించొచ్చు. అయితే, ఒకసారి అగ్రరాజ్యం నుంచి బయటకు వెళ్తే.. వీసా గడువు ఉన్నప్పటికీ మళ్లీ అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదు. తాత్కాలిక రద్దు సమయంలో వీసాల స్టాంప్ చెల్లుబాటు కాదు.

**మొదలైన వెట్టింగ్..**

ఇదిలాఉండగా.. హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారుల ఆన్లైన్ ఉనికిని సమీక్షించే వెట్టింగ్ ప్రక్రియ నేటినుంచి ప్రారంభమైంది. హెచ్1బీ, హెచ్4, ఎఫ్, ఎం, జే వీసాలకు దరఖాస్తు చేసినవారంతా వెట్టింగ్కు వీలుగా తమ సోషల్మీడియా సెట్టింగ్లను ప్రైవేటు నుంచి పబ్లిక్కు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల ఇప్పటికే భారతీయులు సహా అనేక మంది హెచ్1బీ వీసాల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి.

# బోండీ బీచ్ మారణహెూమం పాక్ ఉగ్రవాదుల పనే





బోండి : ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్లో యూదులపై దాడి చేసి మారణహెూమానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇద్దరూ పాకిస్థానీలే అని తెలుస్తోంది. దర్యాప్తులో దాడికి పాల్పడింది సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) ఇద్దరూ తండ్రీకొడుకులు అని తేలింది. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్)తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ముష్కరులు ఉపయోగించిన కారులోని రెండు ఐసీస్ జెండాలను, ఘటనాస్థలంలో నుంచి 2 ఐఈడీలను స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు.

**నిర్లక్ష్యంగా వదిలేయడం వల్లే!**

గతంలో ఆస్ట్రేలియాలో టెర్రర్ ఎటాక్ చేయడానికి ఓ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాది ప్రణాళిక వేశాడు. ఇది గుర్తించిన పోలీసులు ఆ ఉగ్రవాదిని 2019లో అరెస్ట్ చేశారు. ఆ ఉగ్రవాదిలో పాకిస్థాన్కు చెందిన నవీద్ అక్రమ్కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు గతంలోనే అధికారులు గుర్తించారు. దీనితో కొంతకాలం పాటు ఆస్ట్రేలియా ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ అతనిపై నిఘా ఉంచింది. కానీ తర్వాత అతనిని సీరియస్గా తీసుకోవడం మానేసింది. అతని నుంచి తక్షణ ముప్పు ఏమీ లేదని భావించడమే ఇందుకు కారణమని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ చిన్న నిర్లక్ష్యమే ఈనాడు ఆస్ట్రేలియాలో యూదుల పర్వదినం నాడు మారణ హెూమం సృష్టించడానికి ఉగ్రవాదులకు అవకాశం కల్పించింది.

**చేపల వేటకు వచ్చి మనుషులను వేటాడారు!**

పాక్ ముష్కరులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్ ఇద్దరూ ఎంత కరుడుగట్టిన మత ఛాందసులో చెప్పడానికి ఈ ఉగ్ర ఘటన ఒక ప్రత్యక్ష ఉదాహరణ. వాస్తవానికి వీరి కుటుంబం పాకిస్థాన్ నుంచి ఆస్ట్రేలియాకు కొన్నేళ్ల క్రితం వచ్చారు. అక్కడే నివాసం ఉంటున్నారు. సాజిద్ అక్రమ్ పండ్ల దుకాణం నడుపుతున్నాడు. నవీద్ ఉద్యోగం చేస్తుండేవాడు. అయితే 2 నెలల క్రితం అతను ఉద్యోగం కోల్పోయాడు. ఇదిలా ఉండగా, ఆదివారం వీరిద్దరూ చేపల వేటకు వెళ్తున్నామని ఇంట్లో చెప్పినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసు కాల్పుల్లో సాజిద్ చావగా, నవీద్ అరెస్టు అయ్యాడు.

**ఆయుధ చట్టాలు కఠినతరం చేయాల్సిందే!**

ఆస్ట్రేలియా ఆయువుపట్టు అయిన సిడ్నీలో ఇద్దరు ఉగ్రవాదుల చాలా సులువుగా ప్రవేశించి, విచక్షణా రహితంగా, పరమత ద్వేషంతో, విచ్చలవిడిగా కాల్పులకు తెగబడ్డారు. యూదులే లక్ష్యంగా జరిగిన ఈ ఉగ్రదాడిలో ఏకంగా 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశంలో తుపాకీ చట్టాలను కఠినతరం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రతిపాదన చేశారు. ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా తమ గవర్నర్మెంట్ వెనుకాడదని అల్బనీస్ పేర్కొన్నారు. ఆయన చేసిన ప్రతిపాదన ప్రకారం, లైసెన్స్ ఉన్న వారి వద్ద ఉండే తుపాకుల సంఖ్యలను పరిమితం చేయడం సహా పలు ఆంక్షలు విధించే అవకాశం ఉంది.

**ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్**

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న విషయాన్ని ఎప్పటి నుంచే భారత్ ప్రపంచానికి చెబుతూనే ఉంది. నియంత్రణ లేని తీవ్రవాద వ్యవస్థ వల్ల కలిగే ప్రమాదాల గురించి హెచ్చరిస్తూనే ఉంది. ఇప్పుడు బాండీ బీచ్ మారణకాండ దాన్ని మరోసారి నిజమని స్పష్టం చేసింది. ప్రపంచం మేల్కోవాల్సిన సమయమిది. ఇప్పటికీ తేరుకోకపోతే భవిష్యత్లో ఎలా ఉంటుందో చెప్పలేం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఉగ్రదాడి చేసింది తమ దేశీయులే అని తెలిసినప్పటికీ, పాక్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం విచిత్రం.

మరోవైపు అత్యంత సాహసంగా ముష్కరుడిని అడ్డుకున్న అహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎంతో ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురునిలిచారని, ఆయన చేసిన పనికి తాము చాలా గర్వపడుతున్నానని అన్నారు. గాయపడిన అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





# దేవుడికి విశ్రాంతినివ్వండి

**ప్రత్యేక పూజలపేరుతో దోపిడీపై సుప్రీంకోర్టు అసహనం**

**బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు మార్పుపై విచారణ**



న్యూఢిల్లీ : : ఉత్తర్రప్రదేశ్లోని బృందా వన్లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**సామాన్యులకు 'న్యాయం' భారం కారాదు**

దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు (%ాబజూతీవఎవ జశీబతీ%) ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## భారత్‌లో వీసా సర్వీసు ఫీజును పెంచిన న్యూజిలాండ్



న్యూఢిల్లీ : వీసా దరఖాస్తు కేంద్రాల్లో వసూలు చేసే సర్వీసు ఫీజును పెంచుతున్నట్లు న్యూజిలాండ్ ప్రకటించింది. జనవరి 1 నుంచి కొన్ని కేంద్రాల్లో ఈ పెంపు అమల్లోకి రానుంది. భారత్ సహా 25 దేశాల్లో ఈ పెంపును చేపడుతున్నట్లు వెల్లడించింది. నిర్వహణపరమైన వ్యయాలు, ద్రవ్యోల్బణం కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినట్లు న్యూజిలాండ్ ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. వీసా అప్లికేషన్ ఫీజుకు వీసా దరఖాస్తు కేంద్రాలు వసూలు చేసే ఫీజు అదనమని న్యూజిలాండ్ ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ స్పష్టంచేసింది. ఇటీవల చేపట్టిన సిస్టమ్ అప్‌గ్రేడ్‌ల కారణంగా ఫీజు పెంపు చేపట్టాల్సి వచ్చిందని తెలిపింది. దరఖాస్తులు సమర్పించే ముందు దరఖాస్తుదారులు ఈ వివరాలను సరిచూసుకోవాలని సూచించింది. సదరు వీసా అప్లికేషన్ సెంటర్ వెబ్‌సైట్ లేదా వీఎఫ్ఎస్ గ్లోబల్ వెబ్‌సైట్‌లను సందర్శించాలని తెలిపింది. భారత్ సహా బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, పాకిస్థాన్, శ్రీలంక, సింగపూర్, జపాన్ తదితర 25 దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. న్యూజిలాండ్ వీసా కోసం రాబోయే రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు ఈ మార్పును తప్పక గమనించాలని ఇమ్మిగ్రేషన్ అధికారులు సూచించారు. అలాగే ఇటీవల చేపట్టిన సిస్టమ్ అప్‌గ్రేడ్ వల్ల ఆన్‌లైన్ అప్లికేషన్ విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తొచ్చని, లెటర్లు, డాక్యుమెంట్లు చూడడంలో అంతరాయం ఉండొచ్చని పేర్కొన్నారు.

# మరో వివాదంలో బిహార్ సీఎం..





**మహిళ హిజాబ్ లాగిన నీతీశ్**

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. పట్నాలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ఓ మహిళ హిజాబ్ను లాగారు. దీనికి సంబంధించి వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. ఇది ఆయన మానసిక చర్యను తెలియజేస్తోందంటూ కాంగ్రెస్, ఆర్జేడీ విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇది అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వీడియోలో ఓ యువతికి నియామక పత్రం అందజేస్తున్న టైంలో జరిగింది. ముస్లిం మహిళ ధరించిన హిజాబ్ బిహార్ సీఎం తన చేతులతో లాగుతున్నట్లు కనిపిస్తోంది. వీడియోలో చుట్టూ చాలా మంది ఉన్నారు. బురఖా ధరించిన మహిళకు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నియామక పత్రం అందజేస్తున్నారు, ఈ సమయంలో ఆయన ఈ పని చేశారు, దీనిపై ఇంటర్నెట్ తీవ్రంగా స్పందిస్తోంది.

వాస్తవానికి, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో పాట్నాలో తీసినదిగా తెలుస్తోంది, ఇక్కడ ఆయుష్ వైద్యుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో నితీష్ కుమార్ పాల్గొన్నారు. వేదికపై బురఖా ధరించిన ఒక ముస్లిం మహిళకు నియామక పత్రం అందజేస్తూ, మొదట మహిళను బురఖా తీయమని కోరారు, ఆ తర్వాత ఒక్కసారిగా ఆమె ముఖం నుంచి బురఖాను లాగారు, దీంతో మహిళ ఒక్క క్షణం ఆశ్చర్యపోయి, తనకేం జరిగిందో అర్థం కాలేదు.

వేదికపై చాలా మంది నాయకులు, అధికారులు ఉన్నారు, వీరంతా నితీష్ చేసిన పనికి నవ్వారు, అంతేకాకుండా, మహిళ కూడా కొద్దిసేపటి తర్వాత ముఖ్యమంత్రిని చూసి నవ్వడం ప్రారంభించింది. అయితే, సోషల్ మీడియా, ఆర్జేడీ సీఎం నితీష్ను ఈ చర్యపై విమర్శించాయి. దీని తరువాత వీడియోపై కామెంట్ల వెల్లువ వెత్తాయి. కొంతమంది ఇది తప్పు అని చెబుతుండగా, మరికొందరు సీఎంకు మద్దతు ఇస్తున్నారు.

వీడియోను ఆర్జెడీ – రాష్ట్రీయ జనతా దళ్ అనే ఫేస్బుక్ ఖాతా నుంచి షేర్ అయ్యింది, దీనిని ఇప్పటివరకు లక్షల మంది చూశారు, చాలా మంది వీడియోను లైక్ కూడా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియా వినియోగదారులు వీడియోపై రకరకాల స్పందనలు తెలియజేస్తున్నారు. ఒక వినియోగదారుడు ఇలా రాశాడు... ఈ విధంగా బురఖా లాగడం చాలా తప్పు. మరొక వినియోగదారుడు ఇలా రాశాడు... సీఎం స్థానంలో మరొకరు ఉంటే పోలీసులు లాక్కెళ్లిపోయేవారు. అలాగే మరొక వినియోగదారుడు ఇలా రాశాడు... సీఎం సరిగ్గానే చేశారు, నియామక పత్రం ఎవరికి ఇస్తున్నారో తెలుసుకోవాలి, కానీ పద్ధతి మాత్రం తప్పు.

# పెరిగిన ప్రజల జీవన ప్రమాణాలు

● కూటమి పాలన విజయవంతమనటానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనం ● పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ వన్
● బుగ్గన రాజేంద్ర నాథ్‌వి కనీసం అవగాహన లేనిమాటలు ● మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కూటమి ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలతో పండ్లు, ఆక్వా ఉత్పత్తుల్లో దేశంలోనే నెంబర్ 1గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డయడానికి ఆర్బీఐ నివేదికే నిదర్శనమని పేర్కొన్నారు. 193 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తిలో భారతదేశంలో నెంబర్ 1గా ఏపీ నిలిచిందన్నారు. పరిశ్రమల వృద్ధి, పవర్ ప్రొడక్షన్, ఆక్వా, పర్ క్యాపిటా ఇన్ కాం, జీఎస్ డీపీలో ఆర్బీఐ నివేదక ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెరుగుగా కనిపించదన్నారు. 90శాతం సబ్సిడీతో కూటమి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా ఇంత రాయితీ ఇవ్వలేదన్నారు. రాయలసీమను హార్టి కల్చర్ హబ్ గా మార్చినట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మైక్రో ఇరిగేషన్ ను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పర్ క్యాపి టా ఇన్ కాం రూ. 2లక్షల 66 వేలు వచ్చిందన్నారు. 16లక్షల జీఎస్ డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్ర నాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్ డీపీకు అసలు సంబంధం లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని.. కూటమి ప్రభుత్వం దానిని గాడిలో పెడుతుందని వ్యాఖ్యానించారు.

**నిరుద్యోగుల నడ్డి విరిచిన జగన్మోహన్ రెడ్డి :** జగన్ హయాంలో నిరుద్యోగం దాదాపుగా 7 శాతానికి పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 15,941 టీచర్, 6100 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పెట్టుబడులను ఆకర్షించి 20లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్ తో ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని అన్నారు. గూగుల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ గ్రోత్ నినాదంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల హయాంలో కేవలం 1205 కంపెనీలు మాత్రమే వచ్చాయన్నారు. సుమారు 913 కంపెనీలు వెళ్లిపోయాయని దీంతో జీఎస్ డీపీలో కోత వచ్చిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వంలో 8లక్షల హెక్టరాల వరి సాగు పెరిగింది : 2018-19 ఆర్థిక సంవత్సరంలో 82లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఉంటే.. 2023-24 నాటికి 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి ఉంది. జగన్ హయాంలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి తగ్గింది. 73లక్షల హెక్టార్ వరి సాగు నుంచి 81 లక్షల హెక్టార్ లు వరి సాగు విస్తీర్ణం తీసుకొచ్చాం. దాదాపుగా 8లక్షల హెక్టార్ ల వరి సాగు విస్తీర్ణం పెంచాం. దీనికి కారణం సాగు ప్రాజెక్టులను సరిగ్గా నిర్వహించడం. రైతులకు ఉచిత విద్యుత్ ఛార్జీలు ఇవ్వడం. సబ్సిడీపై సాగు పరికరాలు ఇస్తున్నాం. పంచ సూత్ర పేరుతో ఇవాళ సాగులో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నాం. జగన్ చర్యలతో వరి విస్తీర్ణం తగ్గుతూ పోయింది.

**ఆక్వా రంగాన్ని జగన్ భ్రష్టుపట్టించారు :** "జీఎస్ డీపీలో ఆక్వా రంగం ప్రధానమైంది. జగన్ మూడు చట్టాలు తీసుకొచ్చి ఆక్వా రంగాన్ని భ్రష్టుపట్టించారు. జగన్ హయాంలో 40 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఉంటే.. 51.58 లక్షల టన్నులకు తీసుకొచ్చాం. కూటమి ప్రభుత్వంలో ఆక్వా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రైతులకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తుంది. కరెంట్ ఛార్జీలు తగ్గించాం. " జగన్ తీసుకొచ్చిన మూడు చట్టాలతో ఆక్వా రంగం భ్రష్టు పట్టిందన్నారు. అరటి, మొక్క జొన్న రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుందని పేర్కొన్నారు. సాగు ప్రాజెక్టులతో రాయలసీమ ఉద్యానవన హబ్ గా మారిందన్నారు.

**జగన్ చేసిన అప్పులు 10 లక్షలు :** జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో సుమారు 10లక్షల కోట్లు అప్పు చేసినట్లు విమర్శించారు. రూ. లక్ష కోట్లు పెండింగ్ బిల్లులు వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. చివరకు విద్యార్థులకు ఇవ్వాల్సిన చెక్కీలు సైతం బాకీ పెట్టి జగన్ వెళ్లాడని మండిపడ్డారు. జగన్ చేసిన అప్పులతో స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయడం చేశారని ధ్వజమెత్తారు.16లక్షల జీఎస్ డీపీ వచ్చిందని తెలిపారు. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనా రాజేంద్ర నాథ్ కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చేస్తున్న అప్పులకు జీఎస్ డీపీకు అసలు సంబంధం లేదన్నారు జగన్ ఇంటి సెక్యూరిటీకి రూ.40 కోట్లు ఖర్చు చేసినట్లు విమర్శించారు. 25 సంవత్సరాలకు లిక్కర్ ఆదాయం తాకట్టు పెట్టాడని ఆరోపించారు.

# జగన్ విధ్వంసానికి మారుపేరు

● విధ్వంసంతో మొదలైన వైసీపీ పరిస్థితి 11 సీట్లకు పరిమితం ● గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 18 నెలల కూటమి పాలనలో రాష్ట్ర విశిష్టతను పెంచామని గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. రాష్ట్ర పేరు ప్రఖ్యాతులను నలుమూలల వ్యాపింపచేసి చేశామని, . పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నజీర్ మాట్లాడారు. అంబటి రాంబాబు ఈర్ష్య, అసూయలతో రగిలిపోతున్నారని, అధికారం కోల్పోయిన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడంలేదన్నారు. ఆయన మాటల్లోనైజ అవగాహనలు విజన్ కలిగిన నాయకుడైతే జగన్ విధ్వంసానికి అహ్మద్ పేర్కొన్నారు. విధ్వంసంతో మొదలైన వైసీపీ పరిస్థితి 11 సీట్లతో అవసాన దశకు చేరింది. రాష్ట్రానికి రాజధాని ఏది అని గూగుల్ లో వెతుక్కోవాల్సిన పరిస్థితుల నుంచి రాష్ట్రానికి చెందిన ప్రతి ఒక్కరు మా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునే స్థితికి చంద్రబాబు తీసుకొచ్చారు.గత రెండు రోజుల క్రితం గుంటూరులోని శంకర్ విలాస్ ఆర్‌ఓబీ బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నాయకులు మాట్లాడిన మాటలు అర్థరహితని.18 నెలల కూటమి పాలనలో గుంటూరు నగర దశ దిశ మార్చేశాం. రాష్ట్ర విశిష్టతను పెంచాం. రాష్ట్ర పేరు ప్రఖ్యాతులను నలుమూలల వ్యాపింపచేశాం. పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి ఈ విషయంపై పూర్తిగా అవగాహనతో అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంబటి రాంబాబు ఈర్ష్య, అసూయలతో రగిలిపోతున్నారు.అధికారం కోల్పోయిన అంబటి రాంబాబు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడంలేదు.గుంటూరు నగరం అరాచకం నుండి అభివృద్ధి వైపు వేగంగా పరుగులు తీస్తోంది. వైసీపీ హయాంలో గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి హయాంలో బ్రిడ్జీ నిర్మాణంతో ఆ ఇబ్బందులు తొలగిపోతున్నాయి. వైసీపీ ఐదేళ్లలో బ్రిడ్జిపై పడిన గుంటలను కూడా పూడ్చలేకపోయింది. 2014-19లోనే ఈ బ్రిడ్జి అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేస్తే ఆ తరువాత వచ్చిన వైసీపీ నేతలు దాని గురించి పట్టించుకులేదు. నేడు గుంటూరు అభివృద్ధిలో భాగంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి ముందడుగు వేశాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను అంబటి రాంబాబు డమ్మీలనడం సరికాదు. గుంటూరు ఎమ్మెల్యేలు డమ్మీలు కాదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు డమ్మీలను చేసి ఇంట్లో కూర్చోబెట్టారు. గతంలో 430 మీటర్ల పొడవు ఉన్న శంకర్ విలాస్ ఆర్‌ఓబీ బ్రిడ్జ్ నేడు 930 మీటర్లకు పెంచాం. 11.5 మీటర్ల వెడల్పు ఉన్న ఈ బ్రిడ్జిని 25 మీటర్లకు పెంచాం. అత్యధిక రద్దీ ఉండే ప్రాంతాన్ని కంట్రోల్ చేయాలనే ఉద్దేశంతో దీని అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తే వైసీపీ 5 సంవత్సరాలు ఏమీ చేశారో ప్రజలకు తెలపాలి. శంకర్ విలాస్ బ్రిడ్జిని ఐకానిక్ బ్రిడ్జిలాగ హిందూ కాలేజీ కూడలి వద్ద నుండి అరండల్ పేటలోని బీఈడీ కాలేజీ వరకు వేయాలని అంబటి రాంబాబు కోరడం అవివేకం, అవగాహనా రాహిత్యం. అవగాహన లేక ఇలా మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిగా పనిచేసేటప్పుడు ఆయన మాట్లాడిన తీరును చూసి ప్రజలు నవ్వుకున్నారు. ప్రాపర్టీ లాస్ అవుతాయని మాట్లాడటం అవగాహన లేనితనమే. పబ్లిక్ కు అవసరమైన బ్రిడ్జిని వెడల్పు చేసే కార్యక్రమాన్ని కూడా కూటమి ప్రభుత్వం ప్రారంభించింది.విధ్వంసానికి, వికాసానికి తేడాను గమనించిన ప్రజలు కూటమి పాలనను ఆదరిస్తున్నారు. పేదలందరికీ ఇళ్లు అంటూ పేదలకు సెంటు పట్టా ఇచ్చి జగన్ రెడ్డేమే పెద్ద పెద్ద ప్యాలెస్లు కట్టుకున్నాడు. బ్రిడ్జిపై నిజా నిజాలు చర్చించడానికి అంబటి రాంబాబు బహిరంగ చర్చకు సిద్ధమా? కనీసం గుంతలు కూడా పూడ్చలేకపోయిన వైసీపీ అవాకులు చవాకులు పలేస్తోంది.అంబటి రాంబాబు గుంటూరు నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా ఉంటూ ఎటువంటి అవగాహన లేకుండా, అవగాహనా రాహిత్యంతో మాట్లాడారు. ఎప్పుడొచ్చామ ని కాకుండా బుల్లెట్ దిగిందా? లేదా అనే విధంగా పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించిన మరుక్షణం నుంచే నగర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు. వైసీపీ హయాంలో గుంటూరు నాయకులను ఇబ్బదులు పెట్టారు. ఇప్పుడు ఒక టీమ్ స్పిరిట్ తో ఉన్న ఎమ్మెల్యేలందరిని కలుపుకొని నగర ప్రజలకు, ముఖ్యంగా గుంటూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పెమ్మసాని చంద్రశేఖర్ ముందుకెళ్తున్నారు.చంద్రబాబు ఏర్పాటు చేసిన అమరావతిని ఇది మా అమరావతి రాజధాని అని గొప్పగా చెప్పుకోగలం. విధ్వంసానికి విజన్ కి తేడా ఏంటో ప్రజలు గ్రహించారు. రాష్ట్ర ప్రజలకు ఇళ్లు ఇస్తామని వారిలో భరోసా కల్పించి వారికి సెంటు పట్టా పేరుతో మోసం చేసిన దౌర్భాగ్యపు పరిపాలన వైసీపీది. గుంటూరు నగర అభివృద్ధికి కూటమి నాయకత్వం సిద్ధంగా ఉంది. రాబోయే ఒకటి రెండు ఏళ్లల్లో గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేసి మిమ్మల్ని డమ్మీలుగా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం. శంకర్ విలాస్ బ్రిడ్జి గురించి మాట్లాడడానికి సిద్ధమై రావాల్సిందిగా వైసీపీ నాయకులకు నసీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. వేగంగా పరుగులు తీస్తోంది. వైసీపీ హయాంలో గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండేవారు. కూటమి హయాంలో బ్రిడ్జీ నిర్మాణంతో ఆ ఇబ్బందులు తొలగిపోతున్నాయి. వైసీపీ ఐదేళ్లలో బ్రిడ్జిపై పడిన గుంటలను కూడా పూడ్చలేకపోయింది. 2014-19లోనే ఈ బ్రిడ్జి అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేస్తే ఆ తరువాత వచ్చిన వైసీపీ నేతలు దాని గురించి పట్టించుకులేదు. నేడు గుంటూరు అభివృద్ధిలో భాగంగా నూతన బ్రిడ్జి నిర్మాణానికి ముందడుగు వేశాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను అంబటి రాంబాబు డమ్మీలనడం సరికాదు. గుంటూరు ఎమ్మెల్యేలు డమ్మీలు కాదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు డమ్మీలను చేసి ఇంట్లో కూర్చోబెట్టారు. గతంలో 430 మీటర్ల పొడవు ఉన్న శంకర్ విలాస్ ఆర్‌ఓబీ బ్రిడ్జ్ నేడు 930 మీటర్లకు పెంచాం. 11.5 మీటర్ల వెడల్పు ఉన్న ఈ బ్రిడ్జిని 25 మీటర్లకు పెంచాం. అత్యధిక రద్దీ ఉండే ప్రాంతాన్ని కంట్రోల్ చేయాలనే ఉద్దేశంతో దీని అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తే వైసీపీ 5 సంవత్సరాలు ఏమీ చేశారో ప్రజలకు తెలపాలి. శంకర్ విలాస్ బ్రిడ్జిని ఐకానిక్ బ్రిడ్జిలాగ హిందూ కాలేజీ కూడలి వద్ద నుండి అరండల్ పేటలోని బీఈడీ కాలేజీ వరకు వేయాలని అంబటి రాంబాబు కోరడం అవివేకం, అవగాహనా రాహిత్యం. అవగాహన లేక ఇలా మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిగా పనిచేసేటప్పుడు ఆయన మాట్లాడిన తీరును చూసి ప్రజలు నవ్వుకున్నారు. ప్రాపర్టీ లాస్ అవుతాయని మాట్లాడటం అవగాహన లేనితనమే. పబ్లిక్ కు అవసరమైన బ్రిడ్జిని వెడల్పు చేసే కార్యక్రమాన్ని కూడా కూటమి ప్రభుత్వం ప్రారంభించింది.విధ్వంసానికి, వికాసానికి తేడాను గమనించిన ప్రజలు కూటమి పాలనను ఆదరిస్తున్నారు. పేదలందరికీ ఇళ్లు అంటూ పేదలకు సెంటు పట్టా ఇచ్చి జగన్ రెడ్డేమే పెద్ద పెద్ద ప్యాలెస్లు కట్టుకున్నాడు. బ్రిడ్జిపై నిజా నిజాలు చర్చించడానికి అంబటి రాంబాబు బహిరంగ చర్చకు సిద్ధమా? కనీసం గుంతలు కూడా పూడ్చలేకపోయిన వైసీపీ అవాకులు చవాకులు పలేస్తోంది.అంబటి రాంబాబు గుంటూరు నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా ఉంటూ ఎటువంటి అవగాహన లేకుండా, అవగాహనా రాహిత్యంతో మాట్లాడారు. ఎప్పుడొచ్చామ ని కాకుండా బుల్లెట్ దిగిందా? లేదా అనే విధంగా పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించిన మరుక్షణం నుంచే నగర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు. వైసీపీ హయాంలో గుంటూరు నాయకులను ఇబ్బదులు పెట్టారు. ఇప్పుడు ఒక టీమ్ స్పిరిట్ తో ఉన్న ఎమ్మెల్యేలందరిని కలుపుకొని నగర ప్రజలకు, ముఖ్యంగా గుంటూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పెమ్మసాని చంద్రశేఖర్ ముందుకెళ్తున్నారు.చంద్రబాబు ఏర్పాటు చేసిన అమరావతిని ఇది మా అమరావతి రాజధాని అని గొప్పగా చెప్పుకోగలం. విధ్వంసానికి విజన్ కి తేడా ఏంటో ప్రజలు గ్రహించారు. రాష్ట్ర ప్రజలకు ఇళ్లు ఇస్తామని వారిలో భరోసా కల్పించి వారికి సెంటు పట్టా పేరుతో మోసం చేసిన దౌర్భాగ్యపు పరిపాలన వైసీపీది. గుంటూరు నగర అభివృద్ధికి కూటమి నాయకత్వం సిద్ధంగా ఉంది. రాబోయే ఒకటి రెండు ఏళ్లల్లో గుంటూరు నగరాన్ని అభివృద్ధి చేసి మిమ్మల్ని డమ్మీలుగా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ విషయాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం. శంకర్ విలాస్ బ్రిడ్జి గురించి మాట్లాడడానికి సిద్ధమై రావాల్సిందిగా వైసీపీ అహ్మద్ పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

● వైసీపీ నేతల భూ దోపిడీ.. చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి ● కొబ్బరి చెట్లు నరికివేసిన వైసీపీ నాయకులు.. పట్టించుకోని అధికారులు
● పుంగనూరులో పేదల ఇళ్ల స్థలాలను ఆక్రమించిన వైసీపీ నేత ● అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు
● హెూం మంత్రి వంగలపూడి అనిత, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చర్యల గ్రామానికి చెందిన కె.రమణ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. దుర్గసముద్రం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 329, 611, 612, 613, 618లలో సుమారు 3 హెక్టార్ల నల్లరాయి (గ్రానైట్) క్వారీ భూమికి సంబంధించి అన్ని నిబంధనలను అనుసరించి దరఖాస్తులు చేసుకున్నాం. ఈ భూములకు సంబంధించి 2013, 2015 సంవత్సరాల్లో తహశీల్దార్ కార్యాలయాల నుండి %చీూజ%లు కూడా జారీ అయ్యాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ ఒత్తిళ్లతో తనకు లీజులు రాకుండా అడ్డుకున్నారు. ఈ కారణంగా నాలుగు సంవత్సరాలు జైలులో ఉండాల్సి వచ్చిందని, అంతేకాకుండా తన కుమారులపై కూడా తప్పుడు కేసులు పెట్టి కుటుంబాన్ని వేధించారు. కావునా తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు హెూం మంత్రి వంగలపూడి అనిత, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు. నంద్యాల జిల్లా గడివేముల మండలం కొర్రపోవారు గ్రామానికి చెందిన మాలిక్ బాష గ్రీవెన్స్లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో వైసీపీ నాయకులు, వారి అనుచరులు భారీగా భూములను అక్రమంగా కబ్జా చేశారు. జడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి 25 ఎకరాలు, షబ్బీర్ 42 ఎకరాలు, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి 35 ఎకరాలు, దివాన్ సా కుమారులు 45 ఎకరాలు, మూలింద బ్రదర్స్ 45 ఎకరాలు, జంగల రమణయ్య 15 ఎకరాలు, వడ్డే రాజు 18 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావున అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని ఆ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు కేటాయించాలని కోరారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరంకు చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గుంత రోడ్డుపై ఉన్న ఆర్ అండ్ బీ సైట్ పరిధిలో ఉన్న కొబ్బరి చెట్లను కొందరు దుండగులు ఉద్దేశపూర్వకంగా నరికివేశారు. ఈ ఘటన ఘటనపై ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదు. వైసీపీకి చెందిన వ్యక్తులు చెట్లు నరికివేశారు. దానికి సంబంధించిన ఫోటోలు, ఆధారాలను ఉన్నాయి. అప్పట్లో విధుల్లో ఉన్న ఆర్ అండ్ బీ జేఈ నిర్లక్ష్యం వహించారు. కావున వారిపై చెట్లు నరికిన వారిపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరాడు.పుంగనూరుకు చెందిన ఈశ్వరమ్మ, వెంకటరమణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పుంగనూరు మున్సిపాలిటీ భగత్సింగ్ కాలనీ, షుగర్ ఫ్యాక్టరీ రోడ్డుకు పడమటి వైపున ఉన్న సర్వే నెం. 30/5లో 10 మంది పేదలకు 21-11-2010న ఇళ్ల పట్టాలు మంజూరు చేయగా, తాము పునాదులు వేసుకొని ఉన్నాం. అయితే సమీపంలోని సర్వే నెం. 30/4లో భూమి కొనుగోలు చేసిన రామసముద్రం మండలం రాగిమాకులపల్లి చెందిన వైసీపీ నేత భాస్కర్ పేదలు వేసుకున్న పునాదులను తొలగించి తన ఆక్రమణలో కలుపుకున్నాడు. ఈ విషయమై అప్పట్లో తహశీల్దార్కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని ఆక్రమణలను తొలగించి పేదల ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ప్రకాశంజిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలముప్పాళ్ళ గ్రామానికి చెందిన హనుమంతరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.478లో ఎకరం 1.58 సెంట్ల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే సుమారు 7 సంవత్సరాల క్రితం రాచపూడి గ్రామానికి చెందిన జాగర్లమూడి రత్తయ్య కుమారుడు వెంకటరావు భార్య శారద తన చేనులో పంటను తీసుకెళ్లి వేధింపులకు గురి చేశారు. ప్రస్తుతం తమ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆమెకు వత్తాసు పలుకుతూ తనను చేనులోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. భూమి తమదని చెబుతూ దొంగ పాసుపుస్తకాలు సృష్టించి దౌర్జన్యం చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.కర్నూలు జిల్లా ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామానికి చెందిన మల్లయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తన పేరిట 1971లో రిజిస్టర్ అయిన సర్వే నెం.124లో 0.25 సెంట్ల భూమిని ఇప్పటికీ ఆన్లైన్లో నమోదు చేయడం లేదు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర వేధింపులు ఎదుర్కొన్నాను రెవెన్యూ అధికారులు డబ్బు ఇస్తేనే పని చేస్తామని చెప్పి న్యాయం చేయడం లేదు. అన్ని చట్టబద్ధ పత్రాలు ఉన్నప్పటికీ భూమి నమోదు కావడం లేదు. కావునా తమయందు దయవుంచి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.నంద్యాల జిల్లా డోన్ మండలం చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన ఎల్లప్ప గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చోల మండలం ఫైనాన్స్ ద్వారా 7849 నంబర్ జేసీబీ (మోడల్-16)ను రూ.25 లక్షల రుణంతో కొనుగోలు చేసి నెలకు రూ.49,220 చొప్పున క్రమంగా కంతులు చెల్లించాను. లోన్ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరితే, డోన్ చోలమండలం ఫైనాన్స్ మేనేజర్ మధు, కర్నూలు హెడ్ ఆఫీస్ సిబ్బంది శివ, రవి తనను బెదిరిస్తున్నారు. తన కుమార్తె కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన సమయంలో డోన్ బైపాస్ వద్ద నిలిపిన తన జేసీబీని మునుగుప్ప మండలానికి చెందిన జయప్రకాష్ రెడ్డి దొంగిలించి, అనంతపురం జిల్లా బుల్లపల్లి మండలం నల్లబోనుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సూర్యప్రకాష్ రెడ్డికి అమ్మాడు. అనంతరం ఆ వాహనాన్ని ధర్మవరం పట్టు చీరల వ్యాపారి మహేష్కు విక్రయించినట్లు తెలిసింది. కావున ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకుని తమ వాహనాన్ని స్వాధీనం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబ భూమి విషయంలో కొనసాగుతున్న సివిల్ వివాదాన్ని ఉద్దేశపూర్వకంగా క్రిమినల్ కేసులుగా మార్చి తమను పోలీసులు వేధిస్తున్నారు. తమ పొలంలో వేసిన కంది పంటను ప్రత్యర్థులు ట్రాక్టర్తో నాశనం చేసి ప్రశ్నించినందుకు దాడి చేశారు. డయల్ 100కు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. పైగా తమపై తప్పుడు కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీలు ఇవ్వకుండా తరచూ పోలీస్ స్టేషన్కు పిలిపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడి అవమానాలకు గురిచేశారు, సీసీటీవీ ఫుటేజీల పరిశీలనతో నిజాలు బయటపడతాయి. భూవివాదాన్ని సివిల్ పరిధిలోనే పరిష్కరించి, అధికార దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరాడు.కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తన కుటుంబం సుమారు 80 సంవత్సరాలుగా సాగు చేస్తున్న 2 ఎకరాల భూమిని 2022లో వైసీపీ ప్రభుత్వ కాలంలో కొందరు రెవెన్యూ అధికారులు అక్రమంగా ఇతరుల పేరున ఆన్లైన్లో నమోదు చేశారు. తన వద్ద పట్టాదారు పాస్బుక్, ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని అక్రమంగా నమోదు చేసిన డి. రామగోపాల్ పేరు తొలగించి తన పేరున భూమిని రెవెన్యూ ఆన్లైన్ రికార్డులో నమోదు చేయాలని కోరాడు.అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన రవి శంకర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సర్వే నెం. 961/బి4/2లో 5 సెంట్ల స్థలాన్ని 1960లో తమ తండ్రి పేరున రిజిస్టర్ చేసుకుని అదే సంవత్సరంలో కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ద్వారా ఇల్లు నిర్మించుకున్నాం. దశాబ్దాలుగా నివాసంగా ఉండి జీవనం సాగించిన ఈ ఇల్లు ప్రస్తుతం శిధిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణానికి రాజంపేట మున్సిపాలిటీ అనుమతి కోరితే స్థలాన్ని "చుక్కల భూమి"గా చూపుతూ నిరాకరించారు. గతంలో 2007లో ఇదే ఇంటికి మున్సిపాలిటీ అప్రూవల్ మంజూరైనా కుటుంబ ఆరోగ్య కారణాల వల్ల నిర్మాణం జరగలేదు. కావున తమయందు దయవుంచి చట్టబద్ధ రిజిస్ట్రేషన్, డోర్ నెంబర్లు ఉన్న తమ ఇంటికి అనుమతి ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరాడు. పల్నాడు జిల్లా అమరావతి మండలం ధరణికోట గ్రామానికి చెందిన రామదాసు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తాతకు 1972లో మంగళగిరి డిప్యూటీ తహశీల్దార్ ద్వారా 4 సెంట్ల పట్టా మంజూరు కాగా, పక్కనే ఉన్న మరో 4 సెంట్ల స్థలాన్ని 1992లో కొనుగోలు చేసి పూర్తి హక్కులతో వినియోగంలో ఉన్నాం. అయితే పక్క స్థలానికి చెందిన మీడాసు నాగేశ్వరరావు అక్రమంగా వివాదాలు సృష్టించి కేసులు పెట్టడంతో కోర్టును ఆశ్రయించి తమకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు, పోలీసులు స్థలాన్ని తమకు అప్పగించడంలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ స్థలాన్ని తమకు అప్పగించాలని కోరాడుచిత్తూరు జిల్లా నగరికి చెందిన శక్తివేల్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 15-09-2025న తన ఇంటి స్థలానికి సంబంధించిన సమస్యపై గౌరవ ముఖ్యమంత్రి కార్యాలయానికి అర్జీ ఇవ్వగా ఆ తర్వాత 22-09-2025న నగరి ఆర్డీఓ కార్యాలయం నుంచి తమకు నోటీసు వచ్చింది. ఆర్డీఓను కలిసినప్పుడు "సీఎం కార్యాలయానికి ఎందుకు వెళ్లావు" అంటూ బెదిరించి తన పేరిట ఉన్న పట్టాను రద్దు చేశారు. ఈ వివాదానికి కారణం గతంలో వీఆర్ఓ విజయభాస్కర్ రెడ్డి లంచం తీసుకుని చేసిన అక్రమ చర్యలే, ప్రస్తుతం వీఆర్ఓ జయచంద్ర డాక్యుమెంట్లు ఉన్నాయని చెబుతున్నా చూపించడం లేదు. 29-08-2025న విచారణకు పిలిచి అన్ని ఆధారాలు తీసుకెళ్లినా ఆర్డీఓ స్వీకరించలేదు. సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేసిన కారణంతోనే అక్రమంగా పట్టా రద్దు చేశారు. కావున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరాడు.ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట గ్రామానికి చెందిన వీరమళ్ళ గాంధీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తండ్రి సంపాదించిన సర్వే నెం .47/2ఎ లోని య.2.72 ఎకరాల భూమి, ఇంటి స్థలంలో తనకు న్యాయబద్ధమైన జాయింట్ హక్కు ఉంది. 2013లో తండ్రి మరణానంతరం అన్న వీరమళ్ల రాము మొత్తం ఆస్తి తనదేనని.

## ఏపీఆర్ సెట్ ఫలితాలు విడుదల




తిరుమల మేజర్ న్యూస్ డిసెంబర్ 15 పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో ఏపీ ఆర్ సెట్ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను విడుదల చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు నవంబర్ నెలలో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఇందులో మొత్తం 65 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించగా 5,164 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 2,859 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి తెలిపారు. ఏపీఆర్ సెట్ ఫలితాలను ఆయన సోమవారం ఆన్లైన్ ద్వారా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి. ఉమ పాల్గొన్నారు. ఇందులో సబ్జెక్టులవారిగా ఫార్మసీ విభాగంలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కాగా, తదుపరి స్థానాల్లో మేనేజ్మెంట్, కంప్యూటర్ సైన్స్ విభాగాలు నిలిచాయిన్నారు. పీహెచ్డీ ప్రవేశాలకు సంబంధించిన మౌఖిక పరీక్ష వివరాలను త్వరలోనే ఉన్నత విద్యా మండలి వెబ్సైట్ ద్వారా విడుదల చేస్తామని ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.ఉష, కో-కన్వీనర్ ప్రొఫెసర్ జాన్ సుష్మ తెలిపారు.

## పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు ఏర్పాటు

● ఇప్పటికే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు
● ఎక్కువమందికి వైద్య విద్య అందాలంటే పీపీపీ మోడల్ తప్పనిసరి
● ఐదేళ్లలో దేశవ్యాప్తంగా అందుబాటులోకి 75 వేల కొత్త మెడికల్ సీట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి. టీడీపీ ఎప్పుడూ ప్రజలను మోసం చేయలేదని, మన రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలవాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ గారు తెలియజేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్- ప్రైవేట్ -పార్టనర్షిప్ (పీపీపీ) విధానంపై జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాలకు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. పీపీపీ విధానాన్ని సమర్థించేవాళ్లు ఉంటారు, విమర్శించేవాళ్లూ ఉంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాన్నే కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించి, అదే మార్గంలో ముందుకు వెళ్లాలని స్పష్టంగా చెప్పడం సంతోషకరమని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎంబీబీఎస్ చదవాలనుకునే ప్రతి 10 లక్షల మందికి కేవలం 75 సీట్లు మాత్రమే ఉన్నాయని, ఈ సంఖ్యను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని కమిటీ స్పష్టం చేసిందన్నారు.అందుకే ఇకపై పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీలు ప్రారంభించాలంటూ పార్లమెంటుకు చెందిన స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసిందని, కేంద్ర ప్రభుత్వం దీనిని ఆమోదించిందని చెప్పారు. భువనేశ్వర్ గారి అధ్యక్షతన 31 మంది పార్లమెంట్ సభ్యులు ఈ నివేదికను రూపొందించారని, వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ మోడల్ తప్ప మరో మార్గం లేదని కమిటీ తేల్చి చెప్పిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించి, 4 కూడా పూర్తి చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఆ పరిస్థితిని సమీక్షించిన కూటమి ప్రభుత్వం, పీపీపీ విధానంలోనే వేగంగా మరియు సమర్థవంతంగా మెడికల్ కాలేజీల నిర్మాణం సాధ్యమవుతుందని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ విధానాన్ని ప్రారంభించారని తెలిపారు. అయితే ఈ విధానంపై అవగాహన లేకుండా జగన్ రెడ్డి కోటి సంతకాల పేరుతో ర్యాలీలు, ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆధార్ ఆధారాలు లేని సంతకాల్ని ఎలా నమ్మాలంటూ ప్రశ్నించారు. కోటి కాదు, కనీసం 10%-%20 లక్షల నిజమైన సంతకాలు కూడా రాబట్టలేరని అన్నారు. కేంద్రం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు పెట్టమని చెబుతుంటే, రాష్ట్రంలో కోటి సంతకాల నాటకాలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. జగన్ రెడ్డి "15 ఏళ్లు పడుతుంది, సమయం కావాలి" అంటున్నారని, కానీ ఆయనకు తొందర ఏమాత్రం లేదని, పేద విద్యార్థులే ఈ ఆలస్యానికి బలైపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అలా ఊరుకోదని, ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం వేగంగా అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు గారి విజన్ వల్లే ఒకప్పుడు ప్రైవేట్ రంగంలో ఇంజినీరింగ్ కాలేజీలు ప్రారంభమై, రాష్ట్రం ఐటీ హబ్గా ఎదిగిందని గుర్తు చేశారు. అప్పట్లో కూడా వ్యతిరేకత వచ్చిందని, కానీ అదే కాలేజీల్లో రాజకీయ నాయకుల పిల్లలే చదువుకున్నారని చెప్పారు. అందరికీ చదువు అందాలన్నదే చంద్రబాబు గారి ఆలోచన అని తెలిపారు. ఇప్పటివరకు ఒక్కో మెడికల్ కాలేజీకి 150 అండర్గ్రాడ్యుయేట్ సీట్లు ఉండేవని, కానీ పీపీపీ విధానంలో ఒక్కో కాలేజీకి 250 సీట్లు వరకు పెంచుకోవచ్చని కేంద్రం నివేదిక ఇచ్చిందన్నారు. దాంతో ఏపీలో పీపీపీ విధానంలో 10 మెడికల్ కాలేజీల ద్వారా మొత్తం 2500 కొత్త ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పీపీపీ మోడల్ కావడంతో ఈ సీట్లకు కేంద్ర కోటా ఇవ్వాల్సిన అవసరం లేదని, జగన్ విధానం అయితే 15 శాతం కేంద్ర కోటాకు వెళ్లేదని తెలిపారు. గతంలో 1750 సీట్లు వస్తాయని చెప్పామని, ఇప్పుడు ఏకంగా 2500 సీట్లు రావడం ద్వారా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరిగ్గా ఉందని కేంద్రం కూడా నిర్ధారించిందన్నారు. ఈ విధానం ద్వారా రెండేళ్లలోనే కనీసం 2500 మంది కొత్త డాక్టర్లు రాష్ట్రానికి అందుబాటులోకి వస్తారని చెప్పారు. జగన్ విధానం అయితే ఇదే పనికి 15%-%20 ఏళ్లు పట్టేదని, కానీ పీపీపీ ద్వారా అదే కాలంలో 10 వేల మంది కొత్త డాక్టర్లు తయారవుతారని వివరించారు. వైద్య విద్య ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ఎక్కువమందికి చదువు అందాలంటే పీపీపీ మోడల్ అవసరమని కేంద్రం కూడా భావిస్తోందన్నారు. కన్వీనర్ కోటాలో పేద విద్యార్థులకు కేవలం రూ.15 వేల ఫీజుతో ప్రవేశం ఉంటుందని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం ప్రైవేట్ కోటాలో 50 శాతం సీట్లు ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం కూడా 50 శాతం ప్రైవేట్ భర్తీ చేస్తుందని, అయితే మొత్తం వ్యవస్థను ప్రభుత్వమే నియంత్రిస్తుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యం అందిస్తోందని, కార్డు లేని ఏపీఎల్ కుటుంబాలకు కూడా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అప్పులు పెట్టేశారని కూటమిపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, ఆ అప్పులన్నీ గత జగన్ ప్రభుత్వమే చేసిందని, వాటిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కోటి సంతకాల డ్రామాలు మానుకోవాలని జగన్మోహన్ రెడ్డికి సూచించారు. చివరగా, ప్రజలు ఇప్పటికే జగన్ రాజకీయాన్ని తిరస్కరించారని, కోటి సంతకాల సేకరణ అనేది పూర్తిగా అబద్ధమని.. అది అందరికీ తెలుసని ఆయన స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రతకు మార్గదర్శకులైన అధికారులు

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్ హెల్మెట్ ధరించి మోటారు సైకిల్ నడిపిని ఉదంతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సమాజంలో మార్పు రావాలంటే ముందు పాలకులు, అధికారులు మాదిరిగా నిలవాలన్న మాటకు తిరుపతి జిల్లా అధికారులు అర్థవంతమైన రూపం ఇచ్చారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న సంకల్పంతో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్వయంగా రాయల్ ఎన్ఫీల్డ్ బులెట్ మోటార్ సైకిల్ నడుపుతూ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్ పిలియన్గా ప్రయాణించడం ద్వారా ప్రజలకు ప్రత్యక్ష సందేశం ఇచ్చారు. మాటలకే పరిమితం కాకుండా, కార్యాచరణ ద్వారా అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.నగర వీధుల్లో సాగిన ఈ రోడ్డు భద్రతా యాత్రలో వందలాది మంది పోలీసు సిబ్బంది, అధికారులు పాల్గొనగా, రహదారులపై ఉన్న సాధారణ ప్రజల్లో కూడా ఆసక్తి, ఆలోచన కలిగేలా చేసింది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం కేవలం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాదు, తమ కుటుంబాల భవిష్యత్తును కాపాడుకునే మార్గమని అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఎంతటి విషాదానికి దారి తీస్తుందో అనుభవాలు చెబుతున్న నేపథ్యంలో, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అవసరమని పిలుపునిచ్చారు.



# పెద్ద పండగకు మోగిన నెలగంట

## రోజుల పండుగ... నెల రోజులు హడావిడి
## పల్లెల్లో సందడికి హరిదాసులు రెడీ

సంక్రాంతి.. ఇది తెలుగువారికి ఒక పండుగ మాత్రమే కాదు. ఎన్నెన్నో అనుభూతులు, మరెన్నో మేళవింపులు... భావోద్వేగాలు... ఒక మాటలో చెప్పాలంటే ఏడాదికి సరిపోయే ఎన్నో అద్భుతమైన తీపి జ్ఞాపకాల సంబరం. అలాంటి పండుగ నాలుగు వారాల్లో రాబోతుంది. సంక్రాంతి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేవి భోగిమంటలు.. సంప్రదాయ పంచెకట్లు, పట్టు పరికిణీలు, గంగిరెడ్లు, డూడూ బసవన్నలు, సన్నాయి వాయిద్యాలు, రంగురంగుల ముగ్గులు, ఎడ్ల పందేలు, కోడి పందేలు, జానపదాలు, సరదాలు, షికార్లు ఇలా అనేక రకమైన కళలు, సాంస్కృతిక మైమరపుల కలబోతే సంక్రాంతి. సంక్రాంతి పండుగలో సాంస్కృతిక శోభను అదిమి పట్టుకునే విధంగా హరిలో రంగ హరి అంటూ హరిదాసు సందడి, భోగిమంటలు, గొబ్బెమ్మలతో ముగ్గులు, రోలులో పిండి కొట్టే సాంప్రదాయం ఇలా అన్ని ఉట్టిపడేలా పల్లె పథాలలో జరుగుతున్న ఏర్పాట్లతో ముందుగానే సంక్రాంతి సందడి వచ్చేస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...

సూర్యుడు ధనుస్సు రాశిలోకి ప్రవేశించటంతో ధనుర్మాసం ప్రారంభమైంది. దీనిని ధనుస్సంక్రమణమని, నెల పట్టడమని నానుడి. జనవరిలో మకర సంక్రమణం వరకు ధనుర్మాసం ఉంటుంది. ఈ నెల రోజుల పాటు ఉదయాన్నే హరినామ సంకీర్తనలు పాడుతూ హరిదాసులు, డూడూ బసవన్నలతో విన్యాసాలు చేయిస్తూ గంగిరెద్దుల వారు, కొమ్ముదాసులు, అంబ పలుకు జగదంబ పలుకు అంటూ బుడబుక్కల వారు శంఖం ఊదుతూ జంగమ దేవలు, ఏడాదికోమారం టూ పిట్టల దొరలు, భట్రాజులు, సోదెమ్మలు, పగటి వేషగాళ్లు, కనికట్టు చేసేవాళ్లు, గారడీ వారు వరుసగా క్యూ కడుతుంటారు. ఆయా జాతులవారు ఊళ్లను పంచుకుని తమతమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తమ కళలను ప్రదర్శించి వినోదాన్ని పంచి యజమానులిచ్చే మొత్తాన్ని తీసుకువెళుతుంటారు. మారుతున్న కాలంలో ఆదరణ తగ్గి ఉపాధి నిమిత్తం వేరే జిల్లాలకు వెళ్లి వేర్వేరు వృత్తుల్లో స్థిరపడగా, కొందరు మాత్రం తమ వృత్తులను కొనసాగిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలనుకాపాడుతున్నారు. సంక్రాంతి పండుగకు నెలరోజుల ముందే ఇళ్లల్లో హడావిడి మొదలవుతుంది. మూడురోజుల పండుగను ఆస్వాదించడానికి ఎదురు చూపులు చూస్తారు. సాంప్రదాయాలకు నెలవైన పండుగ. తెలుగువారి సంస్కృతికి అద్దం పట్టే పండుగ. ఏ పండుగకు ఎలాగున్నా.. ఈ పండుగలో సంప్రదాయానికే ప్రాధాన్యతనిస్తారు. భోగి మొదలు ముక్కనుమ వరకు ఇంట్లో సందడే సందడి. కొత్త అల్లుళ్లు.. కొంటె మరదళ్లు... కోడి పందాలు.. పిండి వంటలు.. సరదా ఆటలు సాంప్రదాయ పనులు అన్నీ సంక్రాంతిలో భాగమే. ఇవన్నీ ఒకెత్తైతే పండుగలో డూడూ బసవన్నలు, హరిదాసుల రాకలు ఊరికి దేవుళ్ల రూపంలో అతిధులొచ్చినట్లుగా తెలుగువారు భావించే సమయం.

**కొమ్ముదాసు గారడీ..**

కొమ్ముదాసులు మాటల గారడీ చేస్తూ ఆకటుకుంటారు. పూర్వం చెట్లు ఎక్కి హడావిడి చేసేవారు. ఇప్పుడు భుజాన కొమ్మవేసుకుని తిరుగాడుతున్నారు. తాతల కాలం నుంచి వస్తున్న విద్యను ప్రదర్శిస్తూ సంప్రదాయ కళలను కాపాడుకుంటూ వస్తున్నారు. ఊరూరు తిరుగుతున్నారు.

## హరిదాసుల కీర్తనలు



శ్రీమద్రమా రమణ గోవిందో.. శ్రీమద్రమా రమణ గోవిందో హరి... అంటూ హరిదాసులు సందడి తెచ్చారు. నుదుట తిరునామం, తలపై అక్షయపాత్ర, చేతిలో చిడతలు, భుజాన తంబూర, పట్టు ధోవతి పంచెకట్టు, మెడలో మాల, కాళ్లకు గజ్జెలతో హరిదాసులు వీధివీధి తిరుగుతూ హరినామ సంకీర్తనలు చేస్తున్నారు. వారు నడయాడిన గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటుందని ప్రజల అభిప్రాయం. హరిదాసు అక్షయ పాత్రలో బియ్యం పోస్తే తమ ఇంటిలో సిరిసంపదలు పొంగిపొర్లుతాయని ప్రజలు భావిస్తారు.

**బుడబుక్కలవీరు...జంగమ దేవరలు....**

అంబ పలుకు... జగదంబ పలుకు అంటూ తలపాగా, కోటు ధరించి డమరుకం వాయిస్తూ కనిపిస్తారు బుడబుక్కల వాళ్లు. భవిష్యత్తు శుభాలు చెబుతూ వారు వస్తే మంచి కలుగుతుందని నమ్మకం. తలపాగా, పంచెకట్టు ధరించి ఓ చేతితో శంఖం ఊదుతూ మరో చేతితో గంట వాయిస్తూ జంగమ దేవరలు ఇంటింటికీ వస్తుంటారు. వీళ్లతో కూడా సిరులు వస్తాయని అంటారు.

**ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ....**

వైష్ణవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు వేకువ జామునే మహిళలు పాశురాలు పఠిస్తూ గోదా, రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గజగజ వణికే చలిని సైతం లెక్కచేయకుండా తెల్లవారు జామున 4 గంటల నుంచే మహిళలు పాశురాలు చదువుతూ గోదాదేవిని శరణు కోరుతున్నారు. రామాలయాలు, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల రోజులు ధనుర్మాస శోభతో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది.

**గుర్తొచ్చే గోదారి జిల్లాలు**

సంక్రాంతి పండగ సంబరాలు అంటే అందరికీ గుర్తొచ్చేది గోదావరి జిల్లాలే. అసలు పండగ అనగానే పల్లెల పచ్చందాలు, ముగ్గులు, గొబ్బెమ్మలు, బసవన్నలు, పిండివంటలు ఇలా ఎన్ని ఉన్నా పండగ 3



రోజుల పాటు ఇక్కడ జరిగే కోడి పందేలది మాత్రం ప్రత్యేక స్థానం. వారూ వీరూ అనే తేడా లేకుండా అందరి చూపూ దీని పైనే ఉంటుంది. ఈ వాటిని చూసేందుకు స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు, సెలబ్రిటీలు సైతం తరలివస్తారు. బరుల్లో రూ.లక్షలు చేతులు మారతాయి.

**చేతులు మారబోతున్నన రూ.2వేల కోట్లు**

అలానే పండుగ 3 రోజుల వేడుకలో ప్రత్యేకంగా నిలిచే కోడిపందేలను భారీగా నిర్వహించేందుకు బెట్టింగ్ బాబులు ముందు నుంచే సర్వం సిద్ధం చేసుకుంటారు. బరిలో పందెం గెలిచేందుకు అధిక ధరలు వెచ్చించైనా సరే కోళ్లను కొనుగోలు చేసేందుకు వెనుకడు వేయరు. అదే విధగా గతేడాడి సంక్రాంతి పండుగ 3 రోజులు కోళ్లు కత్తులు దూస్తే వేల కోట్ల రూపాయల్లో పందేలు సాగాయి. కోడిపందేలకు తోడు గుండాట, పేకాట, కోత ముక్క వంటి జూదక్రీడల్లో వందల కోట్లు చేతులు మారాయి. ఉమ్మడి లిలి-ఉభయగోదావరి జిల్లాల్లోనే 2000 కోట్ల రూపాయలకుపైగా పందేలు జరిగాయి.

**పందెం కోళ్లను సిద్ధం**

ఈ పందెం కోళ్లను సిద్ధం చేయడమూ మామూలుగా ఉండదు. డేగ, కాకి డేగ, కొక్కిరాయి, నెమలి తదితర పేర్లతో పిలిచే కోళ్లకు దసరా నుంచే ప్రత్యేక ఆహారం అందిస్తూ తర్ఫీదిస్తారు. 15 రోజులకు ఒకసారి వాయిలాకు, వేపాకు, కుంకుడాకు, ఉసిరాకు, వట్టివేరు, పసుపు తదితర వాటిని నీటిలో ఉడకబెట్టి ఆ వేడి నీటిలో కోళ్లకు స్నానాలు చేయిస్తారు. అనంతరం ఆ ఆవిరి వాటి శరీరానికి పట్టేలా గోనెసంచుల్లో చుట్టి కొంతసేపు ఉంచుతారు. ఈత కొట్టించడం, ప్రత్యేక వ్యాయామాలు సైతం చేయిస్తుంటారు. ఇలా చేస్తేనే బరిలో అవలీలగా పోరాటం చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు.

**బలవర్ధక ఆహారీలు కోళ్లకోసం ప్రత్యేకం**

మటన్, ఉడకబెట్టిన గుడ్లు, జీడిపప్పు: పందెం కోళ్లకు నిత్యం ఉడికించిన మటన్, ఉడకబెట్టిన గుడ్లు, జీడిపప్పు, రాగులు, సజ్జలు, బాదం తదితర ఆహారం పెడతారు. బరువు పెరగకుండా చురుగ్గా పోరాటం చేసేలా ఈ మేతను తినిపిస్తారు. అశ్వగంధ పొడిని పొగరు పెరగడానికి పట్టిస్తారు. బికాంప్లెక్స్ మాత్రలు నీటిలో వేసి తాగిస్తారు. వాతం చేయకుండా కస్తూరి మాత్రలు తమలపాకులో చుట్టి పెడతారు. తాగేందుకు, స్నానానికి వేడి నీటినే వాడతారు. అలుపు నియంత్రణ కోసం నీళ్లలో వదిలి వారానికి ఒకసారి ఈత కొట్టిస్తారు. వేగంగా తరుముతూ పరిగెత్తిస్తారు.

**రవాణా శాఖలు పలు చర్యలు :**

ప్రయాణికుల పెరుగుతున్న రద్దీని గమనిస్తున్న రవాణా శాఖలు పలు చర్యలను తీసుకుంటున్నాయి. రైల్వే అధికారులు వెయిటింగ్ లిస్ట్ పరిస్థితిని పరిశీలిస్తూ ప్రత్యేక రైళ్లు నడపాలా అనే విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్టీసీ ఇప్పటికే స్పెషల్ బస్సులను సిద్ధం చేసింది. విమాన ప్రయాణాల విషయంలో ఎయిర్లైన్లు అదనపు ఫ్లైట్లను నడపడం పెద్దగా సాధ్యంకాకపోయినా, ఇప్పటికే బుకింగ్ అయిన షెడ్యూల్ ఫ్లైట్లను పూర్తి సామర్థ్యంతో నడపాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

వీ.వీ.రీమన్న
9440740015

## ముందే టికెట్లు బుక్..



సంక్రాంతి సమయం దగ్గరపడుతున్న కొద్దీ విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే రవాణా మార్గాలు అన్నీ ఒక్కసారిగా రద్దీగా మారాయి. సాధారణంగా ప్రతి సంవత్సరం పండుగకు ముందు కొంత రద్దీ కనిపించినా, ఈసారి మాత్రం పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పండుగకు దాదాపు రెండు వారాలు ముందు నుంచే రైళ్లు, బస్సులు, విమానాల్లో డిమాండ్ పెరిగి, ప్రయాణికులు ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవడానికి పరుగులు పెడుతున్నారు ఈ నేపథ్యంలో ప్రజా రవాణా విభాగాలన్నీ తమకు సాధ్యమైనంత సేవలను అందించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, భారీగా పెరిగిన డిమాండ్ను ఎదుర్కోవడం సవాలుగా మారింది. విజయవాడ నుంచి వివిధ దిశల్లో నడిచే రైళ్ల విషయానికి వస్తే, జనవరి 10 నుంచి 14 వరకు దాదాపు అన్ని రైళ్లలో సీట్లు పూర్తిగా నిండి పోయాయి. పండుగ కోసం తమ స్వస్థలాలకు వెళ్లాలని చూసే ప్రయాణికులు ముందే టికెట్లు బుక్ చేసుకోవడంతో వెయిటింగ్ లిస్ట్ సంఖ్య ఒక్కరోజులోనే పెరిగిపోతోంది.

**తిరుగు ప్రయాణాలకూ కటకట :** ఈ కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ తేదీలు చూసుకుంటున్నా, వాటిల్లో కూడా పెద్దగా మార్పు లేకుండా ఉంది. జనవరి 15, 16 తేదీల్లో కొంతమంది టికెట్లు పొందగలిగే అవకాశాలు ఉన్నప్పటికీ, 17 నుంచి 19 వరకూ మళ్లీ తిరిగి ఫుల్ బుకింగులు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర రైల్వే అధికారులు స్పెషల్ రైళు నడపడం పైన పరిశీలిస్తున్నారు. క్రిస్మస్ తర్వాత పరిస్థితిని విశ్లేషించి, అవసరమైతే అదనపు రైళ్లను ప్రకటించే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. రైళ్ల పరిస్థితితో పెద్దగా తేడా లేకుండా ఆర్టీసీ బస్సుల్లో కూడా ఇదే రద్దీ కనిపిస్తుంది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం, చెన్నై, తిరుపతి వంటి నగరాలకు వెళ్లే బస్సులన్నీ వేగంగా బుక్ అవుతున్నాయి. ముఖ్యంగా ఏసీ బస్సులు అత్యంత వేగంగా బుక్ అవుతున్నాయి. ప్రయాణానికి మరింత సౌకర్యాన్ని కోరుకునే ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు ఏసీ బస్సులను ఎక్కువగా ఎంచుకోవడంతో ఒక్క సీటు కూడా అందుబాటులో లేకుండా పోయింది.

**నాన్-ఏసీ బస్సుల్లో.. సైతం :** నాన్-ఏసీ బస్సుల్లో కూడా ముందస్తు రిజర్వేషన్లు 30 శాతం దాటాయి. ఈ వేగం చూస్తుంటే మరికొన్ని రోజుల్లో ఇవి కూడా పూర్తిగా నిండిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ అధికారులు ఈసారి రికార్డు స్థాయిలో స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించారు. గత సంవత్సరం నడిపిన 1300 స్పెషల్ బస్సులతో పోలిస్తే ఈసారి 100 బస్సులు ఎక్కువగా, మొత్తం 1400 స్పెషల్ను సిద్ధం చేశారు. పండుగ రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లపై ఇవి నడపాలని అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అయితే రైళ్లు, బస్సుల మాత్రమే కాకుండా విమాన ప్రయాణాలకూ ఈసారి భారీ డిమాండ్ ఏర్పడింది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో పనిచేస్తున్న అనేక మంది టెకీలు, ఉద్యోగులు ఇప్పటికే రెండు నెలల ముందే టికెట్లను బుక్ చేసుకున్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సమయంలో దేశంలోని పలు ప్రాంతాల్లో నివసించే ఆంధ్రప్రదేశ్ వాసులు తమ ఊళ్లకు వస్తుండటంతో విమాన సేవల్లో క్షణాల్లోనే బుకింగులు పూర్తి అవుతున్నాయి. ముందస్తు బుకింగులు ఎక్కువగా ఉండటం వల్ల పండుగకు దగ్గరగా టికెట్లు బుక్ చేయాలనుకునే వారికి ధరలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. కొంతమంది తప్పనిసరి పరిస్థితుల్లో టికెట్లు కొనుగోలు చేయలేక, ఇతర రవాణా మార్గాలను చూడాల్సి వస్తోంది. రైళ్లు, బస్సులు, విమానాలు అన్నీ నిండిపోయినప్పుడు చివరి ప్రత్యామ్నాయంగా ప్రజలు ప్రైవేట్ వాహనాలవైపు మొగ్గుచూపుతున్నారు. క్యాబ్లు, ట్యాక్సీలు, స్వీయ వాహనాలు ఇలా అందుబాటులో ఉన్న ప్రతి మార్గాన్ని ప్రయాణికులు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విజయవాడ దిశగా ప్రయాణం చేసే వారు ప్రైవేట్ వాహనాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దీనివల్ల రాష్ట్రంలోని జాతీయ రహదారులపై పండుగ ముందు రోజుల్లో భారీ ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## గంగిరెద్దుల విన్యాసాలు...



అయ్యగారికి దండం పెట్టు... అమ్మగారికి దండం పెట్టు అంటూ యజమాని చెప్పే ఆదేశాలకు తలాడిస్తూ గంగిరెద్దులు చేసే విన్యాసాలు అబ్బురపరుస్తాయి. సంక్రాంతికి గంగిరెద్దులతో విడదీయలేని అనుబంధముంది. డూడూ బసవన్నల రూపంలో ఇంటి ముందుకొస్తేనే పండగ హడావిడి మొదలవుతుంది. గంగిరెద్దుల వారు సన్నాయిలు ఊదుతూ పాటలు పాడుతుంటే గంగిరెద్దుల మువ్వల చప్పుడు మధ్య తమ ఇంటికి లక్ష్మీ కళవస్తుందని పల్లె ప్రజలు భావన.

## కోడీపందేల క్రేజ్

గ్రామాల్లో సంక్రాంతి పండుగ వాతావరణం మొదలైంది. ఊర్లలో ఈ పండుగను ఎంత అద్భు తంగా జరుపుకు ంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏ పండుగను అయినా లైట్ తీసుకుంటారేమో కానీ, సంక్రాం తిని మాత్రం ఎవరూ లైట్ తీసుకోరు. ప్రపంచంలో ఎక్కడ స్థిరపడ్డా.. సంక్రాంతికి ఊరికి రావాల్సిందే. ముఖ్యంగా ఈ పండుగ వేళ జరిగే కోడి పందేలా ఆటకు సపరేట్ క్రేజ్ ఉంటుంది. మూడు నెలల ముందే కోళ్లకు శిక్షణ ఇచ్చి పండక్కి సిద్ధం చేస్తుంటారు. వాటికి పెట్టే ఫుడ్లో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటారు. మటన్, గుడ్డు, బాదం, ఎండు ఖర్జూరం వంటివి వాటికి మెనూలో పెడుతుంటారు. ఒక్కో పుంజుపై ఏకంగా రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు చేస్తుంటారు. ఏపీలోని ఉభయగోదావరి జిల్లాల్లో ఈ పండగను



గ్రాండ్గా చేసుకుంటారు. ఈ కోడి పందేలను చూడ్డానికి తెలంగాణ నుంచి భారీగా వెళ్తుంటారు. తాజాగా.. పండుగ సమీపిస్తుండటంతో కోళ్ల పందేలకు సిద్ధమవుతున్నారు.

# టీ20లో 500 వికెట్ల ఎలైట్ క్లబ్



టీ20 ఫార్మాట్‌కు భారీ అభిమానగణం ఉంది, ఎందుకంటే బ్యాటర్లు పూర్తి స్వేచ్ఛగా ఆడినప్పుడు ఈ ఫార్మాట్‌లో బౌండరీలు మరియు సిక్సర్ల వర్షం కురుస్తుంది. అయితే, ఈ పొట్టి ఫార్మాట్‌లో బౌలర్ పాత్ర యొక్క ప్రాముఖ్యత తరచుగా విస్మరించబడుతుంది. అతను వికెట్లు తీయడం ద్వారా లేదా బ్యాటర్ స్వేచ్ఛగా పరుగులు చేయలేని ప్రాంతాలలో బౌలింగ్ చేయడం ద్వారా ప్రత్యర్థి జట్టు యొక్క పరుగుల ప్రవాహాన్ని నియంత్రిస్తాడు. కానీ, బ్యాటర్లు మరింత నిర్భయంగా మారడం మరియు పిచ్‌లను బ్యాటింగ్‌కు అనుకూలంగా తయారు చేయడం వల్ల బౌలర్లకు వికెట్లు తీయడం కష్టంగా మారుతోంది.అంతేకాకుండా, అనేక దేశాలు తమ సొంత టీ20 లీగ్‌లను ప్రారంభించి, బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితులపై దృష్టి పెట్టడంతో, బౌలర్లు వికెట్లు తీయడానికి కొంత ఇబ్బంది పడుతున్నారు. పొట్టి ఫార్మాట్‌లో 500 వికెట్లు తీయడం చాలా కష్టమైన పని, కానీ వారిలో కొందరు ఈ ఫార్మాట్‌లో బౌలింగ్ చేయడంలో నైపుణ్యం సాధించి, ఈ ఘనతను సాధించి, ఒక ఉన్నతమైన జాబితాలో చేరారు.ఇటీవల, ఆండ్రీ రస్సెల్ టీ20లలో 500 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో చేరి, ఈ ఘనత సాధించిన ఆరో బౌలర్‌గా నిలిచాడు. ఈ వ్యాసం తమ కెరీర్‌లో ఈ మైలురాయిని చేరుకున్న బౌలర్ల గురించి వివరిస్తుంది, ఈ జాబితాలో క్రీడలోని కొంతమంది దిగ్గజాలు ఉన్నారు.రషీద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్) ఈ ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా ప్రసిద్ధి చెందాడు మరియు తన లెగ్-స్పిన్ మరియు గూగ్లీలతో బ్యాటర్లను మోసగించడంలో పేరుగాంచాడు. రషీద్ టీ20 క్రికెట్‌లో 503 మ్యాచ్‌లలో 6.59 ఎకానమీ మరియు 16.7 స్ట్రైక్ రేట్‌తో 683 వికెట్లు తీశాడు.ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌లలో ఆడాడు మరియు ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు.డ్వేన్ బ్రావో (వెస్టిండీస్) బ్రావో తన ఆటగాడిగా ఉన్న రోజుల్లో అత్యుత్తమ బౌలింగ్ ఆల్-రౌండర్లలో ఒకడు. అతను టీ20 క్రికెట్‌లో 582 మ్యాచ్‌లలో 8.26 ఎకానమీ మరియు 17.7 స్ట్రైక్ రేట్‌తో 631 వికెట్లు పడగొట్టాడు. అతను తన మీడియం పేస్ బౌలింగ్‌లో వేగంలో వైవిధ్యాలను ఉపయోగించి బ్యాటర్లను అవుట్ చేసేవాడు. సునీల్ నరైన్ (వెస్టిండీస్) ఈ మర్మమైన స్పిన్నర్ టీ20 క్రికెట్‌లో 572 మ్యాచ్‌లలో 6.18 ఎకానమీతో 602 వికెట్లు పడగొట్టాడు. అతను ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీ20 లీగ్‌లలో పలు ఫ్రాంచైజీల తరపున కూడా ఆడాడు. ఇమ్రాన్ తాహిర్ (దక్షిణాఫ్రికా) తాహిర్ 446 టీ20 మ్యాచ్‌లలో 6.97 ఎకానమీ మరియు 16.7 స్ట్రైక్ రేట్‌తో 570 వికెట్లు పడగొట్టాడు. తాహిర్ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు మరియు ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌లలో ఆడాడు. షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) అధికార మార్పు తర్వాత తనపై క్రిమినల్ కేసులు నమోదు కావడంతో ఈ బంగ్లాదేశ్ ఆల్-రౌండర్ తన దేశానికి దూరంగా ఉంటున్నాడు. ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ ఏ జట్టుకైనా టీ20 క్రికెట్‌లో కీలక ఆటగాళ్లలో ఒకడు మరియు 463 మ్యాచ్‌లలో 6.81 ఎకానమీ మరియు 19 స్ట్రైక్ రేట్‌తో 504 వికెట్లు పడగొట్టాడు. ఆండ్రీ రస్సెల్ (వెస్టిండీస్) గేమ్ యొక్క అత్యంత చిన్న ఫార్మాట్‌లో ప్రముఖ ఆల్-రౌండర్‌గా ఉన్న ఆండ్రీ రస్సెల్ ఇటీవల ఈ ప్రత్యేక క్లబ్‌లో చేరాడు. షార్జాలో అబుదాబి నైట్ రైడర్స్ మరియు డెసర్ట్ వైపర్స్ మధ్య జరిగిన ఇంటర్నేషనల్ లీగ్ 20 మ్యాచ్ సందర్భంగా ఇది జరిగింది.ఈ కుడిచేతి వాటం సీమర్ 578 మ్యాచ్‌లలో 8.86 ఎకానమీ మరియు 17.5 స్ట్రైక్ రేట్‌తో 502 టీ20 వికెట్లను పూర్తి చేశాడు.




# నేడే అబుదాబీ వేదికగా
# ఐపీఎల్ మినీవేలం




హైదరాబాద్: ఐపీఎల్ 2026 మినీ వేలం డిసెంబర్ 16న జరగనుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలు రూ. 237.55 కోట్ల సంయుక్త బడ్జెట్తో 77 ఆటగాళ్ల స్థానాల కోసం పోటీపడనున్నాయి. రాబోయే సీజన్ ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగే అవకాశం ఉంది. కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మినీ వేలంలో అత్యధికంగా రూ. 64.3 కోట్లతో వేలంలోకి ప్రవేశించనుంది. చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ బిడ్డింగ్ ప్రక్రియలో గణనీయమైన బడ్జెట్ను కలిగి ఉంది.ఆస్ట్రేలియన్ ఆల్-రౌండర్ కామెరాన్ గ్రీన్ అత్యధిక ధర పలికే అవకాశం ఉంది, అయితే వెంకటేష్ అయ్యర్, లియామ్ లివింగ్స్టోన్ మరియు రవి బిష్ణోయ్ వంటి ఆటగాళ్లు కూడా వేలం పట్టిక వద్ద గణనీయమైన దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది.బిడ్డింగ్ ప్రక్రియలో తమ పెట్టుబడులను తెలివిగా లెక్కించడం ద్వారా ఫ్రాంచైజీలు పైచేయి సాధించవచ్చు.ఐపీఎల్ వేలం 2026: లైవ్ స్ట్రీమింగ్, ఎప్పుడు మరియు ఎక్కడ చూడాలి ఐపీఎల్ 2026 వేలం ఎప్పుడు జరగనుంది ఐపీఎల్ 2026 వేలం మంగళవారం, డిసెంబర్ 16న జరగనుంది.ఐపీఎల్ 2026 వేలం ఎక్కడ నిర్వహించబడుతుంది ఐపీఎల్ 2026 వేలం అబుదాబిలో జరుగుతుంది.ఐపీఎల్ 2026 వేలం ఎప్పుడు ప్రారంభమవుతుంది ఐపీఎల్ 2026 మినీ వేలం ప్రత్యక్ష ప్రసారాన్ని ఎక్కడ చూడాలి బిడ్డింగ్ ప్రక్రియ యొక్క ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్లో అందుబాటులో ఉంటుంది.ఐపీఎల్ 2026 మినీ వేలం లైవ్ స్ట్రీమ్ను ఎక్కడ చూడాలి మినీ వేలం యొక్క లైవ్ స్ట్రీమ్ జియోహాట్స్టార్ యాప్ మరియు వెబ్సైట్లో అందుబాటులో ఉంటుంది. జట్ల వద్ద అందుబాటులో ఉన్న నిధులు మరియు ఖాళీలు.

కోల్కతా నైట్ రైడర్స్ - రూ. 64.3 కోట్లు (13 స్థానాలు)
చెన్నై సూపర్ కింగ్స్ - రూ. 43.4 కోట్లు (9 స్థానాలు)
సన్రైజర్స్ హైదరాబాద్ - రూ. 25.5 కోట్లు (10 స్థానాలు)
లక్నో సూపర్ జెయింట్స్ - రూ. 22.95 కోట్లు (6 స్థానాలు)
ఢిల్లీ క్యాపిటల్స్ - రూ. 21.8 కోట్లు (8 స్థానాలు)
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - రూ. 16.4 కోట్లు (8 స్థానాలు)
రాజస్థాన్ రాయల్స్ - రూ. 16.05 కోట్లు (9 స్థానాలు)
గుజరాత్ టైటాన్స్ - రూ. 12.9 కోట్లు (5 స్థానాలు)
పంజాబ్ కింగ్స్ - రూ. 11.5 కోట్లు (4 స్థానాలు)
ముంబై ఇండియన్స్ - రూ. 2.75 కోట్లు (5 స్థానాలు)

# టీమిండియా నంబర్-3 తలనొప్పి



టీ20 ప్రపంచకప్-2024 టైటిల్ గెలిచిన తర్వాత టీమిండియాలో చోటు చేసుకున్న ప్రధాన మార్పు.. దిగ్గజాలు రోహిత్ శర్మ- విరాట్ కోహ్లిలేని జట్టు. ఈ మెగా టోర్నీలో భారత్ చాంపియన్గా నిలిచిన తర్వాత వీరిద్దరు అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించారు.
హార్దిక్ పాండ్యాకు బదులు ఇక అప్పటి నుంచి జట్టు పునర్నిర్మాణంలో భాగంగా భిన్న పరిణామాలు చోటుచేసుకున్నాయి. హార్దిక్ పాండ్యాకు బదులు సూర్యకుమార్ యాదవ్కు బీసీసీఐ పగ్గాలు అప్పగించింది. అతడు సారథిగా విజయాలు సాధిస్తున్నా.. బ్యాటర్గా మాత్రం అప్పటి నుంచి విఫలమవుతూనే ఉన్నాడు.
మరోవైపు.. బ్యాటింగ్ ఆర్డర్లో కీలకమైన మూడో స్థానంలో ఎవరిని ఆడించాలన్న విషయం ఇప్పటికీ స్పష్టత రాకపోవడం విమర్శలకు తావిస్తోంది. టీ20 ఫార్మాట్లో మరో వరల్డ్కప్ టోర్నీకి సమయం ఆసన్నమవుతున్న వేళ.. టీమిండియాలో ఇంత వరకు ఈ కన్ఫ్యూజన్కు మాత్రం తెరపడటం లేదు.
మూడో స్థానంలో ఒకప్పుడు మూడో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్కు వచ్చేవాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుని తిరిగి వచ్చిన తర్వాత కూడా సత్తా చాటి ప్రపంచకప్లో పాల్గొన్నాడు పంత్. అయితే, ఆ తర్వాత పంత్తో పాటు చాలా మంది సీనియర్లకు టెస్టుల్లో ప్రాధాన్యం ఇస్తూ టీ20 జట్టును యువ ఆటగాళ్లతో నింపేసింది యాజమాన్యం.
అభిషేక్ శర్మకు తోడుగా.. సంజూ శాంసన్ను ఓపెనర్గా పంపగా.. వీరు సక్సెస్ఫుల్ జోడీగా నిరూపించుకున్నారు. ఇక మూడో స్థానంలో యువ ఆటగాడు తిలక్ వర్మ.. కెప్టెన్ సూర్యతో పోటీపడ్డాడు.

**వన్డౌన్లో తాను సరైన వాడినేనని నిరూపించుకున్నాడు కూడా!**

పక్కనపెట్టేశారుజి అయితే, గత కొంతకాలంగా హెడ్కోచ్ గౌతం గంభీర్ బ్యాటింగ్ ఆర్డర్లో ప్రయోగాలతో విమర్శల పాలవుతున్న విషయం తెలిసిందే. గిల్ కోసం ఓపెనర్గా సంజూను తప్పించి.. మిడిలార్డర్లో ఓసారి, వన్డౌన్లో ఓసారి ఆడించారు. ఇప్పుడిక ఏకంగా వికెట్ కీపర్ కోటాలోనూ ఆడించకుండా పక్కనపెట్టేశారు. మరోవైపు.. కీపర్గా, ఫినిషర్గా జితేశ్ శర్మ రాణిస్తుండటంతో సంజూ ప్రపంచకప్ ఆశలు దాదాపు

**ఆవిరిఅయ్యినట్టే!**

ముచ్చటైన 'మూడు' కోసం ఇప్పటికే ఏడుగురు ఇక మూడో స్థానం విషయానికొస్తే.. 2024 వరల్డ్కప్ తర్వాత ఇప్పటి వరకు సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, శివం దూబే, అక్షర్ పటేల్.. ఇలా చాలా మంది ఆడారు. వీరిలో సూర్య 26.92 సగటుతో 157కు పైగా స్ట్రైక్రేటుతో 377 పరుగులు సాధించగా.. తిలక్ వర్మ 185కు పైగా స్ట్రైక్రేటుతో.. 161కి పైగా సగటుతో ఏకంగా 323 పరుగులు సాధించాడు.
మిగిలిన వారిలో రుతురాజ్, సంజూ, అభిషేక్, శివం, అక్షర్.. ప్రయోగాత్మకంగా వచ్చి వరుసగా 84, 58, 24, 24, 21 పరుగులు చేశారు. అయితే, ఇటీవల సౌతాఫ్రికాతో సిరీస్కు ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తమ జట్టులో కేవలం ఓపెనింగ్ జోడీ మాత్రమే స్థిరంగా ఉంటుందని స్పష్టం చేశాడు. మిగతా ఆటగాళ్లు బ్యాటింగ్ ఆర్డర్లో ఏ స్థానంలో రావడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని.. ఉంటారనీ పేర్కొన్నాడు. వారధి నిజానికి టీ20 క్రికెట్లో నంబర్ 3 అనేది ఫిల్లర్ పొజిషన్ కానేకాదు. ఓపెనర్లు వేసిన పునాదిని బలపరుస్తూ.. మిడిలార్డర్కు సహకరించేలా వన్డౌన్ బ్యాటర్ వారధిని నిర్మించాల్సి ఉంటుంది.

# స్క్వాష్ వరల్డ్ కప్పులో భారత్ చరిత్ర




జోష్నా చినప్ప, అభయ్ సింగ్ మరియు అనహత్ సింగ్ స్క్వాష్ ప్రపంచ కప్ ఫైనల్లో హాంకాంగ్పై భారతదేశానికి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. 3-0 తేడాతో విజయం సాధించి భారత్ తమ మొట్టమొదటి స్క్వాష్ ప్రపంచ కప్ టైటిల్ను గెలుచుకుంది. చెన్నైలో తమ తొలి ప్రపంచ కప్ ఫైనల్ ఆడిన భారత జట్టు, అద్భుతమైన ప్రదర్శనతో టోర్నమెంట్కు ముందు ఫేవరెట్గా ఉన్న జట్టును వరుస గేమ్లలో ఓడించింది.ఈ టైటిల్ విజయంతో, భారత్ 2023లో కాంస్య పతకం సాధించి నెలకొల్పిన తమ మునుపటి అత్యుత్తమ ప్రదర్శనను అధిగమించింది. హాంకాంగ్ కూడా టోర్నమెంట్ చరిత్రలో తమ అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది, రెండు సంవత్సరాల క్రితం సాధించిన కాంస్య పతక ప్రదర్శనను మెరుగుపరుచుకుంది.స్వదేశీ ప్రేక్షకుల నుండి భారత జట్టుకు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు వినిపించాయి.జోష్నా చినప్ప ద్వారా అద్భుతమైన ఆరంభం అనుభవజ్ఞురాలైన జోష్నా చినప్ప తొలి మ్యాచ్లో పట్టుదల మరియు సంయమనంతో కూడిన ప్రదర్శనతో భారతదేశ ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రపంచ నంబర్ 79 అయిన జోష్నా, తన కంటే 42 స్థానాలు పైన ఉన్న కా యీ లీని ఓడించింది. ఆమె తన ప్రత్యర్థిని 23 నిమిషాల్లో 7-3, 2-7, 7-5, 7-1 తేడాతో ఓడించింది. తన ఉన్నతమైన కోర్టు నైపుణ్యం మరియు షాట్ ఎంపిక కారణంగా జోష్నా మొదటి గేమ్ను సులభంగా గెలుచుకుంది. రెండవ మరియు మూడవ గేమ్లలో లీ తన ఆట తీవ్రతను పెంచినప్పటికీ, జోష్నా ప్రశాంతంగా ఉండి చివరికి సులభంగా విజయాన్ని సాధించింది.అభయ్ మరియు అనహత్ భారత్కు ప్రపంచ కప్ టైటిల్ను అందించారు తొలి మ్యాచ్లో జోష్నా విజయం తర్వాత, అభయ్ సింగ్ మరియు అనహత్ సింగ్ ఆ ఊపును కొనసాగించి తమ మ్యాచ్లను గెలుచుకున్నారు. అభయ్ సింగ్ ప్రస్తుత ఆసియా ఛాంపియన్ అలెక్స్ లౌను వరుస గేమ్లలో ఓడించి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు, దీంతో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తదుపరి మ్యాచ్లో అనహత్ సింగ్ కేవలం 16 నిమిషాల్లో ఆసియా ఛాంపియన్ టొమాటో హెూను చిత్తు చేసింది మరియు ఈ టైలో 3-0 తేడాతో విజయం సాధించి భారత్ టైటిల్ను కైవసం చేసుకుంది.స్క్వాష్ ప్రపంచ కప్ ఫైనల్: ఫలితం,ఫైనల్: భారత్ హాంకాంగ్పై 3-0 తేడాతో విజయం సాధించింది,జోష్నా చినప్ప, కా యీ లీపై 7-3, 2-7, 7-5, 7-1 తేడాతో విజయం సాధించింది,అభయ్ సింగ్, అలెక్స్ లౌపై 7-1, 7-4, 7-4 తేడాతో విజయం సాధించాడు,అనహత్ సింగ్, టొమాటో హెూపై 7-2, 7-2, 7-5 తేడాతో విజయం సాధించింది.

# మెస్సీ ఢిల్లీ పర్యటన హైలైట్స్




ప్రపంచ కప్ విజేత అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత పర్యటన యొక్క నాల్గవ మరియు ముగింపు దశలో భాగంగా సోమవారం ఢిల్లీకి చేరుకుంటారు. ఫుట్బాల్ లెజెండ్ దేశ రాజధానిలో హై-ప్రొఫైల్ సంభాషణలు మరియు ఫుట్బాల్ సంబంధిత కార్యక్రమాలతో నిండిన షెడ్యూల్ను కలిగి ఉన్నాడు.మెస్సీ ఢిల్లీ కార్యక్రమం ఉదయం 11 గంటల ప్రాంతంలో క్లుప్తమైన మీట్-అండ్-గ్రీట్తో ప్రారంభమవుతుంది. ఈ సంభాషణలు ప్రపంచ క్రీడలు, క్రీడా దౌత్యం మరియు భారతదేశంలో ఫుట్బాల్ భవిష్యత్తుపై దృష్టి సారిస్తాయని అధికారులు తెలిపారు.మెస్సీ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుస్తారని విస్తృతంగా ఊహించినప్పటికీ, ఈ సమావేశం జరగదు, ఎందుకంటే ప్రధాని సోమవారం నాలుగు రోజుల పర్యటన కోసం జోర్డాన్కు బయలుదేరారు, ఇది ఇథియోపియా మరియు ఒమన్లను కూడా కవర్ చేస్తుంది. ట్రాఫిక్ సలహా లియోనెల్ మెస్సీ పర్యటన మరియు అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొనడం కారణంగా, ఉదయం 10 గంటల నుండి ఈవెంట్ ముగిసే వరకు సెంట్రల్ ఢిల్లీలో ట్రాఫిక్ కదలిక నెమ్మదిగా మరియు నియంత్రించబడుతుంది.ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు ప్రయాణికులు ముందుగానే ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని మరియు బహదూర్ షా జాఫర్ మార్గ్, ఐటిఓ, ఢిల్లీ గేట్, నేతాజీ సుభాష్ మార్గ్ మరియు బ్రిజ్మోహన్ చౌక్ వంటి కీలక ప్రాంతాలను నివారించాలని సూచించారు, ఎందుకంటే ఢిల్లీ గేట్ చౌక్ మరియు ఐటిఓ వద్ద ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడవచ్చు.అరుణ్ జైట్లీ స్టేడియం చుట్టూ పార్కింగ్ ఖచ్చితంగా నిషేధించబడిందిబీ నిషేధిత మండలాల్లో కనిపించే వాహనాలను లాక్కెళ్లి జరిమానా విధించబడుతుంది. వీవీఐపీల కదలికల సమయంలో రద్దీని తగ్గించడానికి మెట్రో మరియు బస్సు సేవలను ఉపయోగించాలని ప్రజలను గట్టిగా ప్రోత్సహించారు.ఢిల్లీ ట్రాఫిక్ పోలీసుల ప్రకారం, ఈ క్రింది ఆంక్షలు అమలు చేయబడతాయి:బహదూర్ షా జాఫర్ మార్గ్ మరియు జెఎల్ఎన్ మార్గ్లలో ట్రాఫిక్ మళ్లింపులు మరియు పరిమితులు దర్యాగంజ్ నుండి బహదూర్ షా జాఫర్ మార్గ్ మరియు గురునానక్ చౌక్ నుండి అసఫ్ అలీ రోడ్ వరకు భారీ వాహనాలు నిషేధించబడ్డాయి.ప్రయాణికులు వీటిని నివారించాలని సూచించారు:రాజ్ఘాట్ నుండి ఢిల్లీ గేట్ నుండి కమ్లా మార్కెట్ వరకు మార్గ్ తుర్క్మాన్ గేట్ నుండి ఢిల్లీ గేట్ వరకు అసఫ్ అలీ రోడ్డు ఢిల్లీ గేట్ నుండి రామ్చరణ్ అగర్వాల్ చౌక వరకు బహదూర్ షా జాఫర్ మార్గ్ పార్కింగ్, డ్రాప్-ఆఫ్ల మరియు ప్రయాణికుల సలహా స్టేడియం సమీపంలో పార్కింగ్ లేబుల్ చేయబడిన వాహనాలకు మాత్రమే పరిమితం చేయబడుతుంది. అధికారులు మాతా సుందరి రోడ్, రాజ్ఘాట్ పవర్ హౌస్ రోడ్ మరియు వెలోడ్రోమ్ రోడ్లలో ఉచిత పార్కింగ్ ఏర్పాటు చేశారు.ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు లేబుల్ చేయబడిన వాహనాల కోసం మూడు ప్రధాన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించారు, వాటిలో విక్రమ్ నగర్ సమీపంలోని 1 కూడా ఉంది. లేబుల్స్ లేని వాహనాలను రాజ్ఘాట్ పవర్హౌస్ పార్కింగ్ మరియు మాతా సుందరి లేన్లో పార్క్ చేయాలి, అక్కడి నుండి ప్రేక్షకులు స్టేడియంకు నడుచుకుంటూ వెళ్లవచ్చు.స్టేడియంకు దగ్గరగా దిగడానికి అనుమతి ఉండదు కాబట్టి, యాప్ ఆధారిత ట్యాక్సీ వినియోగదారులు రాజ్ఘాట్ చౌక్ వద్ద దిగి మిగిలిన దూరం నడవాలని సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు స్టేడియం సమీపంలోని సెంట్రల్ ఢిల్లీ రోడ్లను నివారించాలని ప్రయాణికులకు మరోసారి సూచించారు.ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.




# విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా ప్రయోజనకరం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యతోపాటు విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా ప్రయోజనకరం అని, ఇది నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం పట్టుదల స్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని, జాతీయ మాజీ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, జాతీయ కోచ్ కే. విశాల్ కుమార్ అన్నారు. హైదరాబాద్ డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్ లో మూడు రోజులపాటు జరిగే డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీలను సోమవారం కే. విశాల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మార్చ్ పాస్ట్ విద్యార్థుల నుండి అయన గౌరవ వందనం స్వీకరించి, క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పిల్లలను తెలివిగా చేస్తాయని. వారి మెదడు శాస్త్రీయంగా బాగా పనిచేస్తుందని, వారు విద్యాపరంగా మెరుగ్గా రాణించడానికి సహాయపడుతుందని. కాబట్టి పిల్లలు క్రీడలు ఆడటానికి అనుమతించడంలో రాజీ పడొద్దని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంటారని, మంచి సమన్వయాన్ని అందించి, సృజనాత్మకంగా ఉండటం నేర్చుకుంటారని చెప్పారు. డిఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితాల్లో బహుముఖ మరియు సమగ్ర పాత్ర పోషిస్తాయని, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా, జీవితంలో విజయానికి కీలకమైన జట్టుకృషి, సమయ నిర్వహణ మరియు క్రీడా స్ఫూర్తి వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని గుర్తించి డిఆర్ఎస్ వంటి ఉత్తమ అంతర్జాతీయ పాఠశాలలు అత్యాధునిక క్రీడా సామాగ్రి, సదుపాయాలను కల్పించి విద్యార్థులను క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, సమయ నిర్వహణ మరియు అభిజ్ఞా నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా విద్యా పనితీరును.

సూర్య www.suryaa.com

# సినిమా

## సోగ్గాడు స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్




నటుడిగా, వ్యక్తిగా నటభూషణ శోభన్ బాబుకు ఓ ప్రత్యేకస్థానం ఉందని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. శోభన్ బాబు కథానాయకుడిగా రూపొందిన 'సోగ్గాడు' చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19న హైదరాబాద్ లో స్వర్ణోత్సవ వేడుకను నిర్వహించబోతున్నారు. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ అదే రోజున ఈ సినిమాను రీ రిలీజ్ చేయనుంది. ఈ క్రమంలో హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోలో స్వర్ణోత్సవ కర్టెన్ రైజర్ (ముందస్తు) ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, "నాకు తొలి అవకాశం ఇచ్చింది నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగం లోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్ లో తీసిన "అతడు' సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడదని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు. అయన భౌతికంగా దూరమై 17 ఏళ్లు అయ్యింది. అంతకుముందు 13 సంవత్సరాలు పాటు ఆయన నటించలేదు. అంటే 30 ఏళ్లు గడిచినా శోభన్ బాబు ను గుర్తుపెట్టుకుని అభిమానులు మంచి మంచి కార్యక్రమములు నేటికీ చేస్తున్నారంటే... అది శోభన్ బాబు పట్ల వారికి ఉన్న ప్రేమ, గౌరవమే కారణం" అని అన్నారు.

## బ్లాక్‌బస్టర్ కు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ 'పతంగ్'లో ఉన్నాయి

ప్రతిష్టాత్మక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'పతంగ్' పతంగుల పోటీతో రాబోతున్న ఈ యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ , రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా , సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబో తున్నారు. డిసెంబరు 25న ప్రపంచ వ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు దేవ కట్టా విడుదల చేశారు. ఈసందర్భంగా దేవ కట్టా మాట్లాడుతూ ' ట్రైలర్



ఎంతోఎనర్జిటిక్,ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. రమ్య ఈ సినిమాకు వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్ అవ్వడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు ఈ సినిమా హీరో ప్రణవ్ సరిగమప నుంచి తెలుసు. ఇదొక కొత్తరకమైన సినిమా. ఈ సినిమా చాలా కష్టపడి తీశారు. ట్రైలర్ చూడగానే సూపర్ థ్రిల్లగా ఫీలయ్యాను. ఓ సూపర్‌హిట్ సినిమాకు. బ్లాక్‌బస్టర్ సినిమాకు కావాల్సిన ఆల్ ద ఎలిమెంట్స్ ఉన్నాయి. . పతంగ్ చూడగానే యూత్‌కు కావాల్సిన అన్ని రకాల ఎలిమెంట్స్ ఉన్నాయి. ఫ్రెండ్ షిప్ ఉంది. లవ్ ఉంది. గ్రేట్ మ్యూజికల్ ఎనర్జీ ఉంది. ఆర్టిస్టులు అందరూ ఎంతో ఎనర్జీతో కనిపిస్తున్నారు. ఈ సినిమా తప్పకుండా థియేటర్‌లో ఆడియన్స్ అలరిస్తుందనే నమ్మకం ఉంది. నిర్మాత నాని బండ్రెడ్డి గతంలో నేను ఆటోనగర్ సూర్య అప్పుడు హీరో ఎవరో తెలియనప్పుడు ఓ వాయిస్ టీజర్ వదిలాను. అది అప్‌లోడ్ చేశాను. దానికి మంచి స్పందన వచ్చింది.

## బాబీ సింహా కొత్త చిత్రం లాంచ్

బాబీ సింహా, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా మెహర్ యరమతి దర్శకత్వంలో ఓ కొత్త చిత్రం రూపొందుతోంది. యువ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యువ కృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తపు సన్నివేశానికి ఎస్కేఎన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి కెమరా స్విచాన్ చేశారు. తనికెళ్ళ భరణి మేకర్స్ కి స్క్రిప్ట్ అందించారు. ఈ వేడుకలో సినిమా



యూనిట్ అందరూ పాల్గొన్నారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జి కృష్ణ దాస్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ సదాశివుని మ్యూజిక్. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో నిర్మాత యువకృష్ణ.. డైరెక్టర్ మెహర్ నా స్నేహితుడు. సినిమా కోసం చాలా కథలు విన్నాను. అయితే మెహర్ ఈ కథ చెప్పిన వెంటనే నచ్చింది. అద్భుతమైన స్క్రిప్టు. నటనకి చాలా మంచి స్కోప్ ఉన్న కథ, ఈ కథ వినగానే మొదట నాకు బాబీ సింహ గారే గుర్తొచ్చారు. ఆయన్ని సంప్రదిస్తే అప్పుడు ఆయన చాలా బిజీగా ఉన్నారు. కథ ఆయనకు చాలా నచ్చింది. వెంటనే చేద్దామని ఆయన చెప్పడం మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. నిర్మాతగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా, కథకు కావలసింది ప్రతిదీ సమకూర్చి ఒక అద్భుతమైన సినిమాతో మీ ముందుకు రాబోతున్నాం. హీరో బాబీ సింహ మాట్లాడుతూ.. వాల్తేరు వీరయ్య తర్వాత మళ్లీ మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉంది. తెలుగులో హీరోగా ఒక సినిమా చేయాలనుకున్నప్పుడు చాలా కథలు విన్నాను. ఒక మంచి కథ కోసం ఎదురుచూస్తున్న సమయంలో యువ దగ్గర నుంచి కాల్ వచ్చింది స్క్రిప్ట్ విన్న తర్వాత చాలా నచ్చింది. ఒక యాక్టర్ ని ఛాలెంజ్ చేసే స్క్రిప్ట్ ఇది. నా కెరియర్ లో ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో తాత గారి క్యారెక్టర్ ఒకటి ఉంది. ఆ క్యారెక్టర్ భరణి గారు చేస్తున్నారని తెలిసిన తర్వాత చాలా ఆనందంగా అనిపించింది. ఆయనతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. హెబ్బా ఎక్సలెంట్ పెర్ఫార్మర్. తనతో వర్క్ చేయడం కూడా నాకు చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి టీం తో ఈ సినిమా చేస్తున్నాం. మా నిర్మాత యువ చాలా పాషన్ ఉన్న ప్రొడ్యూసర్. ఈ కథ విన్న తర్వాత ఛాలెంజింగ్ గా అనిపించింది. డిసెంబర్ 22 నుంచి వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. మీ అందరి బ్లెస్సింగ్స్ కోరుకుంటున్నాం. నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. బాబీ సింహా ప్రసిద్ధమైన నటుడు. చాలా అద్భుతమైన పాత్రలు చేస్తున్నారు. ఇప్పుడు హీరోగా వస్తున్నారు. సూర్య శ్రీనివాస్ తో కలిసి ఆల్రెడీ బ్రో సినిమా చేశాను. మెహర్ చాలా అద్భుతమైన కంటెంట్తో ఈ సినిమా తీసుకొస్తున్నాడు. ఈ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించి దర్శకుడు నిర్మాత సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. బాబీ సింహాకి ఇది చాలా చాలెంజింగ్ క్యారెక్టర్. హీరోగా కూడా అతను నిరూపించుకుంటాడని భావిస్తున్నాను.

## 'దేఖ్‌లేంగే సాలా' పాటతో పవన్ అభిమానుల ఆకలి తీర్చిన హరీష్ శంకర్



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలై శ్రోతలను ఉర్రుతలూగిస్తోంది. కేవలం 24 గంటల్లోనే 29.6 మిలియన్లకు పైగా వీక్షణలతో రికార్డులను బద్దలు కొట్టి సరికొత్త చరిత్ర సృష్టించింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షించి, తక్షణ హిట్‌గా నిలిచింది. దేవి శ్రీ ప్రసాద్ సమకూర్చిన సంగీతం ఎంతో ఆకర్షణీయంగా ఉండి, సంగీత ప్రియుల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే, పవన్ కళ్యాణ్ కి సరిగ్గా సరిపోయేలా దినేష్ మాస్టర్ సమకూర్చిన నృత్యరీతులు కూడా భారీ ప్రశంసలను అందుకుంటున్నాయి. ఇక ప్రేరణాత్మకమైన, వాణిజ్య పరమైన అంశాల కలయికలో భాస్కరభట్ల రాసిన సాహిత్యం పాట విజయంలో కీలక పాత్ర పోషించింది. 'దేఖ్‌లేంగే సాలా' పాటతో పవర్ స్టార్ అభిమానులకు హరీష్ శంకర్ విందు.. 'దేఖ్‌లేంగే సాలా' పాట ఇంతటి విజయం సాధించడానికి ప్రధాన కారణం దర్శకుడు హరీష్ శంకర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంగీతం విషయంలో ఆయనకు మంచి అభిరుచి ఉంది. హరీష్ శంకర్ గత చిత్రాలలోని పాటలు వింటే ఆ విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా 'గబ్బర్ సింగ్' చిత్రంలోని పాటలు ఎంతటి ఆదరణ పొందాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఇప్పటికీ ఆ పాటలు మారుమోగుతూనే ఉంటాయి. పవన్ కళ్యాణ్ ని మళ్ళీ ఆ తరహా పాటలలో, ఆ తరహా నృత్యంతో చూడాలని కోరుకునే అభిమానులు ఎందరో ఉన్నారు. వారి కోరికను నెరవేర్చడానికి 'దేఖ్‌లేంగే సాలా' పాటకు శ్రీకారం చుట్టారు హరీష్ శంకర్. ఆయన కృషి ఫలితంగానే ఈ పాట అభిమానులకు విందు భోజనంలా మారి, ఇంతటి ఆదరణ పొందుతోంది.

## 'దండోరా' అద్భుతమైన అనుభూతితో బయటకు వస్తారు



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్ బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను మురళీకాంత్ తెరకెక్కించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శకుడు మురళీకాంత్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..

'దండోరా' కథ ఆలోచన ఎక్కడ, ఎలా మొదలైంది?

మాది మెదక్. నాకు ఓ మంచి సినిమాను తీయాలనే కోరిక ఉండేది. అమెరికాలో జాబ్ చేస్తుండేవాడిని. కానీ నాకు అది రొటీన్ లైఫ్ అని అనిపించింది. నేను అక్కడ కూడా ఎక్కువగా సినిమాలు చూస్తుండేవాడిని. అలా సినిమాల మీద ఇష్టంతో జీవితంలో రిస్క్ తీసుకుని ఇటు వైపు వచ్చాను. నా మెదడులో చాలా కథలు ఉన్నాయి. అయితే ప్రేమ కథల్ని నెరేట్ చేయడం చాలా కష్టం. అందుకే ఓ కాన్సెప్ట్, మూలాల్లోని కథ చెప్పాలని ఈ స్టోరీ అనుకున్నాను. పుస్తకాలు చదవడం ద్వారా ఎంతో మంది, ఎన్నో రకాల లైఫ్ స్టైల్స్ తెలుస్తాయి. సమాజంలోని అసమానతల మీద కథ చెప్పాలనే ఉద్దేశంతో 'దండోరా' తీశాను.

'దండోరా' కథ కోసం ఎలాంటి రీసెర్చ్ చేశారు?

చనిపోయిన వ్యక్తుల్ని పూడ్చేందుకు కమ్యూనిటీ వైజ్‌గా, రిలీజియస్ వైజ్‌గా కొంత మందికి భూమిని కేటాయిస్తారని నాకు అంతగా తెలీదు. నాకు ఎదురైన ఓ అనుభవంతో ఈ కథను రాసుకున్నాను. మలయాళంలో ఎక్కు వగా కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలు వస్తాయని అంటుంటారు. మన దగ్గర ఎందుకు రావు? అనే ఆలోచనల్లోంచి ఈ కథను రాసుకున్నాను.

'బలగం' కూడా చనిపోయిన వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. 'దండోరా'తో పోలికలు ఏమైనా వస్తాయా?

'బలగం'లో వ్యక్తి చనిపోయిన తరువాత జరిగే పిండ ప్రధానం చుట్టూ తిరుగుతుంది. 'దండోరా' చిత్రంలో వ్యక్తి చనిపోయిన తరువాత నుంచి పూడ్చి పెట్టే వరకు జరుగుతుంది. క్రిమేషన్‌తో ఈ చిత్రం ఎండ్ కార్డ్ పడుతుంది. 'బలగం' కథకి, 'దండోరా'కి ఎలాంటి పోలికలు, స్ఫూర్తి గానీ లేదు. ఓ వ్యక్తిని ఎందుకు పూడ్చనివ్వడం లేదు? ఆ ఊరి సమస్య ఏంటి? సమస్యకు పరిష్కారం దొరికిందా? లేదా? అన్నదే కథ.

## 'ఫంకీ'... వాలెంటైన్స్ వీకెండ్‌కు ఫుల్ ఫన్

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శ కుడు కె.వి. అనుదీప్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఫంకీ'. ప్రేక్ష కులు ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుద లైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా థియేటర్లలో 'ఫంకీ' చిత్రం సందడి మొదలు కానుంది. అపరిమితమైన వినోదాన్ని అందించ నున్న ఈ సినిమాను 2026 ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. తొలుత 'ఫంకీ' చిత్రాన్ని 2026 ఏప్రిల్‌లో విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. ఇప్పుడు విడుదల తేదీ ముందుకు జరగడంతో.. కాస్త ముందుగానే ప్రేక్షకులు ఈ వినోదాల విందుని ఆస్వాదించను న్నారు. నవ్వులు, గందరగోళం, స్వచ్ఛమైన వినో దానికి పేరుగాంచిన అద్భుతమైన కలయికలో ఫంకీ రూపొందుతోంది. దర్శకుడు కె.వి. అనుదీప్ తన శైలి కామెడీ విందుతో తిరిగి వచ్చారు. ఈసారి రెట్టింపు నవ్వులతో ప్రేక్షకు లను కడుపుబ్బా నవ్విం చడానికి సిద్ధమవుతు న్నారు. అనుదీప్ దర్శకత్వం అంటే వినోదం ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యే కంగా చెప్పాల్సిన అవసరంలేదు. 'జాతిరత్నాలు' సినిమాతో సం చలనాలు సృష్టించిన ఆయన.. మరో సారి విభి న్నమైన కథాంశం, కట్టిపడేసే హాస్యంతో ప్రేక్ష కుల మనసు దోచుకోనున్నారు.



## "రాజా సాబ్" నుంచి బ్యూటిఫుల్ మెలొడీ



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' అప్డేట్ వచ్చేసింది. ఈ బ్యూటిఫుల్ మెలొడీ సాంగ్ ప్రోమోను రిలీజ్ చేశారు. 'సహన సహన..' ఫుల్ లిరికల్ సాంగ్‌ను ఈ నెల 17న సాయంత్రం 6.35 నిమిషాలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'సహన సహన..' సాంగ్ లో ప్రభాస్ కలర్ ఫుల్ ట్రెడిషనల్ కాస్ట్యూమ్స్ తో అల్ట్రా స్టైలిష్ వైబ్ క్రియేట్ చేస్తున్నారు. ఈ సాంగ్ ను మ్యూజిక్ సెన్సేషన్ తమన్ తన కెరీర్ బెస్ట్ మెలొడీగా కంపోజ్ చేశారు. ప్రభాస్, నిధి అగర్వాల్ లపై చిత్రీకరించిన 'సహన సహన..' పాటలో స్టన్నింగ్ లొకేషన్స్ లో హైలైట్ గా నిలుస్తున్నాయి. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకె క్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్.

## సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్‌గా "మిస్టీరియస్" - నిర్మాత జయ్ వల్లందాస్



రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన సినిమా "మిస్టీరియస్". రియా కపూర్ , మేఘనా రాజ్ పుత్ నటీనటులుగా మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో నిర్మాత జయ్ వల్లందాస్ తెలిపారు.

నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ - మా "మిస్టీరియస్" సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. నేను యూఎస్‌లో ఉంటాను. సినిమా రంగం మీద ఆస క్తితో టాలీవుడ్ కు వచ్చాను. నా స్నేహితుడు మహి కోమటిరెడ్డిని దర్శకుడిని చేయాలనే సంకల్పంతో "మిస్టీరియస్" చిత్రాన్ని నిర్మించాను. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. తొలి ప్రయత్నంలో ఒక కథా బలమున్న మంచి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను నిర్మించడం సంతృప్తిగా ఉంది. మా మూవీ టైటిల్ బాగుందనే రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాను ఈ నెల 12నే రిలీజ్ చేయాల్సిఉంది. అయితే అఖండ 2 రిలీజ్ కారణంగా ఒక వారం ఆలస్యంగా ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 150 థియేటర్స్‌కు పైగా గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నాం.

- ఇన్నోవేటివ్ స్క్రీన్ ప్లే, సస్పెన్స్ ఎలిమెంట్స్ తో సినిమా సాగుతూ ప్రేక్షకుడిని ఆద్యంతం ఒక కొత్త అనుభూతికి లోను చేస్తుంది. సెన్సార్ నుంచి కూడా మా మూవీకి అభినందనలు దక్కాయి. ఒక డిఫరెంట్ సినిమా చేశారని వారు చెబుతూ..మా సినిమాకి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేశారు. సినిమాని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. మూవీలోని ప్రతి పాత్ర అనుమానాస్పదంగా అనిపిస్తుంది. చివరలో ఈ సస్పెన్స్ మిస్టరీని ఆకట్టుకునేలా ముగించారు మా దర్శకుడు మహి కోమటిరెడ్డి. కాన్ ఫ్లిక్ట్ లతో సాగే స్క్రీన్ ప్లేలో ఒక్కొక్కటిగా క్లూస్ ను వివరిస్తూ ఆద్యంతం మూవీ ఆసక్తికరంగా వెళుంది. స్క్రీన్ నుంచి మీరు చూపు తిప్పుకోలేరు. అంతగా ప్రేక్షకులు మూవీకి కనెక్ట్ అవుతారని చెప్పగలను. చివరి 20 నిమిషాలు ఏం జరుగుతుందా అనే ఉత్కంఠకు ఆడియెన్స్ లోనవుతారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044